




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 75 | వెల : 4 | శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


# ముగిసిన మహాకుంభ మహోత్సవం

## శివరాత్రి స్నానాలతో కుంభమేళాకు ముగింపు

**మహాకుంభమేళాలో**
**66కోట్ల మంది పుణ్యస్నానాలు**
**రూ.3 లక్షల కోట్ల**
**ఆర్థిక లావాదేవీలు నడిచాయి**
**వివరాలు వెల్లడించిన యూపి ప్రభుత్వం**



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి27:** మహాకుంభమేళా సంబరం ముగిసింది. అనూహ్యంగా ప్రపంచమంతా భారత్ వైపు చూసేలా ఈ ఆధ్యాత్మిక క్రతువు సాగింది. కోట్లాదిమంది హాజరై పుణ్యస్నానాలు చేసిన ఇతివృత్తం గతంలో ఎప్పుడూ జరగలేదని చెప్పవచ్చు. ఓ రకంగా ఇది న భూతో..న భవిష్యత్ అన్న తీరుగా సాగింది. 144 ఏళ్లకోసారి వచ్చే మహాకుంభమేళా మహాఘట్టం బుధవారంముగిసింది. జనవరి 13న మొదలైన ఈ మహా కుంభమేళా.. మహా శివరాత్రి పర్వదినంతో ముగిసింది.. చివరి రోజున భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. మహాకుం భమేళాలో మహాశివరాత్రి రోజున 2.5 కోట్లకు పైగా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించారు.. ప్రయాగ్‌రాజ్‌లోని సంగం ఒడ్డున 45 రోజుల పాటు జరిగిన మహాకుంభమేళాలో ఇప్పటివరకు 65 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్టు యూపీ ప్రభుత్వం వెల్లడించింది.. చివరి రోజున గణాంకాలు చూసుకుంటే.. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.. ఏడు శైవ అఖారాలకు, మహాకుంభ్-2025 బుధవారం నాడు గొప్ప ఊరేగింపుల తర్వాత కాశీ విశ్వనాథ ఆలయంలో ప్రత్యేక ప్రార్థనలతో మహాశివరాత్రి నాడు ముగిసింది. ఊరేగింపులో భాగంగా, 10,000 మందికి పైగా నాగ సాధువులు, పండుగ ఉత్సాహాన్ని పెంచుతూ, కాశీ రోడ్ల గుండా తమ దేవతలు, జెండాలతో, త్రిశూలాలు, కత్తులు, గదలను ప్రదర్శిస్తూ 'హర్ హర్ మహాదేవ్' నినాదాల మధ్య పాడుతూ, నృత్యం చేస్తూ ప్రదర్శన చేశారు. శివరాత్రి రోజున పుణ్యస్నానాలు ఆచరించేందుకు ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటేత్తారు. చివరిరోజున కుంభమేళాలో భక్తులపై హెలికాప్టర్‌తో పూలవర్షం కురిపించారు.. ఆధ్యాత్మిక యాత్రకు వచ్చే వారిలో మరింత భక్తిభావం పెంచేలా ఇలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.

### ఉభయ తెలుగు రాష్ట్రాల్లో

# ఎమ్మెల్సీ ఎన్నికలు

## ఆరు స్థానాలకు పోలింగ్ - 3న కౌంటింగ్...ఫలితాల ప్రకటన



**హైదరాబాద్/విజయవాడ, ఫిబ్రవరి27 :** తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురు వారం ఉదయం 8గంటలకు ప్రారంభమైంది. ఉపాధ్యాయ, పట్టభద్రుల స్థానాల్లో ఎన్నికలు జరుగుతున్నాయి. ఏపీ, తెలం గాణల్లో మూడు చొప్పున 6 స్థానాల్లో గురు వారం ఉదయం ప్రార ంభమైన పోలింగ్.. సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. ఏపీలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ, ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. 16 జిల్లాల పరిధిలోని 1,062 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ మూడు నియోజకవర్గాల పరిధిలో 70 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 6,84,593 మంది ఓటర్లు ఉన్నారు. పోలింగ్ ముగిసే సమయానికి కేంద్రం లోపల క్యూలైన్లో ఉన్నవారందరికీ ఓటేసే అవకాశం కల్పిస్తారు. పోలింగ్ కోసం ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేసింది.

### తెలంగాణ రైజింగ్‌ను

# ఎవరూ ఆపలేరు

## -హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజిం గ్‌ను ఎవరూ ఆపలేరని, 2025వ సంవత్స రంలోనే దేశ విదేశా ల నుంచి అత్యధిక పెట్టుబ డులు సాధించామని, తెల ంగాణ వన ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే ప్రయత్నం చేస్తున్నామని రేవంత్ ధీమా వ్యక్తం చేశారు. ఐవి, బయో టెక్ సహా తదితర రంగాల్లో హైదరాబాద్ అగ్రగామిగా ఉందని ప్రశంసించారు.మాదాపూర్‌లో హెచ్‌సిఎల్ టెక్ నూతన క్యాంపస్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రసంగించారు. నూతన హెచ్‌సిఎల్ క్యాంపస్ ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు. హైదరాబాద్ దేశంలోనే అత్యంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా మారిందని కొనియాడారు. దేశంలోనే తెలం గాణ, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.




# ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

## కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి

- కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** ప్రపం చంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకు ంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహి ంచడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజ యంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుం భమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించారు.



భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చ ర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వా నాలు పంపలేదు. అయినా పవిత్ర సంగ మంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరి ంచిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్య వాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు.



## వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

**మహబూబ్‌నగర్,ఫిబ్రవరి27:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురు వారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు.



## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

**ఎస్ఎల్‌బీసీ ఘనటకు సీఎం రేవంత్‌దే పూర్తి బాధ్యత : కేటీఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** సీఎంకు ఏపని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరో పణలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రాజెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభి ంచారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకో వడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మాను కుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు.

### రెండు,మూడు నెలల్లో టన్నెల్

# పనుల పునఃప్రారంభం

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి27:** రెండు, మూడు నెలల్లో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు పునః ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు.రెండు మూడు రోజుల్లో సహా యక చర్యలు పూర్తి చేస్తామని అన్నారు.. పదేళ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉందని.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ అనుమతుల గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. అప్పుడు మాట్లాడని నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఎందని విమర్శించారు. మాజీ మంత్రి హరీష్‌రావు మాటలు పూర్తి అబద్దాలు, గొబెల్స్ ప్రచారమేనని విమర్శించారు. ఎస్ఎల్బీసీ ద్వారా 30 టీఎంసీలు గ్రావిటీ ద్వారా వస్తుంటే బీఆర్ఎస్ నేతలె పనులు వదిలిపెట్టి వెళ్లారని



చెప్పారు. వాళ్లు సరైన పని చేసి ఉంటే తెలంగాణలో 30 టీఎంసీలు నీళ్లు వచ్చి మూడు నాలుగు లక్షల ఎకరాల నల్గొండ భూములు సాగులోకి వచ్చేవని అన్నారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదాన్ని అందరికీ చూడ టానికి అనుమతిస్తున్నామని చెప్పారు. వారి హయాంలో ఎన్ని ప్రమాదాలు జరిగినా ప్రతిపక్షంలో ఉన్న తమకు ఎలాంటి అనుమతులు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నిం చారు. వాళ్ల హయాంలో రూ.1.81 లక్షల కోట్లు ఖర్చుపెట్టి నామమాత్రపు పనులు చేశా రని మండిపడ్డారు. వాళ్ల హయాంలో నీటిపా రుదుల శాఖను నిర్వీర్యం చేసిన ఘనత కేసీఆర్, హరీష్ రావులకు దక్కుతుందని చెప్పారు. తాము ప్రజాస్వామ్యతంగా పారదర్శకంగా ముందుకు పోతున్నామని చెప్పారు. వాళ్లు శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం బ్లాస్ట్ జరిగి.. 9 మంది చనిపోతే ఒక్కరూ కూడా ఎందుకు పరామర్శకు రాలేదని ప్రశ్నిం చారు. ఆరోజు రేవంత్ రెడ్డి వస్తుంటే కారులో అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని గుర్తుచేశారు. దేవాదులలో ఏడు మంది చనిపోతే.. ఆస్తిపంజరాలు ఐదేళ్ల తర్వాత దొరికాయని చెప్పారు.

### ఎస్ఎల్‌బీసీ ఘనటపై

# సీఎం బాధ్యతారాహిత్యం

## హెలికాప్టర్ షోలకే సీఎం పరిమితం : మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు బాధ్యతారాహిత్యంగా ప్రవర్తి స్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండి పడ్డారు. ఎస్ఎల్‌బీసీ సొరంగం వద్దకు వెళ్లే ముందు హైదరాబాద్ హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఎస్-ఎల్‌బీసీ ఘటనలో సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయాన్ని సాధించడంలో కూడా ప్రభుత్వం ఫెయిల్ అయిందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ బృందాలు, రాష్ట్ర ప్రభుత్వ బృందాలు, ఏజెన్సీ మధ్య సమన్వయం లోపించినట్టు కనిపిస్తుందన్నారు. వీరికి డైరెక్షన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయింది అని హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మంత్రులు అక్కడికి వెళ్లి హెలికాప్టర్లలో టీవీ ఇంటర్వ్యూలు ఇవ్వడానికి పోటీ పడుతున్నారు తప్ప, సహాయక చర్యలు చేపట్టడంలో పూర్తిగా ఫెయిల్ అయ్యారని పేర్కొన్నారు.



## కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం

### ఇరు రాష్ట్రాలు జాగ్రత్తగా వాడుకోవాలి

కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం



**హైదరాబాద్,పిబ్రవరి27:** తాగు నీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజ మాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమా వేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది.

# తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

## మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె

**హైదరాబాద్,ఫిబ్రవరి27 :** మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి




తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9teluguddaily

# సివిల్ డిఫెన్స్ - విపత్తుల్లో మానవాళికి రక్షణ గొడుగు

(01 మార్చి "ప్రపంచ పౌర రక్షణ దినం" సందర్భంగా) ఎస్-ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నప్పటికీ గత కొన్ని రోజులుగా ఎలాంటి ఫలితం దొరకడం లేదు. టనెల్ కూలి లోపల చిక్కుకుపోయిన ఎనిమిది మంది బతికి ఉన్నారనే గ్యారంటీ కూడా లేకుండా ఉన్న సమయంలో విపత్తుల నిర్వ హణకు పలు అడ్డంకులు వచ్చిపడుతున్నాయి. బురద, మట్టి, తుక్కు లాంటి గుట్టలు సహాయ చర్యలకు అడ్డుగా నిలుస్తున్న వేళ విపత్తు నిర్వహణ సేనలు తమ చర్యలను కొనసాగిస్తున్నారు. ఇలాంటి సంద ర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు అమూల్య సేవలను అందిస్తాయి.ప్రపంచ పౌర రక్షణ దినం: అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ చొరవతో నిర్వహిస్తున్న "ప్రపంచ పౌర రక్షణ దినం లేదా వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే" 1990 నుంచి ప్రతి ఏట 01 మార్చిన పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, ఆకస్మిక విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు స ంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవ, మెరుగైన విపత్తు స్పందన అనాదిగా కొనసాగుతూ వస్తున్నది వరదలు, భూకం పాలు, అగ్ని ప్రమాదాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివిజరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్య వసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం జరుగుతుంది. ప్రప ంచ పౌర రక్షణ దినం-2025 ఇతివృత్తం: 2025 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా "పౌర రక్షణ – ప్రజల సురక్షిత భద్రత (సివిల్ డిఫెన్స్, గ్యారంటీ ఆఫ్ సెక్యూరిటీ ఫర్ ది పాప్యులేషన్)" అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చ రికలు చేయడం,ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు- ప్రథమ చికిత్స సేవలతో ఈపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరు గుతుంది. మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# మానకొండూర్ లో ఓట్లేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దంపతులు

**కరీంనగర్/మానకొండూరు నియోజకవర్గం, ఫిబ్రవరి 27**

మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురువారం మానకొండూర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రంలో సతీసమేతంగా ఓటు వేశారు. ఓటు వేసేందుకు ఉదయమే డాక్టర్ కవ్వంపల్లి తన సతీమణి డాక్టర్ అనురాధతో కలిసి పోలింగ్ కేంద్రానికి చేరుకున్నారు. పట్టభద్రులైన ఓటర్లతో కలిసి క్యూ లైన్లో నిలబడి ఓటు హక్కును వినియోగిం చు కు న్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయ ణ పోలింగ్ సరళిని పరిశీలించారు. వివరాలను ఎన్నికల అధి కా రులను అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ ఆవ రణ బయట కా ంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పోలి ంగ్ తీరుపై చర్చి ం చారు. పట్టబద్రులంతా ఓటు హక్కును వినియో గించు కునేలా చూడాలని పార్టీశ్రేణులకు సూచిం చారు.మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, రామిడి శ్రీనివాస్, మడుపు ప్రేమ్ కుమార్, తాళ్లపల్లి నరేశ్, సహదేవ్, మహేందర్, ఓదెలు, తిరుపతిరెడ్డి అజహర్, మహమూద్,. రామిడి తిరుపతి, దేవయ్య, బాపురావు, శ్రీనివాస్ గౌడ్, తోట శ్రీనివాస్, మాడిశెట్టి రాజయ్య, బుర్ర శ్రీనాథ్, బుర్ర శ్రీధర్, సుభాష్, ఎడ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు శంక రప ట్న ంలో...శంకరపట్నం మండల కేంద్రంలోని పోలింగ్ కేం ద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కమ్మంపల్లి సత్యనా రా యణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట పార్టీశ్రేణులతో ఎమ్మెల్యే పోలింగ్ తీరును సమీక్షించారు.



పోలింగ్ శాతాన్ని పెంచే విధంగా చూడాలని వారికి సూచించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య గౌడ్, పార్టీ నాయకులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, బండారు తిరుపతి, గట్టు తిరుపతి, నాంపల్లి తిరుపతి, మొలంగూరి సదానందం, ఎండీ ఇషాముద్దీన్, అజయ్ , షారుఖ్, బొంగోని శ్రావణ్, పూరెళ్ల ప్రశాంత్, శ్రీధర్, బాడిస కృష్ణకాంత్, జంపయ్య, జంగిలి సంపత్, సంతోష్, పడాల తిరుపతి, తాటికొండ సదానందం, గండికోట రవి, రాజయ్య, శ్రీకాంత్, కవ్వ పద్మ, శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, పచ్చమట్ల కొమురయ్య తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.ఎల్.ఎం.డీ కాలనీ లోతిమ్మాపూర్ మండలానికి సంబంధించి ఎల్.ఎం.డీ కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనా రాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింజ్ జరుగుతున్న తీరు, సరళిని ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణ బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే మాట్లాడారు. పోలింగ్ శాతాన్ని పెంచేలా పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని, అంతేకాకుండా పోలింగ్ ముగిసే వరకూ అప్రమత్తంగా ఉండాలని వారికి సూచనలు చేశారు.తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, గంకిడిడ లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, కొండల్ రావు, తమ్మనవేణి రమేశ్, ఎంఏ సమద్, ఆశిక్ పాషా,లక్ష్మణ్ రావు, పోతుగంటి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. గన్నేరువరంలో...గన్నేరువరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళి, పోలింగ్ శాతం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాట్లాడి తగు సూచనలు చేశారు. గన్నేరువరం మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, అలువాల కోటి, మాతంగి అనిల్, శ్రీధర్ రెడ్డి, అనంతరెడ్డి, సంగు వేణు, కటకం తిరుపతి, బి.సంపత్ రెడ్డి, నవీన్, నర్సింహారెడ్డి, బొడ్డు సునీల్,స తిప్పర్తి పరిపూర్ణచారి, దొడ్డు మల్లేశం, డి.అనిల్, జె.మహేందర్,నక్క తిరుపతి, మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు. బెజ్జంకిలో.. .బెజ్జంకి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల బయట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల పార్టీ అధ్యక్షుడు ముక్కిస రత్నారెడ్డి తదితరులతో మాట్లాడుతూ తగు సూచనలు చేశారు.

# రాజన్న సిరిసిల్లజిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

**పట్టబద్ధులది 68.51 శాతంటీచర్లది 94.63 శాతం**

**వేములవాడ**పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల కోసం జిల్లా వ్యాప్తంగా 41 కేంద్రాలు ఏర్పాటు చేసి పోలింగ్ నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా గురువారం పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.జిల్లాలో 677 మంది పురుషులు, 273 మంది మహిళా టీచర్లు మొత్తం 950 మంది ఉండగా,టీచర్స్ పురుషులు 640, మహిళలు 259 మంది మొత్తం 899 మంది తమ ఓటు హక్కు వినియో గించు కున్నారు. పోలింగ్ శాతం 94.63 గా నమోదˇయిం ది.పట్టబద్రులు 13, 772 పురుషులు 8,625 మంది, మహిళలు మొత్తం 22,397 ఉన్నారు. వీరిలో 9,523 మంది పురుషులు 5,821 మంది మహిళలు మొత్తం 15,344 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 68.51 గా. నమోదయిందిల





# సమాజాన్ని జాగృతపరిచేవి కళలని

**కవులకు కళాకారులకు మెట్టినిల్లు**

**ఏడుపాయల ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి అన్నారు**

**మెదక్ జిల్లా ఏడుపాయల ఫిబ్రవరి 27**

ఏడుపాయల నవదుర్గ భవాని అమ్మవారి జాతర మూడు రోజులు నిర్వహణలో భాగంగా మొదటి రోజు బుదవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పాలన యంత్రాంగం ఆధ్వర్యంలో ఏడుపాయల జాతర ప్రాంగణంలో అధికారికంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమానికి సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేశ భక్తికి సంబంధించిన వివిధ కళాకారులు భరతనాట్యం , పాటలు రూపంలో దేశభక్తిని ఆధ్యాత్మ భక్తి భావాన్ని కల్గించారు.ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే శక్తి కళలకు ఉందని అన్నారు.మంచి నైపుణ్యం గల ,కళాకారులు జిల్లాలో అనేక మంది ఉన్నారని, వారు చేసే సాంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి కనువిందు చేస్తాయని చెప్పారు తెలంగాణ రాష్ట్రంలో కళాకారులకు ప్రభుత్వం విశేష ఆదరణ కలిగిస్తుందని అన్నారు.వారిలో ఉన్న ప్రతిభాపాటవాలు సమాజానికి అవగతమ వుతాయన్నారు. దేశభక్తి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం మహాశి వరాత్రి, వనదుర్గ అమ్మవారి ఆధ్యాత్మిక భావన ఉట్టిపడే పాటలు కళ్లకు కట్టినట్టుగా పాటలు నృత్యాల రూపంలో ద్వారా వినిపించారని లఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కాకర్లపూడి రామచంద్ర రాజు, అధికారులు సాంస్కృతిక సారధి కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# చల్లంగా చూడు మహాదేవా .. మల్లచ్చే యేడు పిల్లాపాపలతో మళ్ళీ తిరగోస్తాం

**ఇంటి దారి పట్టిన శివ భక్తులు.. మూట ముల్లే సర్దుకుని రాజన్నకు బాయ్ బాయ్..**

**వేములవాడ** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో గత రెండు రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ఆ మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు నిన్నటి రాత్రంతా జాగరణలు నిర్వహించి ఈరోజు మధ్యాహ్నం మళ్లీ తిరిగోస్తాం చల్లంగా చూడు తండ్రి అంటూ ఆ దేవదేవుడికి ప్రత్యేక మొక్కలు చెల్లిస్తూ ఇంటిదారి పడుతున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన లక్షలాది మంది వచ్చినటువంటి భక్తులు తమ తమ వాహనాలపై మూట ముల్లే సర్దుకుని రాజన్నకు బాయ్ బాయ్ చెప్పుతు వెళుతుండడంతో రాజన్న ఆలయ పరిసరాలతో పాటు పట్టణ పురవీధులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. గత మూడు రోజులుగా నిర్వహించిన జాతర ప్రశాంతంగా జరగడంతో ఆలయ అధికారితో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.









# ఎమ్మెల్సీ ఓటును వినియోగించుకున్న పోరెడ్డి దంపతులు



**కరీంనగర్, ఫిబ్రవరి 27**

: ఉపాధ్యాయ టీచర్స్ ఎమ్మెల్సీ ఓటు హక్కును పోరెడ్డి దామోదర్ రెడ్డి, రూప దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఉమెన్స్ డిగ్రీ కాలేజీ కరీంనగర్ పోలింగ్ స్టేషన్ లో టీచర్స్ ఎమ్మెల్సి కొరకు పోరెడ్డి దామోదర్ రెడ్డి వారి ధర్మపత్ని పి.రూప మరియు కరీంనగర్ జిల్లా డి సి ఈ బి కార్యదర్శి స్వదేశి కుమార్ తో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క ఉపాధ్యాయునీ - ఉపాధ్యాయులు ఓటు హక్కుని వినియోగించుకొని ఉపాధ్యాయుల హక్కులు కాపాడాలని కోరారు. అనంతరం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కి ఓటు హక్కును వినయోగించు కొన్నారు.

# మెదక్ ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్సీ సేరి సుభాష్ రెడ్డి



**మెదక్ ఫిబ్రవరి 27**

మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో ని జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో గురువారం నాడు ఎమ్మెల్సీ పట్టబద్రుల ఎన్నికల్లో ఓటు హక్కు ను వినియోగించుకున్నారు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి వారితోపాటు యామిరెడ్డి రామచంద్రారెడ్డి మద్దెల భాస్కర్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు

# శ్రీ త్రికుటాలయంలో ఘనంగా శివరాత్రి వేడుకలు





**రాజన్న సిరిసిల్ల జిల్లా/ తంగళ్ళపల్లి, ఫిబ్రవరి 27:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ త్రికు టాలయము (పురాతన శివాలయం) వద్ద మహాశివరాత్రి వేడుకలు అత్య ంత వైభవంగా నిర్వహించడం జరి గింది. ఈ సంధ ర్భంగా గురువారం గుడి ఆవరణలో అన్నదాన కార్యక్ర మాన్నీ నిర్వహించారు. ఈ కార్య్ర కమంలో భాగంగా సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పడగల మానస రాజు, మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్, మాజీ వార్డు సభ్యులు కోడం రమేష్, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరు రామ గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి, కోడం శ్రీనివాస్, ఆలయ పూజారి దిడ్డి భాస్కర్, ఆసాని చంద్రారెడ్డి, ఆశని మల్లారెడ్డి, ఆసాని లక్ష్మణ్ రెడ్డి, గంగ పూర్ణచందర్ రెడ్డి, కోడం సత్యనారాయణ, వెంకటరంగం, గ్రామస్తులు పాల్గొన్నారు.


## మెదక్ చర్చ్ రిటైర్డ్ గురువు రాబిన్ సన్ గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి



**మెదక్ ఫిబ్రవరి 27**

మెదక్ సిఎస్ఐ చర్చ్ రిటైర్డ్ గురువు రాబిన్ సన్ గారు బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం నాయకులు ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మాదేవేందర్ రెడ్డి గారు గురువారం రోజు మెదక్ పట్ట ణం లోని దయారవీధిలో రాబిన్సన్ గారి నివాసానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట రాష్ట్ర నాయకులు యం.దేవేందర్ రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, తాజా మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి,తాజా మాజీ కౌన్సిలర్ లు వంజరి. జయ రాజు, ఆర్కే శ్రీనివాస్, చంద్రశేఖర్ గౌడ్, నాయకులు బండ. నరేందర్, కసాపురం.కిరణ్ , ఎం.బి పూర్ మహేష్ తదితరులు ఉన్నారు.

# బంగారు గొలుసును రాజన్న భక్తురాలికి అప్పగించిన పారిశుద్ధ్య కార్మికులు



**వేములవాడ**దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరిగిన శివరాత్రి వేడుకల్లో ఓ భక్తురాలు బంగారు గొలుసు పోగొట్టుకుంది. ఆలయ పరిసరాల్లోని పార్వతీపురంలో పారిశుద్ధ్య కార్మికులకు బంగారు గొలుసు దొరకగా భక్తురాలికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. దీంతో పారిశుద్ధ్య కార్మికులను ఆలయ అధికారులతో పాటు పలువురు అభినందించారు

**మాజీ ఎమ్మెల్యే యర్ర వెంకటేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**మాజీ ఎమ్మెల్యే యర్ర వెంకటేశ్వర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తెనపల్లి నియో జకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుదీ.ర్ భార్గవ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులు పడాల శివారెడ్డి, మండల కన్వీనర్ నక్కా శ్రీనివా సరావు, సొసైటీ మాజీ మెంబర్ సాయిరెడ్డి, ముప్పాళ్ళ గ్రామం మాజీ సర్పంచ్ భీమిరెడ్డి, ఖాజావలి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల పరిశీలించిన కలెక్టర్

## రాజన్న సిరిసిల్లజిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ






**వేములవాడ** ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా జిల్లాలోని ఆయా పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణం కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 374,375,376 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 371,372,373 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 187 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, కోనరావుపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 363,364 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 183 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, వీర్నపల్లి మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 385 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాన్ని, 192 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, గంభీరావుపేట మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 379,380 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 189 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 386,387 పట్టభద్రుల పోలింగ్ కేంద్రాలను, 193 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రం, ముస్తాబాద్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 381,382 పట్ట భద్రుల పోలింగ్ కేంద్రాలను, 190 ఉపాధ్యాయ పోలింగ్ కే ంద్రాలను సందర్శించి, పోలింగ్ సరళిని కలెక్టర్ పరిశీ లించారు. ఎమ్మెల్సీ పోలింగ్ శాతంజిల్లావ్యాప్తంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ సాయంత్రము 4.00 గంటల వరకు 61.68 శాతం నమోదు అయింది. అలాగే టీచర్ ఎమ్మెల్సీ పోలింగ్ సాయం త్రము 4.00 గంటల వరకు 94.11 శాతం నమోదు అయింది.

# జాతర విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు: ఆలయ ఈవోవినోద్ రెడ్డి.



**వేములవాడ** శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ లో మహా శివరాత్రి జాతర 2025 అత్యంత ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా ఆలయ కార్యని ర్వహ ణాధికారి కె వినోద్ ధన్య వాదాలు తెలియజే శారు. సుమారు 2,55,675 లక్షల మంది భక్తులు ప్రస్తుతము వరకు శ్రీ స్వామి వారిని దర్శి ంచు కున్నారని, మహా శివరాత్రి జాతరను విజ య వంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రికి, వేములవాడ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్ కి మరియు వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులందరికీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలి

## -ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



**నారాయణఖేడ్, ఫిబ్రవరి 27** సృష్టిలో ప్రతి అణువు పరమ శివుడే అని, పరమేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిఢ విల్లాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ అన్నారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని ఝరాసంఘం శ్రీ కేతకి సంగ మేశ్వర ఆలయంలో నిర్వహించిన పూజల్లో ఆయన మాజీ మంత్రి చంద్రశేఖర్ కలిసి పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమృత పుష్కరణిలో జల లింగానికి పూజలు నిర్వహించి దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన కేతకీ సంగమేశ్వర గర్భాలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎంపీ గారికి కు ఘన స్వాగతం పలికారు. పూజారులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ మాట్లాడుతూఆ పరమ శివుడు ఆశీస్సులతో ప్రజలంతా బాగుండాలని ఆకా ంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు హనుమంతరావు పాటిల్, ఆలయ ఈవో రుద్రయ్య స్వామి, సృజన్ పాటిల్, శేఖర్ పాటిల్,భాస్కర్ రెడ్డి, అశోక్, నవాజ్ రెడ్డి, గోపాల్, శ్రీకాంత్ రెడ్డి, సంగమేశ్వర్ రెడ్డి, బంటు శేఖర్, తదితరులు కలరు.

# జిన్నారంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన నీలం మధు



**పటాన్ చెరు :** ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం ప్రశాంతంగా కొనసాగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నీలం మధు పరిశీలించారు. పోలింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు రాజు గౌడ్, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, వీర్నల సత్యనారాయణ, శ్రీశైలం,వెంకటేశ్, అశోక్, నారాయణ రెడ్డి, వెంకటేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# భారమైన కన్న పేగు

## ముళ్ళ పొదల పాలైన పసికందు
## వినుకొండ మండలం నడిగడ్డ గ్రామ సమీపంలో గుర్తుతెలియని మగ బిడ్డను రోడ్డు పక్కన ముళ్ళ పొదల్లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**వినుకొండ తాసిల్దార్ సురేష్ నాయక్ తెలిపిన సమాచారం మేరకు నడిగడ్డ గ్రామం కూత వేటు దూరం లో ఇటుక బట్టీల ప్రక్కన ముళ్ళ పొదలలో చిన్నపిల్ల ఏడుపులు వినిపిచ్చటంతో అక్కడపనిచేసేవారు అప్పుడే పుట్టిన బాబును గుర్తించారు. 108 కాల్ సెంటర్ కి సమాచరం తెలియజేయగా 108 సిబ్బంది వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి వైద్య సహాయం అందించారు ప్రస్తుతం పసికందు ఆరోగ్య తీవ్రంగా ఉందని తెలిపారు. నవ మాసాలు మోసి చూడాల్సిన తల్లి ఏ ఇబ్బందులకు గురై తన కడుపున పుట్టిన బాబును ముల్లపాలు చేసిందని పలువురు బాధను వ్యక్తం చేశారు. ఏ తల్లికి ఇటువంటి పరిస్థితి రాకూడదని కోరుకున్నారు.

# మహాశివరాత్రి వేడుకలు తంగాళ్ళపల్లి మండల కేంద్రంలో (పురాతన శివాలయం) వద్ద అత్యంత వైభవంగా నిర్వహించారు



**తంగాళ్ళపల్లి ఫిబ్రవరి 27:** మండల కేంద్రంలో గల పురాతన శివాలయంలో మహాశివరాత్రి వేడు కలు ఘనంగా నిర్వహించారుఈ కార్య క్రమంలో భాగంగా గుడి ఆవ రణలో అన్నదాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సిరి సిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమా మిడి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపీపీ పడగల మానస రాజు, మాజీ సర్పంచులు అంకారపు అనిత రవీందర్, మాజీ వార్డు సభ్యులు కోడం రమేష్, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరు రామ గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి, కోడం శ్రీనివాస్, ఆలయ పూజారి దిడ్డి భాస్కర్, ఆసాని చంద్రా రెడ్డి,ఆశని మల్లారెడ్డి,ఆసాని లక్ష్మణ్ రెడ్డి, గంగ పూర్ణచందర్ రెడ్డి, కోడం సత్యనారా యణ,వెంకటరంగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధులకు విద్యార్హత తప్పనిసరి చేయాలి

## - నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్



**పటాన్ చెరు :** పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులతో కలిసి తన ఓటు హక్కును నవభారత్ నిర్మాన్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం కేవలం డిగ్రీ విద్యార్హత కలిగి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పట్టభద్రులకు మాత్రమే కల్పించిన ఓటు హక్కు అన్నారు. భవిష్యత్ లో ప్రజాప్రతినిధులకు విద్యార్హత తప్పనిసరి చేసేవిధంగా వ్యవస్థలో మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. స్వాతంత్ర్యనంతరం అక్షరాస్యులు తక్కువగా ఉండటం వల్ల ప్రజాప్రతినిధులకు విద్యార్హత తప్పనిసరి చేయలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తాము ఎటువంటి పత్రాలపై సంతకం చేస్తున్నామో తెలియని పరిస్థితుల్లో కొంతమంది ప్రజాప్రతినిధులు ఉండటం ఇబ్బందికరమని మెట్టు శ్రీధర్ పేర్కొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తిరుపతిలో శ్రీవెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 27.**కొత్తగూడెం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన ధర్మపత్ని విజయలక్ష్మీతో కలిసి కలియుగ ఇష్ట దైవం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి ఆల యాన్ని సందర్శించారు. ఎంపీ రవిచంద్ర విజ యలక్ష్మీ పుణ్య దంపతులు గురు వారం ఉదయం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని గోత్ర నామాలు, భక్తిప్రపత్తులతో ప్రత్యేక పూజలు చేశారు, కొబ్బరికాయలు కొట్టారు. వేద పండితులు ఎంపీ రవిచంద్రను శాలువాతో సత్కరించి, ఆశీర్వచనాలు పలికి దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే,వారు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లాలి: ఎంపీ రవిచంద్ర. తెలంగాణ రాష్ట్రం పాడిపంటలతో, ప్రజలు సుఖ సంతోషాలతో, సుభిక్షంగా వర్ధిల్లాలి అని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శ్రీవెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు,జనహృదయ నేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆయురారోగ్యాలతో నిండూ నూరేళ్లు జీవించాలని, తిరిగి అధికారంలోకి రావాలని ఎంపీ వద్దిరాజు శ్రీవెంకటేశ్వర స్వామి తో పాటు పద్మావతి, అలివేలు మంగతాయారు అమ్మ వార్లను వేడుకున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**ఏపీలో వృద్ధులకు, దివ్యాంగులకు, ఇతర వర్గాలకు పంపిణీ చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు సంబంధించి ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. మార్చి నెలకు గాను ఇచ్చే పెన్షన్లలో ఈ మార్పులు వర్తిం పచేయనున్నారు. పెన్షనర్ల సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ మా ర్పులు చేస్తున్నట్లు సెర్ప్ సీఈవో వాకాటి కరుణ తెలిపారు. ఇం దులో టైమింగ్స్ మార్పు సహాపలు అంశాలున్నాయి. పెన్షన్ల పంపిణీలో నాణ్యత, పెన్షన్ దారుల సంతృప్తి మెరు గుపర్చే ందుకు పెన్షన్ల పంపిణీ యాప్ లో పలు మార్పులు చేస్తున్నటు ప్రభుత్వంతెలిపింది. ఇందులో భాగంగా చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో పెన్షన్ పంపణీ యాప్ లో 20 సెకన్ల ఆడియో పెట్టినట్లు తెలిపింది. పెన్షన్ ఇచ్చే ముందు లబ్దిదారులకు సీఎం చంద్రబాబు సందేశంతో కూడిన ఈ ఆడియో వినిపించాలని ఆదేశించింది. అలాగే వృద్ధ పెన్షన్ దారులకు పెన్షన్ ఇచ్చేందుకు వెళ్లినప్పుడు నమస్కారాలు తెలియజేయాలని తెలిపింది. అలాగే పెన్షన్ దారుల ఇంటికి 300 దూరంలో పెన్షన్ పంపిణీ జరిగితే దానికి గల కారణాన్ని మొబైల్ యాప్ లోనే నోట్ చేసేలా ఆదేశాలు ఇచ్చారు. అలాగే పెన్షన్ దారుల సౌలభ్యం కోసం ఉదయం 6 గంటలకు బదులుగా 7 గంటలకు పెన్షన్లు పంపిణీ చేయాలని అధికారుల్ని ఆదేశించారు. అధికారులు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించడం ద్వారా పెన్షన్ దారులకు సంతృప్తికరంగా వాటిని పంపిణీ చేయాలని సెర్ప్ సీఈవో కరుణ ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సచివాలయాలు, ఇతర అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో పెన్షన్ల వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న ప్రభుత్వం ఎప్పటికప్పుడు మార్పులు చేర్పులు చేస్తోంది.

# మహా కుంభమేళాలోనీ త్రివేణి సంగమం లో పవిత్ర స్నానం ఆచరించిన "బరిగెల" కుటుంబ సభ్యులు.



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 27.** కొత్తగూడెం ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ్ రాజ్ లోని మహా కుంభమేళ త్రివేణి సంగమం నందు మహాశి వరాత్రినీ పురస్కరించుకొని పుణ్య పవిత్ర స్నానం ఆచరించిన సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు,మహిళ సమైక్య జిల్లా గౌరవ అధ్యక్షురాలు బరిగెల సంపూర్ణ, బరిగెల భూపేష్ కుమార్, బరిగెల ప్రవీణ్ కుమార్ శ్రీలత, హరీష్ కుమార్, సాయి లోకేష్ కుమార్,బరిగెల పద్మలత సాయి వర్ధిని, బరిగెల స్వామి పద్మ, దివ్య అనంతరం వారణాసి జిల్లాలోని కాశి విశ్వేశ్వరుని సన్నిధిలో దివంగత సిపిఐ రాష్ట్ర నేత బరిగెల సాయిలు కి పిండ ప్రధానం చేసి పవిత్ర స్నానం ఆచరించి శివయ్యను దర్శించుకున్నారు, ఆ తర్వాత అయోధ్య లో పవిత్ర స్నానం చేసి బాల రాముడిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం లోని పంజాబ్ గడ్డ నివాసులు సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు గడ్డం ప్రసాద్ మల్లిక, అనిరుద్ సాయి, చింతల మల్లేష్ సుగుణ, రాకేష్, రాజ లక్ష్మి, రజిని,చింతల వరలక్ష్మి, ధనరాజ్ పావని, శివ, అఖిల,మండల మంజుల రేవంత్, పత్తి తరుణ్, గుర్రం నర్సమ్మ,వాకపల్లి శ్యామల పప్పీ రాధారపు రాధా, సోమేష్, సత్తిపండు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బొల్లాపల్లి తహాశీల్దార్ ఆఫీస్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయంలో ఉన్న తహశీల్దార్ తో మాట్లాడారు, కార్యాలయం లో రికార్డులను పరిశీ లించారు. సిబ్బంది టైం కి తప్పనిసరిగా రావాలని, ప్రతి ఒక్కరూ అన్ని రికార్డులను తప్పనిసరిగా మెయింటైన్ చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం లో ఎవరు అలసత్వం ప్రదర్శించిన సహించ బోమని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ను తప్పనిసరిగా ప్రజలకు అమలు చేయాలని పిలుపు నిచ్చారు. ప్రజలను కార్యాలయం చుట్టూ తిప్పుకోవద్దని, సంక్షేమ పథకాలకు సంబంధించిన పత్రాలను ఎప్పటికప్పుడు విడుదల చేయాలన్నారు, విద్యార్థులకు, రైతులకు, గ్రామ ప్రజలకు ఇచ్చే ధ్రువీకరణ పత్రాలు సకాలంలో ఇచ్చేలా చర్యలు తీసుకో వాలన్నారు.

# కారంపూడి లో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు లో 1054 ఓట్లకు 940 ఓట్లు పోలైనట్లు.. తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో కారంపూడి మండలంలో పట్టభద్రులు తమ ఓటును వినియోగించుకున్నారు. కారంపూడి ఎస్సై వాసు పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఉండేందుకు.. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంతమైన వాతావరణం లో ఎన్నికలు ముగిసేలా సహకరించారని తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రోడ్డు మీద ఛాయ్ దుకాణం..
## 73 ఏళ్ల ఆయన స్పెషల్ తెలిస్తే వావ్ అనేస్తారు

**మహారాష్ట్ర :**కొందరు సాదాసీదాగా కనిపిస్తారు. కానీ.. వారి గురించి తెలిసినప్పుడు ఆశ్చర్యానికి గురి కావటమే కాదు.. వారికి మించిన స్ఫూర్తిదాతలు ఇంకెవరు ఉంటారు? అనుకోకుండా ఉండలేం. ఇప్పుడు చెప్పే పెద్ద మనిషి వ్యవహారం కూడా ఆ కోవలోకే వస్తుంది. 73 ఏళ్ల లక్ష్మణరావును ఇప్పుడు చూస్తే.. ఓకే అనుకుంటారు. కానీ.. ఆయన పూర్వరంగం గురించి.. ప్రస్తుతం ఆయన ఉన్న స్థాయికి రావటం కోసం ఆయన పడిన శ్రమ చేసిన కష్టం గురించి తెలిసినప్పుడు మాత్రం వావ్ అనుకోకుండా ఉండలేరు. జీవితంలో ఆయన ఎదిగిన తీరు ఎంతో ఆసక్తికరంగానే కాక స్ఫూర్తిదాయకంగా ఉంటుంది.నిత్యం ఏదో ఒకటి సాధించాలన్న సానుకూలతతో పాటు.. అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవటం కోసం ఏ వయసులో అయినా ప్రయత్నం చేయొచ్చన్న విషయం లక్ష్మణరావును చూస్తే అర్థమవుతుంది. రోడ్డు పక్కన టీ కొట్టు



నుంచి ఫైవ్ స్టార్ హొటల్ లో టీ కన్సల్టెంట్ గా ఆయన ప్రస్థానం ఒక ఎత్తు అయితే.. చదువు విషయంలో ఆయన చేసిన ప్రయత్నాలు.. సాధించిన విజయాలకు అబ్బురపడకుండా ఉండలేం. మహారాష్ట్రలోని అమరావతి ప్రాంతానికి చెందిన 73 ఏళ్ల లక్ష్మణరావు బాల్యాన్ని చూస్తే.. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో నడిచింది. పదో తరగతి చదివే వేళలో.. అప్పటి పరిస్థితుల కారణంగా చదువును మధ్యలో ఆపేశాడు. మిల్లు కూలీగా చేరాడు. ఆ మిల్లు మూతపడటంతో 1975లో ఢిల్లీకి మకాం మార్చాడు. అక్కడే ఒక హొటల్లో కొంతకాలం పని చేశాడు.తర్వాతి కాలంలో పుట్ పాత్ మీద టీ దుకాణం.. పాన్ షాపును పెట్టాడు. అయితే.. జీవితంలోని ఏ దశలోనూ ఆయనకు చదువు మీద జిజ్ఞాస (ఏదైనా తెలుసుకోవాలన్న ఆసక్తి) తగ్గలేదు. అదే ఆయన జీవితాన్ని మరో మలుపు తిప్పింది. నలభై ఏళ్ల వయసులో 12వ తరగతి.. యాభై ఏళ్లకు బీఏ.. 63 ఏళ్లకు ఎంఏ పూర్తి చేశారు. ఏకంగా పాతిక పుస్తకాలు రాసి పబ్లిష్ చేవారు. లక్ష్మణరావు రాసిన ఒక వ్యాసం శాంగ్రీలా హొటల్ ఉపాధ్యక్షుడిగా తెగ నచ్చేసింది.అంతే.. ఆయన గురించి తెలుసుకున్న పెద్ద మనిషి.. శాంగ్రీలా హొటల్ కు టీ కన్సల్టెంట్ గా ఉపాధిని కల్పించారు. తన జీవితంలో మళ్లీ చదువుకొని ఉండకపోతే తాను ఈ రోజున ఫైవ్ స్టార్ హొటల్లో ఉండేవాడిని కాదన్న ఆయన మాటలు అక్షర సత్యాలని చెప్పక తప్పదు. ఇక.. ఆయన వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే ఇద్దరు కొడుకులు. వారిద్దరు ఎంబీఏ చదివి బ్యాంక్ ఉద్యోగాలు చేస్తున్నారు. వయసు మీద పడిందన్న మాటను కొందరు చెబుతారు. వయసు అన్నది ఒక అంకె మాత్రమే. తరగని ఉత్సాహం.. సాధించాలన్న కసి ఉండాలే కానీ.. వయసు దేనికి అడ్డంకి కాదన్నది లక్ష్మణరావు లాంటి వారిని చూస్తే.. అర్థమవుతుంది.

# దళపతి విజయ్ ఇంటి పై చెప్పు..
## భగ్గుమన్న తమిళనాడు

**పూంజేరి:**తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు దళపతి విజయ్ ఇంటిపై ఒక యువకుడు చెప్పు విసరిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరాతీస్తున్నారు.–టీవీకే ప్రత్యేక సమావేశంటీవీకే పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం మహాబలిపురం సమీపంలోని పూంజేరి గ్రామంలోని రిసార్ట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శులు, 2,500 మంది ముఖ్య నిర్వాహకులు హాజరయ్యారు.ఈ సమావేశంలో తమిళ హక్కులు, భాషా అభిమానం, రాజకీయ మార్పులు, మత సామరస్యం వంటి అంశాలపై నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల వీసీకే పార్టీని వీడి టీవీకేలో చేరిన ఆదవ అర్జునన్ మాట్లాడుతూ డీఎంకే కూటమికి భవిష్యత్‌లో దెబ్బ తగలనుందని, విజయ్‌ను ఇకపై దళపతి కాక తలైవా అని పిలుద్దామని సూచించారు. విజయ్ కూడా 2026లో తమ పార్టీ గెలుపు తథ్యమని, రాష్ట్ర ప్రజల మద్దతుతో మరో చరిత్రను సృష్టించనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.–విజయ్ ఇంటిపై చెప్పు విసరిన ఘటనఈ సభ జరుగుతున్న సమయంలో, నీలాంగరైలో ఉన్న విజయ్ ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తి అకస్మాత్తుగా చెప్పు విసిరాడు.



ఈ ఘటనను గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఆ యువకుడు అక్కడి నుంచి పరారీ అయ్యాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొందరు అతను మానసిక సమస్యలు ఉన్న వ్యక్తి కావొచ్చని అనుకుంటున్నప్పటికీ, విజయ్ అభిమానులు మాత్రం దీని వెనుక రాజకీయ కుట్ర ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా ఈ ఘటనపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.–భగ్గుమన్న అభిమానులువిజయ్ అభిమానులు ఈ ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరోపై కావాలనే కుట్ర పన్ని, అతని ఇంటిపై దాడి జరిగిందని భావిస్తున్నారు. పోలీసుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. విజయ్ రాజకీయంగా బలపడుతుండటంతో, కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటన మరింత ముదిరే అవకాశం ఉండటంతో పోలీసులు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి
## బ్రహ్మోత్సవాలు తేదీలు ఖరారు



**యాదగిరిగుట్ట :**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. యాదగిరిగుట్ట ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కళ్యాణోత్యవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.మార్చి 9న దివ్య విమాన రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కళ్యాణాలు, హోమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవలను రద్దు చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తెలిపారు. కాగా, యాదగిరిగుట్టలో పంచనారసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తవుతాయి.ఇక, కృష్ణశిలతో పునర్ నిర్మితమైన ఆలయంలో మూడోసారి జరగనున్నాయి ఈ వేడుకలు. తాజాగా, 50.5 అడుగుల ఎత్తు, ఐదంతస్తుల కృష్ణశిల విమాన గోపురం బంగారు కవచాలతో రూపొంది మహా దివ్యంగా దర్శనమిస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1న ప్రారంభమై 11న సహస్ర ఘటాభిషేకంతో ముగుస్తాయి.కాగా, యాదాద్రిలో నరసింహ స్వామివారు ఉగ్ర, జ్వాల్వా, యోగ, గండబేరుండ, శ్రీలక్ష్మీ సమేత నారసింహుడిగా ఈ క్షేత్రంలో కొలువై ఉన్నారు. ఉగ్ర ఆకృతిలో వ్యాఘ్ర రూపంలో భయాన్ని తొలగిస్తారు. బాధల నుంచి విముక్తి కలిగించే దయామయుడిగా అఖండ జ్యోతి స్వరూపంలో అభయమిన ఊ్తారు.నమ్మికొలిచినవారికి కొంగుబంగారమై గండబేరుండ రూపంలో దర్శనమిస్తారు. యోగ ముద్రలో భక్తులకు మానసిక ప్రశాంతత కలిగిస్తూ యోగానంద నారసింహుడిగా పూజలందుకుంటారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లుగా ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

# పాకిస్థాన్ కు అంత స్థాయి లేదు..
## గట్టిగా ఇచ్చిపడేసిన భారత్!

**జమ్మూకశ్మీర్ :**ప్రజాస్వామ్యం అణిచివేత, మానవ హక్కుల ఉల్లంఘన మొదలైన విషయాలపై పాకిస్థాన్ స్పందించింది. అది కూడా ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలిలో జమ్మూకశ్మీర్ లో భారత్ వల్ల అవి పోతున్నాయని చెప్పుకొచ్చింది. పాక్ నోట ఇలాంటి మాటలు రావడం ఒకెత్తు అయితే.. అవి తమపై విమర్శలుగా మారడంపై భారత్.. గట్టిగా ఇచ్చి పడేసింది.అవును... ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలపై భారత్ పై పాకిస్థాన్ తరచూ తన అక్కసు వెళ్లగక్కుతూనే ఉన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... గతంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో భారత్ పై నిరాధారమైన, దురుద్దేశపూరితమైన ప్రచారం చేసింది పాకిస్థాన్. ఈ సందర్భంగా జమ్మూకశ్మీర్ అంశాన్ని లేవనెత్తింది.

ఈ మేరకు భారత దౌత్యవేత్త పెటల్ గెహ్లాట్ పాకిస్థాన్ ను గట్టిగా నిందించారు. ఇందులో భాగంగా అంతర్జాతీయంగా నిషేధిత అతిపెద్ద ఉగ్రవాద సంస్థలకు పాకిస్థాన్ నిలయంగా మారిందని, పాకిస్థాన్ లో మైనారిటీలపై జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను ఆపాలని, భారతదేశం ఆక్రమిత



ప్రాంతాలను పాకిస్థాన్ ఖాళీ చేయాలని గెహ్లాట్ కోరారు.ఈ నేపథ్యంలో తాజాగా మరోసారి ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలిలో స్పందించింది పాకిస్థాన్. ఈ సందర్భంగా... జమ్ముకశ్మీర్ లో ప్రజాస్వామ్యం అణిచివేతకు గురవుతోందని.. మానవ హక్కుల ఉల్లంఘటన జరుగుతోందని భారత్ పై ఆరోపణలు గుప్పించింది. ఈ ఆరోపణలపై భారత్ ఘాటుగా స్పందించింది.వివరాల్లోకి వెళ్తే... జెనీవాలో జరిగిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమావేశంలో పాకిస్థాన్ న్యాయ, మానవ హక్కుల మంత్రి ఆజం నజీర్ తరార్.. జమూకశ్మీర్ ని ఉద్దేశించి మాట్లాడారు. జమ్ముకశ్మీర్ లో మానవ హక్కుల ఉల్లంఘటన జరుగుతోందని ఆరోపించారు. దీనిపై స్పందించిన భారత రాయబారి క్షితిజ్ త్యాగి.. ధీటుగా స్పందించారు.ఇందులో భాగంగా... కేంద్రపాలిత ప్రాంతాలైన జమ్ముకశ్మీర్, లడ్డాఖ్ లు ఎప్పుడూ భారత్ లో అంతర్భాగమేనని.. దశాబ్దాల తరబడి పాకిస్థాన్ ఉగ్రవాదం కారణంగా దెబ్బతిన్న ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు తెచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని.. ప్రజస్వామ్య పురోగతి, ప్రజలకు గౌరవం కల్పించడం వంటివాటిపై భారత్ దృష్టి సారించిందని తెలిపారు. ప్రధాన ంగా... మానవ హక్కుల ఉల్లంఘన, మైనారిటీలను హింసిం చడంతో సహా ప్రజాస్వామ్య విలువలను పాటించని దేశం భారత్ కు ఉపన్యాసాలు ఇచ్చే స్థాయిలో లేదని అన్నారు. అసలు.. పలు ఉగ్రవాద సంస్థలకు ఆ దేశం ఆశ్రయం కల్పిస్తోందని.. అలాంటి దేశం తమపై ఆరోపణలు చేయడం మానాలని.. వారి ప్రజలకు సుపరి పాలనను అందించడంపై దృష్టిపెట్టాలని పేర్కొన్నారు.

# అంగారకుడిపై బీచ్ గుర్తించిన శాస్త్రవేత్తలు...
## తెరపైకి కీలక విషయాలు!



**చైనా:**మనిషి తదుపరి మజిలీ అంగారక గ్రహం అని చాలా మంది భావిస్తున్న సంగతి తెలిసిందే. దీనికిపై స్పందించిన ఎలాన్ మస్క్... అంగారకుడిపైకి మరో పదేళ్లలోపే మనుషులను పంపి ంచగలుగుతామని.. 20 ఏళ్లలో అక్కడ నగరాన్ని నిర్మి స్తామని ఇటీవల ఎక్స్ వేదికగా వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది.అవును... మనిషి మనుగడకు అంగారక గ్రహం అనుకూలంగా ఉంటుందని చాలా మంది అభిప్రాయపడుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో.. ఆ గ్రహంపై సుమారు 300 కోట్ల సంవత్సరాల నాటి బీచ్ ను శాస్త్రవేత్తలు గుర్తించారు. చైనాకు చెందిన రోవర్ అందించిన డేటా ఆధారంగా వారు ఈ క్లారిటీకి వచ్చారని అంటున్నారు.1970లలో నాసాకు చెందిన మెరైనర్-9 వ్యోమనౌక అందించిన చిత్రాల్లో... అంగారకుడిపై ఒకప్పుడు నీరు ప్రవహించిందని వెల్లడైంది. నాటి నుంచి ఆ గ్రహంపై నీటి ప్రవాహానికి సంబంధించి మరిన్ని ఆధారాలు లభ్యమయ్యాయి. ఇందులో భాగంగా... ఆ గ్రహంపై 450 కోట్ల ఏళ్ల కిందటే నీరు ఉండేదనడానికి అక్కడ నుంచి వచ్చిపడ్డ ఉల్కల్లో ఆధారాలు దొరికాయని అంటున్నారు.వాస్తవానికి.. గత కొన్నేళ్లలో అంతరిక్ష శిలలు ఢీ కొట్టుకోవడం వల్ల అక్కడ ఏర్పడ్డ బిలాల్లోని ఉపరితలం కింద ఐస్ ఉన్నట్లు కూడా తేలిందని అంటున్నారు. అయితే.. అంగారకుడిపై నీరు ఉంటే.. అది ఎంత పరిమాణంలో ఉడేది.. అక్కడ నీరు ఎంతకాలం మనుగడ సాగించింది, అక్కడ సముద్రాలు ఉండేవా అనే ప్రశ్నలు శాస్త్రవేత్తలకు కీలకంగా మారాయి.ఈ నేపథ్యంలోనే అంగారకుడిపైకి చైనా పంపిన జురాంగ్ రోవర్ అందించిన డేటా అధారంగా తాజాగా ఆ దేశంతో పాటు అమెరికా శాస్త్రవేత్తలు పరిశోధనలు చేపట్టారు. ఈ సందర్భంగా.. అక్కడ ఉతోపియా ప్లానీషియా అనే ప్రదేశంలో ఒకప్పుడు మహా సముద్రం ఉండేదని.. దీని ఆధారంగా అక్కడ ఓ బీచ్ ఉండేదని తేల్చారు.ఈ పరిశోధన ఫలితాలు నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ప్రొసీడింగ్స్ లో ప్రచురించబడ్డాయి. ఈ సందర్భంగా... అంగారక గ్రహంపై గత వాతావారణం, పురాతన జీవితం అవకాశాలపై వారి అవగాహనను విశ్లేషిస్తూ ఉన్నారు.

# వక్ఫ్ బిల్లుకు కేబినెట్ ఆమోదం..

**ఢిల్లీ :**జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రిపోర్ట్ ఆధారంగా వక్ఫ్ సవరణ బిల్లుకు ఫిబ్రవరి 19న జరిగిన సమావేశంలో కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జేపీసీ ప్రతిపాదించిన 23 మార్పులలో 14 మార్పులను మంత్రివర్గం ఆమోదించిందని సమాచారం. ఈ నేపథ్యంలో మార్చి 10న కీలక పరిణామం చోటు చేసుకోనుందని తెలుస్తోంది.అవును... ఈ ఏడాది జరిగిన బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో పార్లమెంటులో ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్య ఈ నివేదికను ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో రెండు సభల్లోనూ కార్యకలాపాలు కొద్దిసేపు వాయిదా పడ్డాయి.



ఈ నేపథ్యంలో.. జేపీసీ రిపోర్టుల నుంచి కొన్ని అంశాలు తొలగించారంటూ ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.ఈ సందర్భంగా బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ.. పక్షపాతంతో వ్యవహరించిందని.. సరైన సంప్రదింపులు లేకుండానే బిల్లును తొందరగా అమలు చేశారని మండిపడింది. ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో.. పాల్ వక్ఫ్ బిల్లును సభలో ఆవేశపూరితంగా తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించింది.అయితే.. ఆ ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ఇందులో భాగంగా... ప్రతిపక్ష వాదనలు సత్య దూరాలని.. జగదాంబికా పాల్ ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు వినడానికి ప్రయత్నించారని, సవరణలను ప్రతిపాదించడానికి అందరికీ తగినంత సమయం ఇచ్చారని ప్యానెల్ సభ్యురాలు, లోక్ సభ ఎంపీ అపరాజిత సారంగి తెలిపారు.ఈ సమయంలో గత వారమే కేంద్ర మంత్రివర్గం జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్టును ఆమోదించిందని.. ఈ నేపథ్యంలో మార్చి 10న ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో ఈ వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ను క్రమబద్ధీకరణ బిల్లుకు లైన్ క్లియర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు.మరోపక్క జేపీసీలో బీజేపీ, దాని అనుబంధ పార్టీల నుంచి 16 మంది ఎంపీలు ఉండగా.. ప్రతిపక్ష పార్టీల నుంచి కేవలం 10 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే ప్రతిపక్షాల నుంచి వచ్చిన 44 మార్పులు తిరస్కరించబడ్డాయని.. బీజేపీ చేసిన 23 మార్పుల్లో 14 మార్పులను మంత్రి వర్గం ఆమోదించిందని అంటున్నారు.ఈ బిల్లు చట్టంగా మారితే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు సభ్యులుగా ఉంటారని అంటున్నారు. దీనిపై స్పందించిన కేంద్రం... వక్ఫ్ ఆస్తుల నిర్వహ ణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురా వడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని చెబుతోంది. అయితే... ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ విమర్శించారు!ఈ సందర్భంగా... వక్ఫ్ బోర్డులో ముస్లిమే తరులను నియమించడంపై ప్రధానంగా విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. హిందూ దేవాదాయ-ధర్మాదాయ పరిషత్తులు, క్రైస్తవుల బోర్డులు, సిక్కుల బోర్డుల్లో ఆయా మతాలవారు తప్పిస్తే వేరే మతాలవారు లేనప్పుడు.. ముస్లింల విషయంలోనే అలా చేయాలనుకోవడం ఏమిటని కాంగ్రెస్ సభ్యు లు ప్రశ్నిస్తున్నారు.దీనిపై ఇప్పటికే స్పందించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. స్వరణలు వక్ఫ్ ప్రయోజనాల కోసం చేసినవి కావని, ఇవి వక్ఫ్ బోర్డుల్ని నాశనం మేసి, కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతాయని ఆరోపించారు. దీనివల్ల ముస్లింలు తమ మసీదులనూ కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.కాగా... జనవరి 29న ముసాయిదా నివేదికను జేపీసీ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 15-11 మెజారిటీ ఓటుతో నివేదికను ఆమోదించింది. ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు చేసిన 14 సవరణలను కమిటీ ఆమోదించగా.. ప్రతిపక్ష సభ్యులు సూచించిన మార్పులను కమిటీ తిరస్కరించింది!కమిటీ ఆమోదించిన సవరణల ప్రకారం రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ముస్లిం ఓబీసీ వర్గానికి చెందిన ఒక సభ్యుడు ఉంటాడు. ఇదే సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వాలు అఘాఖానీ, బోహ్రా వర్గాలకు ప్రత్యేక వక్ఫ్ బోర్డులను ఏర్పాటు సవరణల్లో ఉన్నాయి.

# సింగరేణి బొగ్గు ధర తగ్గించండి పరిశ్రమల యాజమాన్యాలు వినతి

**హైదరాబాద్ :**హైదరాబాద్ బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు.

తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.



గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు.

దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# అమెరికాలో ఘోర ప్రమాదం.. కోమాలో ఇండియన్ స్టూడెంట్..



**అమెరికా:**అమెరికాలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో భారతీయ విద్యార్థులు తీవ్రంగా గాయపడటం, మృత్యువాత పడటం వంటి ఘటనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈ నెల 14న భారతీయ విద్యార్థిని నీలం షిండే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని.. ఐసీయూలో ఉందని అంటున్నారు.దీంతో... ఈ పరిణామంపై లోక్ సభ ఎంపీ సుప్రియా సూలే స్పందించారు. ఈ సందర్భంగా... తమ కుమార్తెను చూసేందుకు తల్లితండ్రులకు ఎమర్జెన్సీ వీసా మంజూరు అయ్యేలా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విజ్ఞప్తి చేశారు. నీలం షిండేది మహారాష్ట్రలోని సతార జిల్లా కాగా.. అమెరికాలో ఉన్నతవిధ్యను అభ్యసిస్తున్నారని అంటున్నారు.అవును... అమెరికాలో ఫిబ్రవరి 14న నీలం షిండే అనే భారతీయ విద్యార్థిని కారు ప్రమదానికి గుర్రైంది. ఈ సమయంలో ప్రమాదం చేసిన కారు డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అంటున్నారు. ఈ విషయంపై స్పందించిన నీలం తండ్రి తానాజీ షిండే.. తమ కుమార్తెకు ప్రమాదం జరిగిందనే విషయం తమకు ఫిబ్రవరి 16న తెలిసిందని పేర్కొన్నారు.దీంతో.. నాటి నుంచి అమెరికా వీసా కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అయితే.. ఇప్పటివరకూ తమకు వీసా రాలేదని వాపోయారు. ఈ నేపథ్యంలోనే ఎన్ .సీ.పీ (ఎస్పీ) ఎంపీ సుప్రియా సూలె స్పందించి.. వీసా కోసం విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సహాయం కోరినట్లు తెలిపారు. ఈ సమస్యను కేంద్రం త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఇదిలా ఉంటే... కారు ప్రమాదంలో నీలం షిండే తీవ్రంగా గాయపడ్డారని.. ఇందులో భాగంగా ఆమె కాళ్లు, చేతులు విరిగిపోయాయని తెలుస్తోంది. ఇదే సమయంలో.. ఆమె తలకు బలమైన దెబ్బ తగలడంతో కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ సమయంలో ఆమె మెదడుకు ఆపరేషన్ చేసేందుకు ఆస్పత్రి వర్గాలు కుటుంబం అనుమతి కోరినట్లు చెబుతున్నారు.కాగా మాస్టర్ ఆఫ్ సైన్స్ విద్యార్థిని అయిన షిండే.. గత నాలుగు సంవత్సరాలుగా అమెరికలో ఉంటున్నారు. ప్రస్తుతం ఆమె చివరి తెలుస్తోంది.

# ఓటెత్తిన ఉత్తరాంధ్ర.. 86 శాతం పోలింగ్!



**ఉత్తరాంధ్ర :**ఏపీలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల ఓటర్లు తమ చైతన్యం చూపించారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు పోలింగ్ జరుగుతోంది. ఉద యం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ 4 గంటల వరకు జరగనుంది. అయితే.. ఇక్కడ మధ్యాహ్నం 2 గంటల సమయానికే 86 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించు కున్నారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల అధికారులు ప్రకటన చేశారు.ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో ముగ్గురు కీలక వ్యక్తుల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. వీరిలో పాకాలపాటి రఘువర్మ ఏపీటీఎఫ్(ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) తరఫున పోటీలో ఉన్నారు. అలానే.. మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు పీఆర్ టీయూ తరఫున పోటీ చేస్తున్నారు. మరో ముఖ్య నాయకుడు కోరెడ్ల విజయగౌరి యూటీఎఫ్ నుంచి బరిలో ఉన్నారు. మరో ఏడుగురు స్వంతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నా.. ప్రధాన పోటీ మాత్రం ఈ ముగ్గురి మధ్యే కొనసాగుతోంది.ఇక, ఏపీటీఎఫ్ నుంచి బరిలో ఉన్న పాకాలపాటి రఘువర్మకు కూటమి పార్టీల్లో టీడీపీ, జనసేన మద్దతు ఇస్తున్నాయి. మరోవైపు.. ఇదే కూటమికి చెందిన బీజేపీ.. పీఆర్ టీయూ నుంచి బరిలో ఉన్న గాదె శ్రీనివాసుల నాయుడుకు మద్దతు ప్రకటించింది.(ఈ విషయ ంలో బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి మౌనం వహించారు). అయితే.. వైసీపీ ఇక్కడ ఎవరికీ మద్దతు ప్రకటించలేదు. ఇదిలా వుంటే పోలింగ్ విషయానికి వస్తే.. టీడీపీకి చెందిన రాష్ట్ర మంత్రులు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సహా.. ఇతర నాయకులు ఉత్తరాంధ్రలోనే తిష్ట వేశారు. కూటమి అభ్యర్థిగా ఉన్న రఘు వర్మను గెలిపించాలని వారు విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో భారీ ఎత్తున ఓటింగ్ జరుగుతోంది. ఇతర రెండు గ్రాడ్యుయేట్ స్థానాలతో పోల్చుకుంటే.. ఉత్తరాంధ్రలో మధ్యాహ్నం 2 గంటలకే 86 శాతం పోలింగ్ నమోదు కావడంతో కూటమి నాయకులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల పోలింగ్ సమయం ముగిసే నాటికి ఆశాభావంతో ఉన్నారు.

# ఐఐటీలో స్క్రీన్ పై పోలిర్న్!.. పిట్రోడా వ్యాఖ్యలకు స్ట్రాంగ్ రిప్లై వచ్చేసింది!



**రాంచీ:**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఐఐటీ రాంచీ విద్యార్థులతో తాను వర్చువల్ గా ప్రసంగిస్తుండగా.. ఆ సమయంలో స్క్రీన్ పై ఎవరో అసభ్యకరమైన వీడియోలు ప్రదర్శించారని ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలు తీవ్ర సంచలనంగా మారాయి.ఫిబ్రవరి 22న మహాత్మగాంధీ ఔచిత్యంపై చర్చలో భాగంగా తాను రాంచీలోని ఐఐటీ విద్యార్థులతో వర్చువల్ మాట్లాడినట్లు శామ్ పిట్రోడా తెలిపారు. ఆ సమయంలో తమ కాన్ఫరెన్స్ ను ఎవరో హ్యాక్ చేశారని.. అనంతరం స్కీన్ పై అసభ్యరకమైన చిత్రాలను ప్రదర్శించారని.. ఫలితంగా తాను తన ప్రసంగాన్ని మధ్యలోనే ఆపేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా... ఇది న్యాయమా.. ఇది ప్రజాస్వామ్యమా అని ప్రశ్నించిన ఆయన... సంస్థలకు స్వయంప్రతిపత్తి ఉండటమే అసలైన ప్రజాస్వామ్యం అని తెలిపారు. అయితే... ఈ వ్యాఖ్యలపై కేంద్ర విద్యాశాఖ స్పందించింది. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే న్యాయపరమైన సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఓ ప్రకటనలో తెలిపింది.అవును.. తాను రాంచీలోని ఐఐటీ విద్యార్థులతో వర్చువల్ మాట్లాడిన సమయంలో స్క్రీన్ పై అసభ్యకర చిత్రాలు ప్రదర్శించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శామ్ పిట్రోడా చేసిన ఆరోపణలపై కేంద్ర విద్యాశాఖ సీరియస్ గా స్పందించింది. ఈ సందర్భంగా... అసలు రాంచీలో ఉన్నది ఐఐటీనే కాదని.. అది ఐఐఐటీ విద్యా సంస్థ అని తెలిపింది.ఇదే సమయంలో.. అసలు ఆయనను ఎలాంటి కాన్ఫరెన్స్ కు ఆహ్వానించలేదని ఆ విద్యాసంస్థ ధృవీకరించిందని తెలిపింది. దేశంలోని ప్రతిష్టాత్మకమైన సంస్థపై బురద చల్లేందుకు ఆయన ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడింది.కాగా... ఇటీవల చైనా విషయంలో భారత్ వైఖరిపై పిట్రోడా కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. చైనాను శత్రువులా చూడోద్దని.. చైనా నుంచి వచ్చే ముప్పు ఊహించనివిధంగా ఉంటుందని.. ఆ దేశాన్ని గుర్తించి, గౌరవించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దీనిపైనా బీజేపీ నేతలు ఫైర్ అయ్యారు.

# వైసీపీని కాపాడేసిన లేడీ మెంబర్.. !



**అమరావతి:**ప్రతిపక్ష వైసీపీలో లేడీ లీడర్లు చాలా మంది ఉన్నారు. అయితే.. అధికారంలో ఉన్నప్పుడు భారీ ఎత్తున రెచ్చిపోయిన వారు.. పార్టీ అధికారం కోల్పోయాక.. దాదాపు సైలెంట్ అయ్యారు. వాసిరెడ్డి పద్మ, పోతుల సునీత వంటి ఫైర్ బ్రాండ్లు పార్టీ నుంచి రిజైన్ చేశారు. ఇక, మాజీ మంత్రులు రోజా, తానేటి వనిత వంటి వారు అప్పుడప్పుడే మీడియా ముందుకు వస్తున్నారు. మిగిలిన వారిలో మేకతోటి సుచరిత సహా.. పలువురు సైలెంట్ అయిపోయారు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా వైసీపీకి బలమైన గళం అన్నట్టుగా వరుదు కళ్యాణి కనిపిస్తున్నారు.నిన్న మొన్నటి వరకు ఆమె పేరు చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు. ఇంకా చెప్పాలంటే.. వైసీపీలోనే సగం మందికి ఆమె ఎవరో కూడా తెలియదంటే ఆశ్చర్యం వేస్తుంది. కానీ, తాజాగా జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసన మండలిలో ఆమె విజృంభించారు. దీంతో ఒక్కసారిగా మీడియా పతాక శీర్షికల వరకు వరుదు కల్యాణి ఎగబాకారు. మండలిలో బలమైన గళం వినిపించడతోపాటు.. ప్రభుత్వాన్ని పదే పదే ప్రశ్నించారు. ముఖ్యంగా గవర్నర్ ప్రసంగంలోని లోపాలను ఆమె ప్రశ్నించడంతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడినట్టయింది.ఉద్యోగాల కల్పనపై గవర్నర్ చేసిన ప్రసంగంలోని లోపాలను వాస్తవానికి సీనియర్ నాయకుడు.. బొత్స సత్యనారాయణ ప్రస్తావించాలని అనుకున్నారు. కానీ, ఆయన ఎఫెక్టివ్‌గా ప్రశ్నించలేక పోయారు. దీంతో మైకు అందుకున్న వరుదు కల్యాణి.. సూటిగా ప్రశ్నించారు. అదేవిధంగా తెలుగు-ఇంగ్లీషు మీడియంపైన చర్చ వచ్చినప్పుడు.. మంత్రి నారా లోకేష్‌కు గట్టిగా బదులిచ్చారు. ఇక్కడ రాజకీయాలతో పనిలేకుండా.. ఒక సభ్యురాలిగా ఆమె చూపిన దూకుడు.. సంధించిన ప్రశ్నలు వంటివాటిని పరిగణనలోకి తీసుకుంటే.. వైసీపీకి బలమైన నాయకురాలు లభించినట్టు అయింది.

వరుదు కల్యాణికి నెటిజన్ల నుంచి బలమైన సపోర్టు తొలిసారి లభించడం ఇక్కడ విశేషం. నమస్తే మేడం మండలిలో మీరు మాట్లాడిన మాటలు మీరు చూపిన చొరవ మీరు చూపిన ధైర్య సాహసాలు,

మొత్తం వైయస్సార్సీపి క్యాడర్ కు మంచి బూస్ట్ ఇచ్చింది. ఈరోజు నుంచి మేము మనస్ఫూర్తిగా మీ ఫ్యాన్ గా మారిపోయాను, అని నెటిజన్లు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేవలం నెటిజన్ల నుంచే కాదు.. సభలో కూటమి సభ్యుల నుంచి కూడా వరుదు కల్యాణికి రాజకీయాలకు అతీతంగా గుర్తింపు లభించడం విశేషం. కూటమి పార్టీల్లోనూ వరుదుపై చర్చ సాగింది.

# 'తల్లికి వందనం' అమల్లో బిగ్ అప్డేట్ రైతులకు రూ 20 వేలు

**అమరావతి:**కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయి ప్రవేశ పెట్టేందుకు సమాయత్తం అయింది. 2025-26 వార్షిక బడ్జెట్ రేపు (శుక్ర వారం) ప్రజల ముందుకు రానుంది. బడ్జెట్ లోసంక్షేమం - అభివృద్ధి కి ప్రాధా న్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఇక, సూపర్ సిక్స్ పథకాలకు ఈ బడ్జెట్ లో కేటాయింపులు చేయనున్నారు. ప్రధానంగా తల్లికి వందనం.. అన్నదాత సుఖీభవ పథకాలకు ఈ బడ్జెట్ లో నిధులు కేటాయిస్తున్నట్లు సమాచారం. అధికారులు ప్రతిపాదించిన లెక్కల ఆధా రంగా కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.

రూ 3.25 లక్షల కోట్లతో..!ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను రేపు అసెంబ్లీలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతి పాదించనున్నారు. మండలిలో మంత్రి కొల్లు రవీంద్ర ప్రవేశ పెడతారు. అదే విధంగా వ్యవసాయ బడ్జెట్ ను అసెంబ్లీలో అచ్చెన్నాయుడు.. మండలిలో నారాయణ ప్రవేశ పెట్టనున్నారు. దాదాపుగా 3.25 లక్షల కోట్ల అంచనాలతో బడ్జెట్ ప్రతిపాదనలు ఉండే అవకాశం కనిపిస్తోంది. రేపు ఉదయం 9 గంటలకు ముందుగా ఏపీ మంత్రివర్గం భేటీ కానుంది. బడ్జెట్ ప్రతిపాదనలకు ఆమోదం తెలిపే అవకా శం ఉంది. సుమారు 50 వేల కోట్ల అంచనాతో తో వ్యవసాయ బడ్జెట్ ఉంటుందని భావిస్తు రు. ఈ బడ్జెట్ లో కేంద్ర ప్రాయోజిత పథకాలతో పాటుగా అమరావతికి నిధుల కేటాయింపు కీలకంగా మారుతోంది.ఇక, సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతీ తల్లికి ఏడాదికి రూ 15 వేలు ఇవ్వాల్సి ఉంది. ఈ పథకం అమలు కోసం తాజా లెక్కల మేరకు 69.16 లక్షల మంది అర్హు లుగా గుర్తించారు. ఒక్కో బిడ్డ కోసం తల్లుల ఖాతాల్లో ఏడాదికి రూ.15వేలు చొప్పున ఆర్థిక సాయం ఇవ్వాల్సి ఉంది. ఇందుకు సుమారు రూ.10,300కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు. మే నెలలో ఈ పథకం అమలు చేస్తామని ఇప్పటికే సీఎం చంద్రబాబు నిర్ణయించారు. అదే విధంగా అన్నదాత సుఖీభవ పథకం పైన ప్రకటన చేసారు. ఈ పథకం ద్వారా ప్రతీ రైతుకు ఏటా ఇస్తామని చెప్పిన హామీ మేరకు రూ 20 వేలు ఇవ్వాల్సి ఉంది.రైతుల కోసంఅన్నదాత సుఖీభవ పథకం కోసం రాష్ట్రంలో అర్హత ఉన్న రైతుల సంఖ్య 53.58 లక్షలుగా అధి కారులు తేల్చారు. ఒక్కో రైతుకు రూ 20 వేలు చొప్పున చెల్లించేందుకు కావాల్సిన మొత్తం రూ 10,717 కోట్లు అవసరమని లెక్క వేసారు. పీఎం కిసాన్ కింద కేంద్రం ఇచ్చే ఆరు వేలు మినహా యించటం ద్వారా ఒక్కో రైతుకు ఏడాదికి రూ 14 వేలు చొప్పున చెల్లించనున్నారు. ఇందు కోసం కావాల్సిన మొత్తం 7,502 కోట్లుగా తేల్చారు. ఈ మొత్తాన్ని మూడు విడతల్లో చెల్లించేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్దం చేసింది. ఇక, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకొని ప్రభు త్వం బడ్జెట్ శాఖల వారీగా కేటాయింపులు చేయనుంది.



# వీకెండ్లో హైదరాబాద్ టూ కాకినాడ నర్సాపూర్ వెళ్తున్నారా ? ఇది మీకోసమే..!




**హైదరాబాద్:**హైదరాబాద్ నుంచి ఏపీలోని కాకినాడ, నరసాపురానికి వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా వారాంతంలో ప్రయాణాలు చేసే వారికి ఇది ఉపయోగపడనుంది. హైదరా బాద్ నుంచి వీకెండ్ లో ఏపీలో సొంతూళ్లకువెళ్లే సాఫ్ట్ వేర్, ఇతర ఉద్యోగులు, సాధారణ ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే నాలుగు ప్రత్యేక రైళ్లను వివిధ తేదీల్లో నడపనుంది. వీటి వివరాలను అధికారులు ప్రకటించారు.చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్, కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి, అలాగే చర్లపల్లి నుంచి నరసాపూర్, నరసాపూర్ నుంచి చర్లపల్లి మధ్య ఈ ప్రత్యేక రైళ్లు మార్చి నెలలో వారాంతపు రోజుల్లో రాకపోకలు సాగించబోతున్నాయి. ఇందులో 07031 నంబర్ ట్రైన్ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 7.20కి బయలుదేరి మరుసటి రోజు తెల్లవారుజామున 4.30కి కాకినాడ టౌన్ కు చేరుకోనుంది.అలాగే 07032 రైలు మార్చి 2,9, 16,23, 31 తేదీల్లో కాకినాడలో సాయంత్రం 6.55కు బయలుదేరే రైళ్లు ఆ మరుసటి రోజు ఉదయం 6.50కి చర్లపల్లి స్టేషన్ కు చేరుకుంటాయి. 07233 నంబర్ రైలు చర్లపల్లిలో ఈ నెల 28, మార్చి 7, 13, 21, 28 తేదీల్లోరాత్రి 8.15కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.50కి నరసాపూర్ చేరుకుంటుంది. అలాగే 07234 రైలు నరసాపూర్ లో మార్చి 2, 9,16,23,31 తేదీల్లో రాత్రి 8 గంటలకు బయలుదేరే రైళ్లు మరుసటి రోజు ఉదయం 6 గంటలకు చర్లపల్లికి చేరుకుంటాయి.చర్లపల్లి-కాకినాడ మధ్య ప్రత్యేక రైలుకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో రెండు వైపులా ఆగేలా స్టాప్ ఇచ్చారు. అలాగే చర్లపల్లి-నరసాపూర్ మధ్య రాకపోకలు సాగించే రైళ్లకు నల్గొండ, మిర్యాలగూడ, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట స్టేషన్లలో రెండు వైపులా స్టాప్ లు ఇచ్చారు. అలాగే ఈ ప్రత్యేక రైళ్లలో స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉంటాయి.

# శ్రీవారి భక్తులకు టీటీడీ అరుదైన అవకాశం..

**అమరావతి :**అమరావతి కేంద్రంగా టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో మార్చి 14న శ్రీనివాస కల్యాణం నిర్వహించనున్నట్లు ఈవో శ్యామలరావు వెల్లడించారు. అమరావతి పరిధిలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీవేంకటేశ్వర ఆలయం ప్రాంగణంలో వైభవంగా శ్రీనివాస కళ్యాణా న్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉండటంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. టీటీడీ మార్చి నెలలో తిరుమల నిర్వహించే విశేష పర్వదినాల వివరాలను ప్రకటించింది.

అమరావతి కేంద్రంగాఏపీ రాజధాని అమరావతిలో టీటీడీ శ్రీనివాస కల్యాణం నిర్వహణకు నిర్ణయించింది. మార్చి 14న వెంకటపాలెం లో ఉన్న టీటీడీ శ్రీవేంకటేశ్వర ఆలయంలో ఈ కల్యాణం కు ముహూర్తంగా నిర్ణయం తీసుకున్నారు. శ్రీనివాస కల్యాణం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చా రు.రెండు వారాలు గడువు ఉండడంతో టిటిడి అధికారులు క్షేత్రస్థాయిలో శాఖల వారీగా పనులు పూర్తి చేయాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కల్యాణం తిలకించేందుకు సీఎం చంద్రబాబుతో సహా మంత్రులు.. ప్రజా ప్రతినిధులు.. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉండటంతో తగిన ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు."తిరుపతి తొక్కిసలాట వెనుక - వారే కారణం, వాట్ నెక్స్ట్..!!"ప్రత్యేక ఏర్పాట్లువెంకటపాలెం ఆలయం వద్ద అవసరమైన భద్రత, భక్తులకు క్యూలైన్లు, కల్యాణం రోజున భక్తులు వీక్షించేందుకు వీలుగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అమరావతి పరిసర ప్రాంతాలలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు వీలుగా సంబంధిత జిల్లా అధికారులతో సమన్వ యం చేసుకోవాలని టీటీడీ ఉన్నతాధికారులు సూచించారు. కళా బృందాలు, ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణ చేయాలని నిర్ణయించారు. అదే విధంగా హాజరయ్యే భక్తుల కోసం అన్న ప్రసాదాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఇక..మార్చి నెలలో శ్రీవారి ఆలయంలో విశేష ఉత్సవాల వివరాలను టీటీడీ ప్రకటించింది.మే నెలలో ఉత్సవాలు?మార్చి 7న తిరుక్కచ్చినంబి శాత్తుమొర, ?

9న తిరుశేఖరాళ్వార్ వర్ష తిరు నక్షత్రం, తిరుమల శ్రీవారి తెప్పోత్సవాలు ప్రారంభించనున్నారు. ?10న మతత్రయ ఏకాదశి, ?13న తిరుమల శ్రీవారి తెప్పోత్సవాల సమాప్తి, ?14న కుమారధారతీర్థ ముక్కోటి నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

?25న సర్వ ఏకాదశి.. ?26న అన్నమాచార్య వర్ధంతి నిర్వహించాలని నిర్ణయించారు. అదే విధంగా ?28న మాస శివరాత్రి, ?29న సర్వ అమావాస్య నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక..?30న శ్రీ విశ్వావ సునామ సంవత్సర ఉగాది, శ్రీవారి ఆలయంలో ఉగాది ఆస్థానం నిర్వహించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9teluguddaily

# సచివాలయాల సిబ్బందికి కొత్త విధులు తేలిన లెక్కలు

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సచివాలయ సిబ్బంది క్రమబద్ధీకరణ దిశగా కసరత్తు చేసింది. గ్రామ, వార్డు సచివాల యాల్లో గుర్తించిన మిగులు సిబ్బంది లెక్కలను అధికారికంగా తేల్చారు. ఇప్పుడు వారి సేవల విని యోగం పైన తాజాగా నిర్ణయం తీసుకున్నారు. మిగులు సిబ్బందిని ప్రభుత్వ శాఖలకు కేటాయింపు పైన తొలుత ప్రతిపాదనలు వచ్చాయి. కాగా, ఇప్పుడు ప్రభుత్వం వీరికి కొత్త బాధ్యతలు అప్పగించే లా నిర్ణయం తీసుకుంది.క్రమబద్ధీకరణజివైసీపీ హయాంలో ఏర్పాటైన గ్రామ, వార్డు సచివాలయాల సేవల పైన కూటమి ప్రభుత్వం ఫోకస్ చేసింది. వాలంటీర్ల వ్యవస్థ అందుబాటులో లేకపోవటంతో సచివాలయ సిబ్బందితోనే ప్రతీ నెలా పెన్షన్లను పంపిణీ చేయిస్తోంది. ఇతర విధులను అప్పగిస్తోంది. ఇక, సచివాలయాల క్రమబద్ధీకరణ లో భాగంగా ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ముందుగా సిబ్బంది సర్దుబాటు పైన అధికారులు జిల్లాల వారీగా వివరాలు సేకరించారు. సచివాలయాల్లో మిగులు సిబ్బంది గుర్తించారు. వీరిని క్షేతస్థాయిలో యాస్పిరేషనల్ ఫంక్షనరీస్ గా వినియోగించుకోవాల ని భావిస్తోంది. ఈ మేరకు కొత్త ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా 15,498 మందిని



మిగులు ఉద్యోగులు ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు తేల్చింది."చంద్రబాబు మరో ఎన్నికల హామీ అమలు – యువత కు కొత్తగా.!!"లెక్కల పై స్పష్టతగ్రామ సచివాలయాల్లో 12,126 మంది, వార్డు సచివాలయాల్లో 3,372మంది మిగులు ఉద్యోగులు ఉన్నట్లు గుర్తించారు. గ్రామ సచివాలయాల్లో మిగులు ఉద్యోగుల్లో అత్యధికంగా సర్వేయర్లు (గ్రేడ్– 3) 4,722మంది, గ్రామ మహిళా పోలీసులు 2,107 మంది, విఆర్ఓలు 2,899 మంది వార్డు ప్లానింగ్, రెగ్యులరేషన్ కార్యదర్శులు 1,336మంది ఉన్నారు. వార్డు సచివాలయాల్లో అత్యధికంగా వార్డు రెవెన్యూ కార్యదర్శులు 1,006మంది, వార్డు, ప్లానింగ్ రెగ్యులేషన్ కార్య దర్శులు 1,336 మంది మిగులు సిబ్బంది ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఇక, వీరిలో అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న స్వర్ణాంధ్ర విజన్ –2047 కోసం విధుల్లో వినియోగించుకు నేలా వారికి కొత్త బాధ్యతలు అప్పగించాలని ప్రభుత్వం భావిస్తోంది.కొత్త బాధ్య తలుక్షేత్రస్థాయిలో విజన్ లక్ష్యాల అమలు తీరును పర్యవేక్షించడం,

అందుకు అవసరమైన సూచన లు చేయడం వంటి విధుల ను అప్పగించనుంది. ప్రభుత్వ ఆదేశాలు మారుమూల గ్రా మాల్లో సైతం అమలయ్యేలా మార్గదర్శకా లు సిద్ధం చేస్తున్నారు. మార్చి నెలాఖరు నుంచి వీరికి ఈ బాధ్యతలు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. మిగులు ఉద్యోగులుగా గుర్తించిన వారి విద్యార్హతల ఆధారంగా విధులు కేటాయించేలా ప్రణాళికా శాఖ సమాచారం సేకరిస్తోంది. ప్రభు త్వం ఈ కొత్త బాధ్యతల అప్పగింత పైన తుది కసరత్తు తరువాత అధికారికంగా నిర్ణయం వెల్లడించనుంది.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీలో 100శాతం పోలింగ్



**సిరికొండ, ఫిబ్రవరి 27 :** సిరికొండ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 100శాతం ఉపాధ్యాయులు ఓటింగ్ లో పాల్గొని రికార్డ్ సృష్టించారు. మండలంలో మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 25మంది ఓటర్లు ఉండగా, 25 మంది ఓటింగ్ లో పాల్గొని రికార్డు నమోదు చేశారు.అలాగే మండలంలో 715మంది పట్టభద్రుల ఓట్లు ఉన్నా యి. ఇందులో 556 ఓటింగ్ లో పాల్గొనగా, 77శాతం ఓట్లు పోలయ్యాయి. తమ పార్టీ అభ్యర్థికి 150ఓట్ల అధిక్యం లభిస్తుందని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేయగా, బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. తమ పార్టీ అభ్యర్థికి 400ఓట్లు లభిస్తాయనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## ఆటంకాలున్నా శరవేగంగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

**అమ్రాబాద్ / అచ్చంపేట,** : శ్రీశైలం ఎడమ బ్రాంచ్ కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో రెస్క్యూ టీమ్ సభ్యులు సహాయక చర్యలు ముమ్మరం చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ఆచూకీ కోసం పది ఏజెన్సీల రెస్క్యూ బృందాలు ఆరు రోజులుగా సహాయక చర్యలు చేపట్టిన విషయం తెలిసింది. ఆరోరోజుకు చేరిన వారి ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబ సభ్యుల్లో మరింత ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదం జరిగి ఆరు రోజులు గడుస్తుండటంతో కార్మికులు ప్రాణాలతో ఉన్నారా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు ప్రధాన ఆటంకంగా ఉన్నా మూడు అవంతరాలను అధిగమించడానికి బుధవారం ప్రణాళిక చేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ముందుకు పోతున్నారు. మరో 36 గంటల్లో కార్మికుల ఆచూకీ గుర్తించడం చేపట్టిన ఆపరేషన్ కూడా సత్ఫలితాలు ఇస్తున్నట్లు కనిపిస్తోంది. ప్రమాదం జరిగే ప్రదేశానికి రెస్క్యూ టీమ్ చేరినట్లు సమాచారం.టన్నెల్ లోని ప్రమాద ప్రదేశంలో 15 ఫీట్ల ఎత్తు 200 మీటర్ల మేర బురద పేరుకుపోయిందని, ఇదే సహాయక కార్యక్రమాలకు అవంతరాలని, అలాగే సహాయక చర్యలు ముందుకు సాగకపోవడానికి ఇదే కారణమని రెస్క్యూ సిబ్బంది గుర్తించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తొలగించడం, ద్వారా డీబీఎం ముందుభాగం చెరుకోనున్నట్లు ప్రణాళిక చేశారు. ఈ ప్రణాళిక మేరకు జియాలజీ నిపుణులను రప్పించి వారి సూచనలతో బురద, నీటి ని తొలగిస్తున్నారు. ఉదయం జియాలజీ నిపుణులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, సింగరేణి, జేపీ కంపెనీకి చెందిన 57 మంది బృందం లోకో రైలులో లోపలకు వెళ్లారు. అయితే అందులో ఐదు పెద్దపెద్ద బకెట్లతో బురదను లోకో ట్రైన్‌లో బయటకు తీసుకువచ్చారు. ఈ ప్రక్రియ కొనసాగుతోంది.టీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వే సాయంటీబీఎం కటింగ్ కోసం సౌత్ సెంటర్ రైల్వేలో పనిచేస్తున్న నిపుణుల



సాయం తీసుకున్నారు. సికింద్రాబాద్ నుంచి ఐదుగురు బృందం సభ్యులు ఇక్కడకు చేరుకున్నారు. వారితో పాటు సామాగ్రిని కూడా లోకో ట్రైన్‌లో లోపలకు పంపించారు. ఇప్పటి వరకు ఉన్న పది ఏజెన్సీలతోపాటు సహాయక చర్యల్లో రైల్వే శాఖ నిపుణులు కూడా పాల్గొన్నారు.

లోకో ట్రైన్‌లో ఆహారంరెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొన్న 57 మంది నిపుణులకు ఆహారం, తాగునీరు, ఇతర ఆహార పదార్థాలు లోకో ట్రైన్‌లో లోపలకు పంపించారు. ఇంకా వారికి అవసరమైన మెటీరియల్స్ లోపలకు పంపిస్తున్నారు. లోపల నుంచి వచ్చిన బురద బకెట్ల ఖాళీ చేసి అదే ట్రైన్‌లో పంపించారు. నిరంతరం ఆపరేషన్ చేయడానికి అవసరమైన వాటిని లోపలకు అందిస్తున్నారు. అలాగే నిరంతరం ఆక్సిజన్ ఉండేలా ఏర్పాటు చేశారు. బయట ఉన్న జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్, విపత్తుల నిర్వాహణ ఛీఫ్ సెక్రటరీ అరవింద్, ఇరిగేషన్ సెక్రటరీ శివరాజ్ పాటిల్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు.వారి ప్రాణాలపై ఆశలు వదులుకున్నట్లేనా?ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఆరు రోజులు అయింది. మంగళవారం, బుధవారం రెండు సార్లు రెస్క్యూ కోసం టన్నెల్ చివరి వరకు వెళ్లిన సిబ్బంది.. మాటల ప్రకారం.. టన్నెల్ లో ప్రమాదం జరిగిన చోట.. భారీగా బురద, మట్టి దిబ్బలు తప్ప ఏమీ కనిపించలేదని.. అన్నారు. అక్కడ భయానక పరిస్థితులు ఉన్నాయని, అందుకే సహాయక చర్యలు కూడా ముందుకు వెళ్లలేకపోయామని చెబతున్న మాటలు ప్రకారం వారి ప్రాణాలపై ఆశలు వదులుకున్నట్లే అని సంకేతాలు ఇచ్చినట్లు అయింది. టీబీఎంలో ఆ ఎనిమిది మంది ప్రాణాలతో ఉన్నప్పుడు కటింగ్ చేస్తే వారి ప్రాణాలకు ముప్పు వస్తుందని మొదట రెస్క్యూ టీమ్ భావించారు. ఇప్పుడు కటింగ్‌కు సిద్ధపడ్డారంటే వారు ప్రాణాలతో లేరన్న నిర్ధారణకు వచ్చి ఉంటారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అలాగే ఆక్సిజన్ అందకపోవడంతో పలుమార్లు రెస్క్యూ టీమ్ ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అలాగే క్లిష్టపరిస్థితులలో వారు ప్రాణాలతో ఉండగలరా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# ఈ బ్లడ్ బాత్ ఇంకెన్నాళ్లు?



**ఢిల్లీ :**ట్రెంట్ అనే ఒక షేరు ఉంది. అదేనండి మీరు ఏ మాల్ కు వెళ్లినా.. జుడియో.. వెస్ట్ సైడ్ అంటూ భారీ షోరూంలు కనిపిస్తాయే.. టాటా గ్రూపులోని ఈ షేరు విలువ గత ఏడాది అక్టోబరు 10న అక్షరాల రూ.8028. మరి ఇప్పుడు ఎంతో తెలుసా? గుండె కాస్త గట్టిగా పట్టుకోండి. ఈ రోజు ఆ షేరు ఒక్క దాని విలువ రూ.4827. అంటే దగ్గర దగ్గర ఒక్కో షేరుకు జరిగిన నష్టం రూ.3200లకు పైనే. ఇదో ఉదాహరణ మాత్రమే. స్టాక్ మార్కెట్ ఎంత దారుణమైన నష్టాల్లో నమోదు అవుతుందన్న దానికి ఇదో చిన్న ఉదాహరణ మాత్రమే.ఒక్క షేరు పేరు చెప్పి భయపెడతారా? అంటారా? ఆ మాట చెక్ చేద్దాం. అదానీ షేర్లను వదిలేద్దాం. షేర్ మార్కెట్లో అద్భుతంగా దూసుకెళ్లటం.. అలా అని అంతే దారుణంగా పడని ఒక షేరు ఉంది. ఈ ఉదాహరణ ఎందుకంటే.. ఈ సంస్థ పేరు చెబితే అందరికి ఇట్టే అర్థమవుతుంది కాబట్టి. ఆ షేరు ఐటీసీ. ఈ సంస్థకు సిగిరెట్లు మొదలుకొని ఆటా పిండి వరకు.. హొటల్స్ మొదలుకొని.. బిస్కెట్ల వరకు ఈ కంపెనీ లేని రంగమే లేదన్నట్లుగా ఉంటుంది. గత ఏడాది సెప్టెంబరు 27న ఈ షేరు ఒక్కొక్కటి రూ.494. అలాంటి షేరు ఈ రోజు ధర ఎంతో తెలుసా రూ.400. అంటే.. దగ్గర దగ్గర 25 శాతం వరకు నష్టపోయినట్లు.ఇలా ఎన్నో షేర్లు.. వాటి నష్టాల మోత చూస్తే దిమ్మ తిరిగిపోతోంది. దీంతో.. ఎందులో పెట్టుబడి పెట్టాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్న పరిస్థితి. ఇక.. మదింపు చేసిన వారు తమ ఫోర్టుఫోలియోలు చూసుకొని తీవ్ర ఒత్తిడికి గురి అవుతున్నారు. రోజు రోజుకు పడిపోతున్న సూచీతో ఇన్వెస్టర్ల కళ్లల్లో రక్తం కారుతోంది. స్టాక్ మార్కెట్ ఎప్పుడు లాభాల్లోనే ఉండదు కదా? నష్టాలు మామూలే కదా? అన్న మాట చెప్పొచ్చు. ఈ స్థాయిలో నష్టాలు ఇటీవల కాలంలో చూడలేదనే చెప్పాలి. మరో కీలక అంశం ఏమంటే.. ఈ నష్టాల బాట ఇంకెంత కాలం నడుస్తుందన్న దానిపై ఎవరూ స్పష్టత ఇవ్వకపోవటం కూడా కనిపిస్తోంది. ట్రేడింగ్ జరిగే రెండు సూచీల్లో ఒకటైన నిఫ్టీని చూస్తే.. నష్టాల పతనం ఎంత భారీగా ఉందో ఇట్టే అర్థమవుతుంది.గడిచిన ఐదు నెలల్లో నిఫ్టీ సూచీ నష్టపోయింది ఏకంగా 13 శాతం. 1990లో ప్రారంభమైన నిఫ్టీ గడిచిన 35 ఏళ్లలో వరుసగా ఐదు నెలలు అంతకంటే ఎక్కువగా నష్టాల్లో కొనసాగిన సందర్భాల్లో ఇది మూడోదిగా చెప్పాలి. 1994 సెప్టెంబరు, 1996 నవంబరులోనూ ఇలాంటి పరిస్థితే. మళ్లీ ఇన్నాళ్లకు ఇప్పుడు అలాంటి పతనాన్ని చూస్తున్న పరిస్థితి. నిఫ్టీ తాజా నష్టాలు 2024 అక్టోబరు నుంచి మొదలయ్యాయి. 2024 సెప్టెంబరు చివర్లో 25,811 పాయింట్ల వద్ద ఉన్న సూచీ ఇప్పటివరకు 12.6 శాతం నష్టపోయి 22,548 పాయింట్లకు దిగి వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే ఇప్పటివరకు 4 శాతం పతనమైంది.నిఫ్టీ సూచీలోని ప్రతి ఐదింటిలో ఒక కంపెనీ షేరు గడిచిన ఐదు నెలల్లో 28 శాతానికి పైగా నష్టపోయింది. కొన్ని షేర్లు అయితే ఏకంగా 33 శాతం వరకు నష్టపోయినవి ఉన్నాయి. గడిచిన ఐదు నెలల్లో లాభాల్లో నమోదైన షేర్లు (6 నుంచి 9 శాతం) ఏమైనా ఉన్నాయి అంటే అవి.. విప్రో.. బజాజ్ ఫైనాన్స్.. కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లతో పాటు మరికొన్ని ఉన్నాయి. ఇదంతా బాగానే ఉంది ఈ బ్లడ్ బాత్ ఆగేది ఎప్పుడు? ఈ నష్టాలు రివకరీ కావటానికి ఎంతకాలం పడుతుంది? లాభాల బాట పట్టేది ఎప్పుడూ అన్నది ప్రశ్నలుగా మారాయి .దీనికి సమాధానాలు వెతికితే.. కార్పొరేట్ సంస్థల లాభదాయకత మెరుగుపడటం.. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు స్థిమితపడటం.. దేశీయంగా సంస్కరణలు కంటిన్యూ అయితే మార్కెట్లు మళ్లీ రాణించే వీలుంది. దీంతో పాటు విదేశీ పెట్టుబడుల తరలిపోవటానికి చెక్ పడటం లాంటివి కూడా సూచీలు పుంజుకోవటానికి అవకాశం ఉంటుంది. మొత్తంగా ఈ పరిస్థి తుల్లో కాస్తంత మార్పులు రావాలంటే మరో ఐదారు నెలలు పడు తుందన్న మాట మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు చెప్పి న విష యాలు అన్నీ కూడా అవగాహన కోసమే తప్పించి.. మార్కెట్ లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రోత్సహించే ఉద్దేశం లేదన్న విష యాన్ని మర్చిపోకూడదు. మీరు పెట్టే పెట్టుబడులు.. ట్రేడింగ్ కు ఈ ఆర్టికల్ ఏ మాత్రం మర్చిపోకూడదు.

# అరుదైన ప్రయోగం...
## చంద్రుడిపైకి 'ప్రైవేట్' డ్రోన్!

**అమెరికా:**మానవ సహిత జాబిల్లి యాత్ర చేపట్టేందుకు మరోసారి నాసా సిద్ధమైంది. అంతకంటే ముందు చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ కు వరుసగా ప్రయోగాలు చేస్తోంది. ఈ సమయంలో.. తాజాగా చంద్రుడి దక్షిణ ధ్రువం వద్ద దిగేలా ఓ ప్రైవేటు కంపెనీ అభివృద్ధి చేసిన లూనార్ ల్యాండర్ ను ప్రయోగించింది. మార్చి 6న చంద్రుడిపై దిగేలా దీన్ని రూపొందించారు.అవును... అంతరిక్ష రేసులో ప్రైవేటు భాగస్వామ్యాన్ని మరింత విస్తృతం చేసేందుకు అమెరికా కీలక చర్యలు చేపడుతోంది. ఈ సందర్భంగా ఇంట్యూటివ్ మెషిన్స్ సంస్థ అభివృద్ధి చేసిన అథీనా ల్యాండర్ ను స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ లో పంపించింది. నాసా కెన్నడీ స్పేస్ సెంటర్ నుంచి ఈ రాకెట్ తాజాగా దూసుకెళ్లింది.పదిహేను అడుగుల ఎత్తైన ఈ అథీనా ల్యాండర్.. దక్షిణ ధృవానికి 100 మైళ్ల దూరంలో ల్యాండ్ అయ్యేలా లక్ష్యాన్ని నిర్దేశించించారు. ఈ ప్రాంతం జెట్ బ్లాక్ బిలానికి సుమారు 400 మీటర్ల దూరంలోనే ఉంటుందని చెబుతున్నారు. కాగా... చంద్రుడి ఉపరితలంపై సూర్యకిరణాలు ఎన్నడూ పడని ప్రాంతాన్ని జెట్ బ్లాక్ బిలంగా అభివర్ణిస్తారనే సంగతి తెలిసిందే.
ఈ బిలం పైకి "గ్రేస్" అనే డ్రోన్ ను పంపించడమే ఈ అథీనా ల్యాండర్ మిషన్ లక్ష్యమని చెబుతున్నారు. కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ఎక్స్ పర్ట్ గ్రేస్ హొపర్ గుర్తుగా ఈ డ్రోన్ కు "గ్రేస్" అనే పేరు పెట్టారు. మూడు అడుగులు మాత్రమే ఉండే ఈ డ్రోన్.. చంద్రుడి ఉపరితలంపై మూడు కీలక పరీక్షలు నిర్వహించనుందని అంటున్నారు.ఈ సమయంలో చంద్రునిపై డ్రిల్, ఇతర ప్రయోగాలు చేయడ్డానికి నాసా.. ఇంట్యూటివ్ మెషీన్స్ కు 62 మిలియన్ డాలర్లు చెల్లిస్తోంది. ఆ కంపెనీ.. ల్యాండర్ లోని స్థలాన్ని ఇతరులకు విక్రయించింది. ఇది ఫాల్కన్ రాకెట్ ను రైడ్ షేరింగ్ కు కూడా తెరిచింది.ఇక ఈ డ్రోన్ లో హైడ్రోజన్ ఫ్యూయెల్డ్ థ్రస్టర్లను ఉపయోగించడంతో అది



ఎగురుతుంది. ఈ సమయంలో నావిగేషన్ కోసం కెమెరా, లేజర్లను ఏర్పాటు చేశారు. ఇది ఎగురుతుండగా.. దీనిలోని పరికరాలు చంద్రుడి ఉపరితలాన్ని అన్వేషిస్తాయి.

# డీలిమిటేషన్ గొడవ.. అభయమిచ్చిన అమిత్ షా!

**తమిళనాడు:**ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో డీలిమిటేషన్ పై చర్చ నడుస్తోంది. అసలు డీలిమిటేషన్ అంటే ఏంటి..రాజకీయ నాయకులు ఒకరిపై ఒకరు ఎందుకు దుమ్మెత్తి పోసుకుంటున్నారు అని సగటు పౌరుడు బుర్ర పట్టుకుంటున్నాడు. తమిళనాడులో వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి. అలాగే వచ్చే ఏడాదే లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోంది..ఈ నేపథ్యంలో తమిళనాడు సహ దక్షిణాది రాష్ట్రాలు, బీజేపీ నేతలు డీలిమిటేషన్ పై వాదోపవాదాలు చేస్తున్నారు.ఇంతకీ డీలిమిటేషన్ ప్రక్రియ అంటే ఏంటో తెలుసుకుందాం.. దేశంలో, రాష్ట్రంలో చట్టసభ నియోజకవర్గాల సంఖ్య, పరిధులను నిర్ణయించే ప్రక్రియే డీలిమిటేషన్. సులభంగా చెప్పాలంటే ఆయా రాష్ట్రాల్లోని జనాభాకు సరైన ప్రాతినిధ్యం లభించేలా పార్లమెంట్ లో, అసెంబ్లీలో సీట్లుండేలా చూసే ప్రక్రియ. అంటే మారుతుండే జనాభాను బట్టి ఎప్పటికప్పుడు మార్పులు చేసుకునేలా మన రాజ్యాంగం కల్పించిన వెసులుబాటు. అయితే దీన్ని ప్రతి పదేళ్లకొకసారి



జనగణన జరిగిన తర్వాత చేసేవారు. అయితే 1973 ఇలా చేయడాన్ని ఆపేశారు. 1973లో లోక్ సభ సీట్లు 543కు పెరిగాయి. ఆ తర్వాత జనాభా పెరిగినా మళ్లీ డీలిమిటేషన్ లో భాగంగా సీట్లు పెంచలేదు. కారణం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 25 ఏండ్ల పాటు డీలిమిటేషన్ ప్రక్రియను నిలిపివేశారు. జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించేలా రాష్ట్రాలకు వెసులుబాటు ఇవ్వడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. 2001లో మళ్లీ వాజ్ పేయి సర్కార్ మరో 25 ఏండ్లు పొడిగించారు. అంటే 2026వరకు అన్నమాట. కరోనా కారణంగా 2021లో జనగణన జరుగలేదు. డీలిమిటేషన్ గడువు వస్తుండడంతో.. ఇప్పుడు జనగణన, డీలిమిటేషన్ చేయాల్సి ఉంది.అయితే ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల్లో కొత్త భయం మొదలైంది. గత నాలుగు దశాబ్దాలుగా ఈ రాష్ట్రాలు జనాభా నియంత్రణను విజయవంతంగా చేపట్టాయి. దీంతో జనాభా బాగా తగ్గింది. కానీ ఉత్తరాదిలో విపరీతంగా పెరిగింది. దీని వల్ల డీలిమిటేషన్ లో దక్షిణాదిన లోక్ సభ సీట్లు గణనీయంగా తగ్గుతాయి. దీని ద్వారా పార్లమెంట్ లో ప్రాతినిధ్యం తగ్గడం ద్వారా రాజకీయ, ఆర్థిక, సామాజిక హక్కులను దక్షిణాది కోల్పోతుంది..అందుకే దక్షిణాది నేతలు తమ భయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో శివరాత్రి సందర్భంగా తమిళనా డుల "ోని కోయంబత్తూర్ ఈశా కేంద్రంలో కేంద్ర హోంమంత్రి పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.

# ఏపీ నుంచి సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్స్ కి బిగ్ అలర్ట్!



**విశాఖ :**ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్ లు, లాటరీ ప్రోగ్రామ్ లను ప్రోత్సహించే సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ ల సంఖ్య గణనీయంగా పెరిగిన సంగతి తెలిసిందే! వీరి వీరి ఖాతాల్లో వాటిని ప్రమోట్ చేయడంతో పాటు.. ఆయా యాప్ లకు చెందిన ప్రమోషనల్ వీడియోలను కూడా షేర్ చేస్తున్నారు. ఈ సమయంలో ఏపీ పోలీసులు స్ట్రిక్ట్ గా రియాక్ట్ అవుతున్నారు.అవును... బెట్టింగ్ యాప్ లు, లాటరీ ప్రోగ్రామ్ లను ప్రోత్సహించే సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ లపై ఏపీ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు! ఇటీవల విశాఖకు చెందిన యూట్యూబర్, సోషల్ మీడియా ఇన్ ఫ్లుయెన్సర్ వాసుపల్లి నాని అలియాస్ లోకల్ బాయ్ నానీని సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేశాడనే ఆరోపణలపై అతడిని అదుపులోకి తీసుకున్నారు. తాను ఓ ఫ్లాట్ ఫామ్ లో గేమ్స్ ఆడుతూ సంపాదిస్తున్నానని చెప్పుకొచ్చాడు. అయితే నానీ వీడియో చూసి బెట్టింగ్ యాప్స్ తో డబ్బులు పోగొట్టుకున్న ఓ యువకుడు.. అతడిపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.ఇదే సమయంలో.. ఈ వ్యవహారంపై తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కూడా స్పందించారు. నాని తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వీడియోలను తొలగించాలని ఆదేశించారు. దీంతో...

ఈ వ్యవహారంపై సోషల్ మీడియా వేదికగా బలమైన చర్చ మొదలైంది. బెట్టింగ్ సంస్కృతిని అరికట్టడానికి పోలీసుల కృషిపై ప్రశంసలు వచ్చాయి!ఇదే సమయంలో తాజాగా విజయవాడ పోలీసులు కూడా ఒక పబ్లిక్ నోటీసు జారీ చేశారు!
ఇందులో భాగంగా... సోషల్ మీడియాను ప్రభావితం చేసేవారు బెట్టింగ్ ను ప్రోత్సహించకుండా
ఉండాలని హెచ్చరిస్తోంది! ప్రధానంగా ఐపీఎల్ సీజన్ కూడా రానుండటంతో సాధారణ ప్రజలు తీవ్ర ప్రభావితమవుతున్న తరుణంలో.. ఏపీ పోలీసులు ఈ విషయంపై మరింత స్ట్రిక్ట్ గా ఉన్నారని అంటున్నారు.

# రంజాన్ కు ఏర్పాట్లను పూర్తి చేయాలి.జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్




**నారాయణపేట జిల్లా :**పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ఛాంబర్ లో గురువారం అధికారులతో సమావేశమై, రంజాన్, సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్ష జరిపారు. ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా ఎక్కడ కూడా తాగునీరు, పారిశుధ్యం వంటి సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు పురమాయిస్తూ, నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం అంతరాయం లేకుండా చూడాలని, వీధి లైట్ల మరమ్మతులు జరిపించాలన్నారు. బోర్లు, పైప్ లైన్ మరమ్మతులు ఉంటే ముందస్తుగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాలకు నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్థనా సమయాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ డి.ఈ. కి సూచించారు. మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్య సమస్య లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, సమస్యాత్మక ప్రాంతాలలో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. కాగా, వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనర్లను సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ యాక్షన్ ప్లాన్ ప్రకారం ముందుకు పోతామని తెలిపారు. పోలీస్,విద్యుత్ డిఎంహెచ్వో ఆర్డీవో సివిల్ సప్లై మున్సిపల్ కమీషనర్లు తదితర శాఖలు వారు సమిష్టి కృషి చేయాలన్నారు. ఆర్డీవో మాట్లాడుతూ రెవిన్యూ సంబందించిన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. మున్సిపల్ కమీషనర్ లు రంజాన్ పండుగ రోజు శ్యామ్యానాలు తాగునీరు తదితర ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీఎస్పీ లింగయ్య మాట్లాడుతూ రంజాన్ హెూలీ,ఉగాది పండుగలకు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. రంజాన్ పండుగ రోజు ఈద్గాలో దాదాపు పదివేల మంది ప్రార్థనలో హాజరు
అవు తారని ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం,డి. ఎస్. పి. లింగయ్య ఆర్. డి. ఓ. రాంచందర్,మైనారిటీ అధికారి ఎం. ఎ. రషీద్,డిఆర్డిఓ మొఘలాప్ప, విద్యుత్ శాఖ డి. ఈ.
జితేందర్ నాథ్,మున్సిపల్ కమీషనర్లు సంబంధిత అధికారులు అమీరుద్దీన్ అడ్వకేట్ అబ్దుల్ ఖాదర్,రఫీక్ చంద్,మొహమ్మద్ తాకి తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో నిందితునికి 20 సం. జైలుశిక్ష: ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపియస్

**నారాయణపేట జిల్లా :**గురువారం రోజు నారాయణపేట జిల్లా కోర్టులో పోక్సో కేసులో నిందితుడుగా ఉన్న నరేష్ అనే వ్యక్తిపై నేరము నిరూపనైనందున నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ మహమ్మద్ అబ్దుల్ రఫీ నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని మరియు బాధితురాలికి పరిహారంగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వవలసిందిగా తీర్పు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు.దామరగిద్ద మండలానికి చెందిన మైనర్ బాలికను బండగొండ నరేష్ %ం/శీ% మారెప్ప వయసు 26 సం.లు వృత్తి ఆటో డ్రైవర్, దామరగిద్ద మండలం, పిడెంపల్లి గ్రామానికి చెందిన వ్యక్తికి ముందే పెళ్లి అయ్యిందని అయినా ఇంటర్ చదువుతున్న నా పెద్ద కూతురుతో నిన్ను ప్రేమిస్తున్నానని, వెంట పడి వేధిస్తుంటే నా కూతురు నాతో తెలుపగా మా కుటుంబ సభ్యులందరము అతని మా కూతురు జోలికి రావద్దని పలుమార్లు చెప్పి, నా కూతుర్ని నారాయణపేట లోని నా చెల్లెలు దగ్గర ఉంచగా అతను తేది:19.03.2021 రోజు మధ్యాహ్నం సమయంలో నా కూతురికి మాయమాటలు చెప్పి ఎత్తుకెళ్లి ముంబయిలో శారీరకంగా అనుభవించిన నరేష్



పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తేదీ: 30.03.2021 నాడు నారాయణపేట పోలీస్ స్టేషన్లో అప్పటి ఎస్సై చంద్రమోహన్ ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేశారు. అప్పటి సిఐ శ్రీకాంత్ రెడ్డి కేసు ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జీషీట్ నమోదు చేయడం జరిగింది అని ప్రస్తుత సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్ఐ కృష్ణయ్య గౌడ్, కోర్టు పిసి విజయ్ కుమార్, హెూమ్ గార్డ్ మీర్జాబేగ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరము నిరుపనైనందున తేది:27.02.2025 రోజు నారాయణపేట జిల్లా గౌరవ ప్రధాన న్యాయమూర్తి నిందితునిపై నేరము నిరూపన అయినందున అతడికి 20 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతో పాటు 50 వేల రూపాయల జరిమానా మరియు బాధితురాలికి ఐదు లక్షల రూపాయల పరిహారం ఇవ్వవలసిందిగా తీర్పు ఇవ్వడం జరిగిందని ఎస్పీ యోగేష్ గౌతం ఐపీఎస్ తెలిపారు.ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ అధికారులను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో ఎవరైనా మహిళలను, అమ్మాయిలను వేధించిన, హింసించిన చట్ట ప్రకారం శిక్షించబడతారని హెచ్చరించారు.

# మద్దెల ఎస్తేర్ రాణి సేవలు చిరస్మరణీయం

## ఎస్తేర్ రాణి మరణం బాధాకరం ఆమె మృతికి పలువురు నివాళులు





ఆత్మీయ కన్నీటి నివాళి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం కనకయ్య, మాలోత్ రామదాసు నాయక్, ఆచార్య డాక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం :** స్వర్గీయ మద్దెల ఎస్తేర్ రాణి సేవలు చిరస్మరణీయమని పలువురు పేర్కొన్నారు. ప్రముఖ కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు హెూల్డర్ ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సతీమణి మద్దెల ఎస్తేర్ రాణి అనారోగ్యంతో మృతి చెందారు. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ వద్ద గల సారయ్య కాలనీలో ఉన్న గృహంలో ఉంచిన మద్దెల ఎస్తేర్ రాణి పార్థివ దేహాన్ని ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు పలువురు సందర్శించి పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పలువురు మాట్లా డుతూ దివంగత మద్దెల ఎస్తేర్ రాణి ప్రేమ ఆత్మీయత అనురా గాలకు మారు పేరుగా మంచికి మానవత్వానికి మరో పేరుగా నిరంతర సేవ తత్పరతతో ఇటు సామాజిక సేవా రంగంలోనూ అటు ఆత్మీయ రంగంలోనూ ఎన్నో త్యాగాలు చేసి సేవలం దించడం జరిగిందని తెలిపారు. సింగరేణి కాలరీస్ మాజీ హెడ్ నర్స్ సౌదీ అరేబియాలో నర్సింగ్ డైరెక్టర్గా సేవలందించిన మానవతామూర్తి మమతల మాతృమూర్తి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ కు ప్రేమ మూర్తి సహధర్మచారిణి సతీమణి అయిన మద్దెల ఎస్తేరు రాణి ప్రేమ అనురాగాలకు సేవా తత్పరతలకు స్ఫూర్తిదాయకురాలని తెలిపారు. ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎస్తేర్ రాణి ఇద్దరు కూడా సామాజిక సేవా తత్పరు లని ప్రేమతో పెళ్లి బంధాన్ని పెనవేసుకున్న మేడ్ ఫర్ ఈచ్ అదర్ ఆదర్శ జంట అని పేర్కొన్నారు. ప్రేమ పెళ్లి చేసుకున్న వీరిరువురు ప్రేమ అనే పదానికి అసలు సిసలైన నిర్వచనం అని అన్ని వర్గాల మానవ సంపదను అశేషంగా సంపాదించుకున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఒంటరివాడు కాదని ఇకనుండి మనమందరము అతనికి తోడుగా ఉండి అండగా నిలుస్తామని ధైర్యపరిచారు.దైవజనులు బ్రదర్ విజయ్ కుమార్ బ్రదర్ అబ్రహం బ్రదర్ కృపానంద రావు పాస్టర్ శేషగిరిలు దైవ సందేశాన్ని అందించిక్రైస్తవ భక్తి గీతాలను ఆలపించారు.

ట్రేడ్ యూనియన్ నాయకులు రజాక్, సిపిఎం నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, బత్తుల వీరయ్య, బిజెపి రాష్ట్ర నాయకులు రంగా కిరణ్, కళామతల్లి మేటి ప్రముఖులు మారపాక కృష్ణస్వామి, కలవల రామదాసు, బొమ్మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అల్లి శంకర్, సినీనటులు గుప్తా సినీ దర్శకులు సుభాకర్, పోలీసు ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ విజయ్, ప్రముఖ వైద్యులు డాక్టర్ అల్లూరి నాగరాజు, డాక్టర్ వెంపటి శాంతన్ బాబు, డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రవి బాబు, పాత్రికేయ సోదరులు ఇమంది ఉదయ్ కుమార్ కల్లోజి శ్రీనివాస్, రాజేం దర్, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్, రత్నాకర్,దళిత గిరిజన బహుజన సంఘాల



మద్దెల శివకుమార్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష, కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ లయన్ కోనేరు పూర్ణచంద్రరావు, కాటి అశోక్, సుజాత, మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, దైవజనులు బ్రదర్ విజయకుమార్, బ్రదర్ అబ్రహం, బ్రదర్ కృపానందరావు, పాస్టర్ ఎం.శేషగిరి, పాస్టర్ రవి పాల్ పాస్టర్ జాన్ సందీప్, పాస్టర్ మహేష్, పాస్టర్ ఇజ్రాయిల్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జేబీ శౌరి,
ఊకంటి గోపాలరావు, ఆళ్ళ మురళి, అబ్దుల్ రజాక్, అర్జునరావు, అంతోటి పాల్, చింతలపూడి శేఖర్, బిక్కసాని నాగేశ్వరరావు, ఏరియా సింగరేణి జిఎం శాలెం రాజు, సిఎస్ఐ చర్చ్ సెక్రటరీ వినయ్ కుమార్, మండే వీర హనుమంతరావు, పి ఆర్ టి యు నుండి వెంకటేశ్వర్లు, బి.రవి, పుల్లయ్య, నాగరాజేశ్వరరావు, ఎండి షఫీ అహ్మద్, జహంగీర్ షరీఫ్, యుటిఎఫ్ నుండి వెంకటేశ్వర్లు, రాజా, రాంబాబు, రమేష్,
ఎస్ టి యు నుండి లోగానే శ్రీనివాస్, మేకల జ్యోతి రాణి, మంగీలాల్, చందర్,ఏఐటీయూసీ సింగరేణి ట్రేడ్ యూనియన్ నాయకులు వంగ వెంకట్, రమణమూర్తి, ఐ ఎన్ టి యు సి నాయకులు మల్లెల రామనాథం, ఎర్రా కామేష్, గిడ్ల పరంజ్యోతిరావు, కాకెళ్లి సైమన్, పూల రవీందర్ కొప్పరి నవతన్, వరప్రసాద్, గుడివాడ రాము, మందా హనుమంతు, మంద వెంకన్న, గుండా రమేష్, బోడా గణేష్, గుగులోత్ కృష్ణ దేవీలాల్, లాలు, జ్ఞాన, రమేష్ నాయక్, నర్సింగరావు, శ్రీనివాస యాదవ్, వై.శ్రీను, జాస్ బుజ్జి , బండి రమేష్, బండి వెంకన్న, తుమ్మురు రాములు, శాంత కుమారి, లావణ్య, రజిత, మహిళా సంఘాల నాయకురాళ్లు మల్లెల ఉషారాణి, మునీల, బడికల పుష్పలత, కల్పన,పొన్నెకంటికి సంజీవ రాజు, సింగరేణి రిటైర్డ్ జనరల్ మేనేజర్ అందెల ఆనందరావు, జిఎం మేకల కనకయ్య, ఏజీఎం శ్రీకాంత్, సింగరేణి ఏరియా ఎస్సీ లైసెన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, వేము రత్నాకర్జేబీ.మోహన్, బత్తుల వాసు, వీరు, భరత్, సామ్యూల్ విజయరాజ్, కుటుంబ సభ్యులు మద్దెల అభిషేక్, జెరూష, మద్దెల ఆదర్శ్, సంజయ్, సుమన్, కిరణ్ చింటూ, పాల్ సుహాస్, రేవంత్, డాక్టర్ జోసఫ్, సామంతుల శంకర్, నాగరాజు, బేతనియా చర్చి నుండి బ్రదర్స్, సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ఫిబ్రవరి 27, నిర్మల్:-** జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాల ఇంజనీరు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ శాతం వివరాలను కంట్రోల్ రూమ్ నకు అందజేయాలన్నారు. ఓటర్ల కోసం ఏర్పాటుచేసిన త్రాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు నిరంతరం పటిష్ట పోలీసు బందోబస్తు కొనసాగించాలన్నారు. ఇప్పటివరకు నమోదైన పోలింగ్ శాతం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లు అనుమతించకూడదని సూచించారు. వరుసలో నిలబడిన ఓటర్లను, పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని కోరారు.
అనంతరం కడెం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ కు అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు.

## ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి సంబంధించిన ఎన్నికల సరళని పరిశీలించిన

### మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న

**దంతాలపల్లి :**భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి సంబంధించిన ఎన్నికల సరళని పరిశీలిం చేందుకు డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి, నరసింహులపేట, చిన్న గూడూరు, మరిపెడ, కొరవి, డోర్నకల్ పోలింగ్ కేంద్రాలను డోర్నకల్ అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారపు వెంకన్న సందర్శించి ఓటింగ్ సరళని తెలుసు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండ గాని భరత్ కుమార్, దాసరి వీరన్న, ఘనగాని వేణు, గంగాధర్, శ్రీ రామోజీ నాగరాజు, బానోతు గణేష్, మండల కన్వీనర్లు పెండ్లి పద్మాకర్ రెడ్డి, సందీప్, లక్ష్మణ్, మాచర్ల నవీన్, శ్రీనివాస్, పాల్వాయి భాస్కర్, గంగాధర జనార్ధన్, బుక్క శంకర్రావు, లక్ష్మీనారాయణ వ్యాస్ తదితరులు పాల్గొన్నారు.






## కిసాన్ పరివార్ సంస్థ మరిపెడ మండల కోఆర్డినేటర్ ఎడలి వెంకన్న కుమారుడు సాగర్ జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

### కిసాన్ పరివార్ సంస్థ డోర్నకల్ నియోజకవర్గ మండల కోఆర్డినేటర్లు



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా, డోర్నకల్ నియోజకవర్గ%శీ%,మరిపెడ మండల కేంద్రము లో కిసాన్ పరివార్ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకన్న కుమారుడు సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధర్బంగా కిసాన్ పరివార్ డోర్నకల్ నియోజకవర్గ మండల కోఆర్డినేటర్లు వారికి శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని సుఖశాంతులతో ఉండాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.ఈ జన్మదిన వేడుకల్లో మండల కోఆర్డినేటర్లు బానోతు విష్ణు నాయక్,గుగులోతు శివవర్మ నాయక్,వెంటేశ్వర్లు,రవి నాయక్, రామూర్తి నాయక్, వెంకటరత్నం, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్



**తేదీ, ఫిబ్రవరి 27, నిర్మల్:-**జిల్లాలోకేశ్వరం మండల కేంద్రం జెడ్ పి ఎస్ఎస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన 68 వ నంబరు శాసనమండలి ఎన్నికల కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను పరిశీలిం చారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణను పూర్తి చేయాలని అధికారులను ఆదేశి ంచారు. పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఏర్పాటు చేసిన తాగునీరు, అత్యవసర వైద్య శిబిరాన్ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలోకి సెల్ ఫోన్లను అనుమతించవద్దని అధికారులను ఆదేశి ంచారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయి ఎంతవరకు కట్టుదిద్ధమైన భద్రతను కొనసాగించాలన్నారు.

## వల్లపు వీరమ్మ పార్థివదేహాన్ని నివాళ్లు అర్పించిన తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవనీయులు.మందుల సామేలు



**అడ్డగూడూర్ :**దత్తప్పగూడెం గ్రామంలోని వల్లపు వీరమ్మ పార్థివదేహాన్ని కి శ్రద్ధాంజలి ఘటించి, సంతాపాన్ని తెలియజే యడం జరిగింది. వల్లపు వీరమ్మ అకాల మర ణం వారి కుటుంబానికి తీరని బాధను మిగి ల్చిందని, వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని , వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఐడీసీ మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి మోత్కూర్ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు బహుజనఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇటికాల రవీందర్ మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# షాద్ నగర్ డివిజన్ సమీక్షా సమావేశం

**డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి విజయలక్ష్మి**



**షాద్ నగర్ ఫిబ్రవరి:** గురువారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్య అధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు, డీఈఓ లకు ఏఎన్ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అచీవ్మెంట్ గురించి తెలియచేశారు. అనంతరం గర్భవతులను ఎర్లీగా గుర్తించి త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. ప్రతి గర్భవతిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ప్రతి గర్భవతికి ఈడిడి డేటు ( కాన్పు తేదీ ) తెలియజేయాలని సూచించారు. 2సంవత్సరములోని పిల్లల ఒదరికీ వ్యాక్సిన్ లను తప్పకుండా వేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. గ్రామాలలోని 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి బి.పి, షుగర్ పరీక్షలను చేయాలని వైద్యాధికారులకు తెలియజేశారు. బి.పి, షుగర్ పేషెంట్లకు ప్రతినెల మందులను అందజేయాలని ఏఎన్ఎం లకు చెప్పారు. ఈసంజీవిని, ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీఈఓ లకు తెలియజేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు నెలవారీగా రిపోర్టులను వెంటనే జిల్లాకు పంపవాలని తెలియజేశారు. అనంతరం హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు ఏఎన్ఎం లకు వడదెబ్బ గురించి సూచనలు సలహాలు అందించారు. వడదెబ్బ లక్షణాలు1).శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పటికీ చమటలు పట్టకపోవడం 2).అధిక దాహం వేయడం 3). వడదెబ్బకు ఫిట్స్ రావడం లేదా పాక్షిక అపస్మారక స్థితిలోకి వెళ్లడం 4).మగతగా అనిపించడం లేదా తల తిరగడం. నివారణ చర్యలు 1).రోజు 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు తాగాలి. 2).బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా క్యాపు వదలైన లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. 3).వీలైనంతవరకు ప్రత్యక్ష సూర్యరశ్మికి గురికాకుండా కాపాడుకోవాలి. 4).చల్లని నీటితో స్నానం చేయాలి. ప్రథమ చికిత్స 1).వడదెబ్బకి గురైన వ్యక్తిని ప్రత్యక్ష సూర్యరశ్మి నుండి నీడ ఉన్న చల్లని ప్రాంతానికి తరించాలి ).తలను నీటితో తడిపిన గుడ్డతో కప్పాలి 3).మగతగా లేకపోతే నీరు, లేదా ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి. అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ హరికిషన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ నికిత, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు, డీఈవోలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీలో అడ్డగోలుగా వెలస్తున్న

# అక్రమ షెడ్లు

**మేడ్చల్ :** మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కొందరు రేకుల పైకప్పుతో కమర్షియల్ రూపంలో భారీ షెడ్లు నిర్మిస్తున్నారు. ఆ నిర్మాణాలకు స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమ తులు తీసుకోవడం లేదు. చకచకా నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ అవసరాలకు, గోడౌన్లకు ఇతరులకు కిరాయికి ఇచ్చి రూపాయలు లక్షలలో పోగు చేసుకుంటున్నా%ౌ% క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తూతూ మంత్రంగా నిఘా పెట్టడంతో రాత్రికిరాత్రి ఇల్లీగల్ షెడ్లు దర్శనమిస్తున్నాయి.దుండిగల్ మున్సిపాలిటీ కొన్నేళ్లుగా అభివృద్ధిలో దూసుకుపోతుంది. పట్టణం నలువైపులా విస్తరించి ఎన్నో కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. గ్రామా పంచా యతీల నుండి విలీనమైన గ్రామాలతో పాటు మున్సిపాలిటీలోని ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యంతో పాటు వ్యాపార సౌకర్యాలు పెరి గాయి. దీనిని అదునుగా చేసుకొని ముఖ్య కూడళ్లతో పాటు ప్రధాన రోడ్ల వెంట స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అను మతి తీసుకోకుండానే రేకుల పైకప్పులతో పాటు షెట్టర్లు బిగించి షాపులను పక్కాగా నిర్మిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో మందుల తయారీ కంపెనీలు, కంటైనర్ తయారీ ఫ్యాక్టరీలు, వివిధ వ్యాపార, వాణిజ్య సముదాయాలు ఉండ డంతో చుట్టుపక్కల ప్రాంతాలకు డిమాండ్ బాగా పెరిగింది. దీంతో గండిమైసమ్మ చౌరస్తా నుండి ఎంఎల్ఆర్ ఐటి ఓఆర్ ఆర్ వైపు వెళ్లే రోడ్డు, డీ పోచంపల్లి గ్రామా సర్వే నెంబర్ 225, 231లో ఎలాంటి




అనుమతులు లేకుండా 4000 గజాల స్థలంలో మూడు భారీ షెడ్లు వెలుస్తున్న ఎవరూ పట్టిం చుకో వడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వీటిని కట్టడి చెయ్యాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బం ది క్షేత్రస్థాయిలో పరిశీలించిన దాఖలాలు లేవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పోచంపల్లిలో ఎన్ని అక్రమ షెడ్లు ఉన్నాయో క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు .

## శ్రీరామపాదుకా పట్టాభిషేక కార్యక్రమాన్ని జయప్రదం చేయండి:-వికాస తరంగిణి అధ్యక్షులు యిండుపూరు గున్నేష్



**పార్వతీపురం మన్యం జిల్లా : ఫిబ్రవరి 27.** పార్వతీపురం బెలగాం కోవెల వీధిలోగల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ త్రిదండిశ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్ స్వామివారి మంగళాశాసనముల వికాస తరంగిణి అధ్యక్షులు యిండుపూరు గుణేశ్వర రావు గురువారం మాట్లాడుతూ శ్రీరామపాదుకా పట్టాభిషేక కార్యక్రమానికి పార్వతీపురం నియోజకవర్గం ప్రజలు తరలి రావాలని ఆయన అన్నారు. జాతి, మత, కుల, వర్గ బేధాలు లేకుండా అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అలాగే ఈకార్యక్రమం



పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతుందని ఆయన అన్నారు.మార్చి 5 బుధవారం సాయంత్రం 6 గంటల నుండి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలోఈకార్యక్రమాన్ని జరుగుతుందని వికాస తరంగణి అధ్యక్షులు యిండుపూరు గుణేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ప్రజలు, స్వామి భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## నర్సంపేట శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం

**-కీ,శే,బొమ్మినేని గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా 5,00,116 భారీ విరాళం అందజేసిన సతీమణి బొమ్మినేని రమాదేవి, కుమారుడు బొమ్మినేని భాస్కర్ రెడ్డి**



**నర్సంపేట: 27 ఫిబ్రవరి** వరంగల్ జిల్లా,నర్సంపేట పట్టణంలోని స్థానిక శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి పునరుద్ధరణ ఆలయ నిర్మాణానికి భారీ విరాళాన్ని కీర్తిశేషులు బొమ్మినేని గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా 5,00116 రూపాయలను అందించిన వారి సతీమణి బొమ్మినేని రమాదేవి, కుమారుడు బొమ్మినేని భాస్కర్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:నర్సంపేట పట్టణంలో ఎంతో అంకిత భావంతో సేవా దృక్పథం కలిగి వైద్య రగంలో విశిష్టత సేవలను అందించిన వ్యక్తిగా నర్సంపేట పట్టణ ప్రజలకు బొమ్మినేని గోపాల్ రెడ్డి సుపరిచితులని తెలియజేశారు.అయితే ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఎంతో విశిష్టతమైన చరిత్ర కలిగిన నర్సంపేట శ్రీ వెంకటేశ్వర్ల స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భారీ విరాళాన్ని అందించినందుకు గాను ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, నర్సంపేట పట్టణ ప్రజలు, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అంతే కాకుండా ఆలయ ప్రధాన అర్చకులు బొమ్మినేని రమాదేవి బొమ్మినేని భాస్కర్ రెడ్డికి, వారి కుటుంసభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షం ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు, నర్సంపేట పట్టణ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రలోభాలకు ఉపాధ్యాయులు లొంగరు టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి



**:-తొర్రూరు :**ప్రలోభాలకు ఉపాధ్యాయులు లొంగరని ఈ ఎమ్మెల్సీ ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిందని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చావ రవి అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కు మద్దతుగా టీఎస్ యుటిఎఫ్, టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం విశ్రాంతిభవనం ఎదుట ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని చావ రవి సందర్శించి ఎన్నికల సరళి పై సంఘ నాయకులతో మాట్లాడారు. పెద్దల సభకు రాజకీయ హంగులు కునుముకుంటున్నారని, గౌరవప్రదమైన ఎన్నికలను కొన్ని సంఘాలు డబ్బులకు అమ్ముడుపోయి భ్రష్టు పట్టిస్తున్నాయని విమర్శించారు. ఉపాధ్యాయులు అవినీతి అభ్యర్థులను ఓడించి నిజాయితీ అభ్యర్థికి పట్టం కట్టబోతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ,జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, జిల్లా కార్యదర్శి రమేష్, టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి జనార్ధన్, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సబియా భాను, జ్యోతి,టీఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షులు చైతన్య, మండల కార్యదర్శి రాయలు, వెంకటేశ్వర్లు, యకయ్య, వంశీకృష్ణ, రంజిత్, బాలు నాయక్, పార్వతి రాథోడ్, భాస్కర్, మహేష్,ప్రభాకర్, హేమాద్రి, లింగరాజు, వెంకన్న, సిఐటియు నాయకులు బొల్లం అశోక్, యాకయ్య, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**తేదీ, ఫిబ్రవరి 27, నిర్మల్:-** జిల్లాలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లో వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. సమయానుసారంగా ప్రతీ రెండు గంటలకు ఒకసారి పోలింగ్ కేంద్రాలలో నమోదైన పోలింగ్ శాతం వివరాలను తెలుసుకోవాలన్నారు. అధికారులు వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.

## సింగరేణి భవన్ లో కవి జయరాజుకు సన్మానం

**సన్మాన సభలో పాల్గొన్న స్పీకర్ గడ్డం ప్రసాద్**





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లోని సింగరేణి భవన్ లో ఉద్యోగం చేస్తున్న ప్రకృతి ప్రేమికుడు ప్రజాకవి ప్రకృతి కవి సినీగేయ రచయిత కాళోజి అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమకారుడు కొత్తగూడెం కార్మిక ఉద్యమనేత డాక్టర్ జి.జయరాజు గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి భవన్లో జయరాజ్ కు ఆత్మీయ సన్మాన సభను ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగానికి విరమణ ఉంటుంది తప్ప సేవకు ఉండదని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా కొత్తగూడెం ఎమ్మెల్యే సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జయరాజ్ అనే వ్యక్తి మంచి కవి అని పేర్కొన్నారు. ఆయన పాటలతో ఉత్తేజం రేపుతుందని అన్నారు.

ఈ ఆత్మీయ సన్మాన సభలో సీనియర్ జర్నలిస్ట్ రచయిత మల్లయ్య, భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ ప్రధాన కార్యదర్శి సాబీర్ పాషా, కొత్తగూడెంలోని జయరాజు ప్రకృతి ఆశ్రమం కో -ఆర్డినేటర్ జి.సుగుణారావు, టి.వెంకన్న, అర్జునరావు, భాస్కర్లు కవి జయరాజు దంపతులకు మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

## మీడియా ప్రజల పక్షం ఉండాలి బీజేపీ నేత, ఎంపీ డీకే అరుణ



**నారాయణ పేట జిల్లా :**సమాజంలో మీడియా పాత్ర చాలా విలువైనదని, మీడియా రంగం ప్రజల పక్షం ఉండాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు. గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కార్యాలయాన్ని, ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్టు లొట్టి శ్రీను(ఎల్ఎస్) ఏర్పాటు చేసిన ఎల్ఎస్ తెలుగు టీవీ ఛానెల్ ను ఆమె ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,గుడిగ రఘు,బండి విజయ్ కుమార్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీకే అరుణ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను ప్రతిబింబింప జేయటంలో ఎల్ఎస్ టీవీ ముందుండాలని, సామాన్యుల సమస్యలు వెలుగు చూసేలా కృషి చేయాలని సూచించారు. పాలకులు చేసే తప్పిదాలను మీడియా ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకువెళ్ళి ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో మీడియా రంగం మరింత విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ తరం పాత్రికేయులు వార్తల సేకరణ పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. జర్నలిస్టులు చైతన్యవంతంతో ప్రజల తరపున నిలవాలని అన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉండే నారాయణపేట జిల్లాలో జర్నలిస్టులు మరింత చైతన్యంతో ముందుకు సాగాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మహ్మద్ రఫీ, నారాయణపేట జిల్లా అధ్యక్షులు లొట్టి శ్రీను(ఎల్ఎస్), ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి మాధవ్, కోశాధికారి లింగం తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జూర్ లో మహా శివరాత్రి జాతర వేడుకలు

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా :** సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలంలో మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభావంగా భక్తులు వేడుకలు నిర్వహించారు. ముందుగా ప్రాణహిత నది తెలంగాణ మహారాష్ట్ర సరి హద్దులో సోమినిరేవు ,ఆహేరి ఒడ్డున నదిలో స్నానాలు ఆచా రించి ఒడ్డున గల శివాలయం, సమ్మక్క సారక్క ఆలయాలను దర్శించి,తదుపరి బెజ్జూర్ మండలకేంద్రంలో ని శివాలయం, శ్రీ రంగనాయక, హనుమాన్, శ్రీ పోటులూరి విరబ్రహ్మేదరస్వామి ఆలయాలలో భక్తులు ప్రత్యేక అభిషేకలు, పూజలు అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు.ప్రధాన పూజారి గురుదత్తు మాట్లాడుతూ మహాశివరాత్రిపర్వదిన్నని పురస్కారించుకొని వేల సంవత్సరాల చరిత్ర గల ఆలయము అని కాకతీయులు ప్రతిష్టపించిన శివలింగం దర్శించిన భక్తులకు పుణ్య ఫలితాలు కల్గునని, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరి సంపదలతో ఉంటారని, మహాశివరాత్రి రొజు జాగరణ, ఉపవాసం ఉన్నట్లయితే పుణ్య ఫలం కల్గునని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధాన పూజారి కొలనుపాక గురుదత్తు, గుడారపు ప్రభా కర్ శాస్త్రి, కే భారత్, ప్రణవ్ కుమార్,కే శశిదర్, తదితరులు భక్తులు పాల్గొన్నారు.. స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ బందోబస్తూ నిర్వహించారు.

## ఎంపల్లి వీరాంజనేయ ఆలయంలో శ్రీ దేహు నివశి తుకారం మహారాజ్ ఘథా పూజ

**మహాశివరాత్రి ని పురస్కరించుకొని వైష్ణవ సాంప్రదాయ అఖండ హరినామ సప్తాహ**



**సంగారెడ్డి,కంగ్టి,ఫిబ్రవరి 27** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని ఎంపల్లి హనుమాన్ మందిర్ ఆవరణంలో స్థానిక శ్రీ రుక్మిణి పాండురంగ మందిరములో మహాశివరాత్రి ని పురస్కరి ంచుకొని వైష్ణవ సాంప్రదాయ అఖండ హరి నామ సప్తహేమును శుక్రవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా వైష్ణవ సాంప్రదాయ భక్తులు మాట్లాడుతూ శ్రీ సంత దేహు నివాసి పంచమ వేద లిఖితుడు తుకారం మహారాజ్ అని అన్నారు.తుకారం మహారాజ్ మనిషిగా పుట్టిన ప్రతి మనిషి మాధవునిగా మారవచ్చని మారాలని పంచమ వేదము ద్వారా మానవాళికి హితోపదేశం చేశారని అన్నారు.తుకారం మహారాజ్ తాను స్వయంగా ఆచరించి భగవత్ నామ స్మరణ చేసి మానవ దేహముతో వైకుంఠానికి వెళ్లారని అన్నారు.శ్రీ సంత్ తుకారాం మహారాజ్ ప్రేరేపణతో ప్రతి సంవత్సరము లాగానే నిరంతరము అఖండితంగా ప్రతి సంవత్సరం అఖండ హరినామ సప్తాహమును మాఘ మాసము అష్టిమి రోజున మొద లుకొని మాఘమాసము గురువారం ఘథా పూజ ఘనంగా నిర్వహించారు. అమావాస్య కాలా కీర్తనతో ముగిస్తుందని అన్నారు.మహా అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరిసరాల వైష్ణవ సాంప్రదాయిక భావిక భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన.సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మిర్యాలగూడ ఎమ్మార్వో హరిప్రసాద్. డీఎస్పీ రాజశేఖర్ రాజు**





**మిర్యాలగూడ ఫిబ్రవరి 27** ప్రతినిధి రాచూరి మణికంఠ మిర్యాలగూడ నియోజకవర్గంలోని 5 పోలింగ్ కేంద్రాలలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మిర్యాలగూడలో 811మంది ఓటర్లుకు గాను 775 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దామరచర్లలో 56 మంది గాను 54 మంది ఓటు హక్కు వినియోగి ంచుకున్నారు. అడవిదేవులపల్లి 8 మంది ఓటర్లుకు గాను 8 మంది ఓటు హక్కు వినియోగిం చుకున్నారు.వేములపల్లి 45మందికి గాను 40 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.. మాడుగులపల్లి 32 మందికి గాను 30 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం మీద ఐదు పోలింగ్ కేంద్రాల్లో 950 ఓట్ల గాను 923 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు అందులో పురుషులు 523, స్త్రీలు 400 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతతో పాటు 144 సెక్షన్ అమలు చేశారు మొత్తం మీద 96% శాతం వరకు నమోదైనట్లు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు.

## శివ.. శివా.. శివరాత్రి రోజు ఇదేం పాడుపని.. పరారైన యువతి, పట్టుబడ్డ యువకులు



**మేళ్లచెర్వు ఫిబ్రవరి 27, :** ప్రతినిధి అరిగెల సైదులుమేళ్లచెరువు జాతర సందర్భంగా గంజాయి హుక్కా వంటివి జోరుగా నిర్వహించారని స్థానికంగా పెద్ద చర్చ జరుగుతుంది. కొంతమంది జాతరకు వచ్చే యువకులు - యువతులను టార్గెట్ చేసుకొని వీటిని పెద్ద ఎత్తున నిర్వహించినట్లు సమాచారం. వీటిని వాస్తవం అనే విధంగానే బుధవారం రాత్రి కోదాడ వెళ్లే రోడ్డు పక్కన ఓ ఇంట్లో హుక్కా తాగుతున్న వారిని సూర్యాపేట సీసీఎస్ పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు సమాచారం. వీరిని పట్టుకొని మేళ్లచెరువు పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.. ఈ 9 మందితో పాటు ఆ ఇంటి యజమానిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నట్లు తెలుస్తుంది. పట్టుబడిన వారిలో 8 మంది యువకులతో పాటు ఒక యువతి కూడా ఉండడం చర్చనీయాంశంగా మారింది. వీరితో పాటు నలుగురు యువకులు ఒక యువతి పరారీ అయినట్లు సమాచారం.ప్రస్తుతం నిందితులు మేళ్లచెరువు పోలీస్ కస్టడీలో ఉన్నట్లు తెలుస్తుంది. పట్టుబడిన యువకులు ఎక్కడి వారు. పట్టుబడిన వ్యక్తి హుక్కా ఎక్కడి నుంచి తీసుకువచ్చారు.. యువతీ యువకులకు హుక్కా అమ్ముతున్నారనే విషయం ఎవరి ద్వారా తెలిసింది. అనే అంశాల పై పోలీసులు ఆరా తీస్తూ దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది.

## శివాలయ సన్నిధిలో ఎమ్మెల్సీ దండే విఠల్ పూజలు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: ఫిబ్రవరి 27,**
సిర్పూర్ నియోజకవర్గంలోని బేజ్జూర్ మం డల కేంద్రం లో అతి ప్రాచీనమైన పురాతన దేవాలయం రంగనాయక శివాలయంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ స్వామివారికి పాలాభిషేకం నిర్వ హించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్సీకి వేదొచ్చా రణలతో ఆశీర్వాదం అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ దండే విఠల్ ను సత్కరించి తీర్థ ప్రసాదలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు పంద్రం పుష్పలత,కోంద్ర జగ్గా గౌడ్,ఉమ్మెర లింగయ్య,కోడ్పా విశ్వేశ్వర్,పెద్దల సుగుణ, సామల రాజన్న,రంగు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ బి సి పై పాలకుల నిర్లక్ష్యం

**కెసిఆర్ ప్రభుత్వం 10 ఏళ్లు పూర్తి నిర్లక్ష్యం**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ డివిజన్ ఫిబ్రవరి 27,** :పాలకవర్గాలు నిధులు విడుదల చేయక పోవడం వల్లే ఎస్ ఎల్ బి సి నిర్మాణంలో తీవ్ర కాలయాపన జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల ఫలితంగా సీఎం రాజశేఖర్ రెడ్డి కాలంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేందుకు 2004-2005 లో సర్వే జరిపి 2000 కోట్లు అంచనా తో ఎస్ఎల్బీసీ పథకాన్ని రూపొందించి 2006లో ప్రారంభించారని తెలిపారు. ఐదారు ఏళ్ల లోపు ప్రాజెక్టు పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణ పనులు మొత్తం సాగాయన్నారు. సుమారు 43 కిలోమీటర్ల సొరంగ మార్గంలో మరొక ఎనిమిది కిలోమీటర్ల మేర పూర్తి చేయాల్సి ఉండగా టిఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్ళుగా ప్రాజెక్టును అవహేళన చేసి నిధులు విడుదల చేయకపోవడంతో ప్రాజెక్టు పనులు ముందుకు సాగలేదన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభించినప్పటికీ అధికారుల ముందు చూపు లేకపోవడంతో ప్రమాద సంఘటనకు దారితీసిందని అన్నారు. పదేళ్లుగా పనులు చేయకపోవడంతో సొరంగ మార్గంలో నీటి ఊట పరిణామాన్ని అంచనా వేయకపోవడం, సొరంగ మార్గం మట్టి పొరల సామర్థ్యాన్ని పరీక్షించకపోవడంతో ప్రాణ నష్టం సంభవించే పరిస్థితులు తలెత్తయని అన్నారు. జిల్లాలో 550 గ్రామాలకు తాగునీరు, 4 లక్షల 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే ఎస్ ఎల్ బి సి ని ప్రభుత్వం చిత్తశుద్ధితో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.నల్గొండ జిల్లాలోని సుమారు 550 గ్రామాలకు సురక్షిత త్రాగు సాగు నీరు అందక పోగా విద్యుత్ లిఫ్ట్ లకు విద్యుత్ బిల్లుల భారం తో పాటు ఎనిమిది మంది కార్మికుల ప్రాణాలను పణంగా పెట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లు పాలించిన బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణంలో చిత్తశుద్ధి వహించక పొగా అప్పటి సీఎం వ్యంగ్యంగా మాట్లాడినట్లు పేర్కొన్నారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్టు పనులకు నిధులు విడుదల చేయడం సంతోషదాయకం అయినప్పటికీ ప్రమాద సంఘటన దురదృష్టకరమన్నారు. సొరంగ నిర్మాణ పనులకు వేసవికాలం అనుకూలంగా ఉంటుందని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రాజెక్టు పెండింగ్ పనులు పూర్తి చేసి నల్గొండ జిల్లా ప్రజలకు సాగు తాగు నీరు అందుబాటులోకి తేవాలని కోరారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ కార్యదర్శి డా. మల్లు గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పరమేశ్వరుని కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న ఐరా రియాల్టీ పోషం నర్సిరెడ్డి -జానకి దంపతులు**



**మేళ్లచెరువు: ఫిబ్రవరి 27,** : సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత వైభవోపేతంగా జరుగుతున్న మహాశివరాత్రి జాతరలో సందర్భంగా శ్రీ ఇష్ట కామేశ్వరి సమేత శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐరా రియాల్టీ పోషం నర్సిరెడ్డి దంపతులు స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం జరిగింది. ఇందుమూలంగా పోశం నర్సిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం తామెంతో అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. తెలంగాణ భారీ నీటిపారుదల శాఖ మంత్రి మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలోనే మేళ్లచెరువు జాతరను గొప్ప జాతరగా తీర్చిదిద్దుతామని, దేవాలయాన్ని అనేక రకాలుగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం దేవాలయానికి కోటి రూపాయలను మంజూరు చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో తవిడిశెట్టి లక్ష్మీ నాగేశ్వరరావు దంపతులచే గోటితో వలిచిన తలంబ్రాలను ఉపయోగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, దేవాలయ చైర్మన్ షాగంరెడ్డి శంబిరెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ చెన్నై నందు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగం సంపాదించిన కబడ్డీ క్రీడాకారిణి కృష్ణవేణి



**హైదరాబాద్ :ఫిబ్రవరి 27,** :తెలంగాణ కబడ్డీ మహిళ క్రీడాకారిణి, సూర్యపేట జిల్లా మేళ్లచెరువు కు చెందిన పసుపులేటి కృష్ణవేణి కి ఇంటిగ్రాల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసీఎఫ్ ) చెన్నై (రైల్వే డిపార్ట్మెంట్ ) నందు స్పోర్ట్స్ కోట లో ఉద్యోగం రావడం సంతోషకరమైన విషయం అని తెలియచేస్తూ, పసుపులేటి కృష్ణవేణి ని చిన్నప్పటినుండి ప్రోత్సహిస్తున్న సూర్యాపేట జిల్లా కబడ్డీ సంఘము పెద్దలు నామ నర్సింహా రావు కి ప్రత్యేకంగా ధన్య వాద ములు, కృష్ణవేణి ఎదుగుదలకు ప్రత్యక్షంగా పరో క్షంగా సహకరించిన, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ పెద్దలు జగదీశ్వర్ యాదవ్ కి, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ కి, రాష్ట్ర కబడ్డీ సంఘము అధ్యక్షులు కా సాని వీరేష్ ముదిరాజ్ కి, కార్యదర్శి మహేందర్ రెడ్డి అన్న కి, అంతర్జాతీయ కబడ్డీ కోచ్ శ్రీ ని వాస్ రెడ్డికి ప్రత్యేకంగా సూర్యాపేట జిల్లా కబడ్డీ క్రీడాకారుల తరుపున ధన్యవాదములు. క్రిష్ణ వేణి జీవితం లో క్రీడ రంగం లో మరింత ఎత్తుకు ఎదగాలని, రాష్ట్ర కబడ్డీ సంఘము పెద్దల ఆ శిశులు ఎల్లప్పుడు సూర్యాపేట జిల్లా క్రీడాకారుల పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.

## శ్రీ శ్యామలాంబ పండగ దిగ్విజయంగా జరగాలని సంకల్ప దీక్ష



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఫిబ్రవరి 26,**దాదాపు 15 ఏళ్ల తర్వాత మే నెలలో జరగనున్న శ్రీ శ్యామలాంబ పండగ దిగ్విజ యంగా జరగాలని, ధ్యానులందరూ సంకల్పం మేరకు అక్టోబరు 27 2024 నుండి మే 18 2025 వరకు జరుపుటకు నిర్ణయిం చారు.ఇంటింటా ధ్యానం జరపాలని నిశ్చయించారు.ఉదయం 11 నుండి 12 వరకు తదుపరి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 7 గంటల వరకు జరుగును.ఈ సంగతి శ్రీ శ్యామ లాంబ ఉత్సవ కమిటీ చైర్మన్ అక్యాన అప్పారావు,త్రివేణి దంపతులు మీడియాకు తెలిపారు.

## ఘనంగా కోనాపురం శ్రీలక్ష్మీనరసింహాస్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు

**-ఉత్సవాల్లో గుడి నిర్మాణంలో భాగంగా పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించిన గ్రామస్తులు**
**-సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తి పాటలకు నృత్యం వేస్తూ అలరించిన చిన్నారులు**



**చెన్నారావుపేట: 27 ఫిబ్రవరి**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయ గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు.ఇందులో భాగంగా గుడి నిర్మాణంలో పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు సత్కరించారు.గుడి నిర్మాణ సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్, పైపులు మరియు గర్భగుడిలోని టైల్స్ లను అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయం నుండే వేదమంత్రాలతో రుద్ర హెూమాలు, సాయంత్రం వచ్చిన శివ భక్తులచే లింగభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. జాగారాలతో వచ్చినటు వంటి భక్తులకు అల్పాహారాన్ని అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి ఎల్ఈడి ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలో భాగంగా చిన్నపిల్లలు నాట్యాలు వేస్తూ వచ్చినటువంటి భక్తులను మరియు గ్రామస్తులను అలరించారు.సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని వారి ప్రతిభను కనబరిచిన చిన్నారులను దేవాలయ కమిటీ మరియు గ్రామస్తులు అభినందించారు.వచ్చే నెలలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర రానున్న నేపథ్యంలో ఎంతో ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ చర్యలు చేపట్టనుందని తెలిపారు.గుడి నిర్మాణం,
భక్తులకు కావలసిన ఏర్పాట్లకు దాత లను ఆహ్వానిస్తున్నారు.గుడి నిర్మాణాన్ని ఈ దశ వరకు తీసుకువచ్చిన దాతలు అందరికీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు శివకృష్ణచార్యులు ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి, మండల అనిల్, గంధం నాగరాజు, హనుమాన్ల మల్లేశం, రాధారపు కుమారస్వామి, శివభక్తులు, గ్రామ నాయకులు, కుల పెద్దలు, మహిళలు, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకున్న జాకిర్ పాషా

**రెండు చేతులు లేకున్నా, కాలు బొటన వెలుతో ఓటు వేశాడు వికలాంగుడు**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 27** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు చేతులు లేకున్నా ఓటు హక్కును వినియోగించుకుని అందరికీ ఆదర్శంగా నిలిచిన ఓ వికలాంగుడు. కాగజ్నగర్ మండలం చారిగాం గ్రామానికి చెందిన జాకీర్ పాషాకు రెండు చేతులు లేకున్నా గురువారం పోలింగ్ కేంద్రానికి వెళ్లి కాలు బొటన వేలుతో ఓటు వేసి అందరికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ పట్టభద్రులు అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న టీఎస్ టిటిఎఫ్ సంఘం నాయకులు



**గార్ల: ఫిబ్రవరి 27,** :వరంగల్- ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న ప్రభుత్వ ప్రైవేటు ఉపాధ్యాయులు,టి ఎస్ టి టి ఎఫ్ సంఘ నాయకులు .. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎన్నికల కేంద్రం చుట్టూ 144 సెక్షన్ నిర్వహించారు. పోలీస్ సిబ్బంది బందోబస్తుల నడుమ ఎన్నికలుసజావుగా సాగాయి. పూర్తిస్థాయిలో ఓటు నమోదు కానట్టు

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పారిశుద్ధ్య కార్మికులకు మహాశివరాత్రి కానుక గా బోనస్ ఇవ్వాలి

**భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి డిమాండ్ శ్రీకాళహస్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే పారిశుద్ధ్య కార్మికుల పక్షాన వెంటనే స్పందించాలి**



**శ్రీ కాళహస్తి:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పారిశుద్ధ్య కార్మికులందరికీ ప్రత్యేకంగా బోనస్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి రవి నేడు ప్రకటనలో డిమాండ్ చేశారు . దక్షిణ కైలాసి గా పేరు పొందిన శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి ఉత్సవాలు చాలా ఘనం గా నిర్వహించుకుంటామని ఈ శివరాత్రి ఉత్సవాలు కు లక్షలాది మంది భక్తులు వస్తుంటారనిఈ సందర్భంగా శ్రీకాళహస్తిని అత్యంత సుందరవదనంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత పారిశుద్ధ్య కార్మికుల దేనిని అందులో వారు అహర్నిశలు కృషి చేస్తూ ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు కాంట్రాక్ట్ కార్మికులు పర్మినెంట్ కార్మికులు అవుట్సోర్సింగ్ కార్మికుల అందరికీ శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి కార్మికుల ను గుర్తించి వారికి తగిన విధంగా బోనస్ లు ఇస్తున్నట్లు ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు . కార్మికుల కష్టాలను గుర్తించాలన్నారు దేవుని సన్నిధిలో సేవ చేయడం కార్మికులు తమ బాధ్యతగా పనిచేశారని ఆయన గుర్తు చేశారు కార్మికులకి తగిన విధంగా న్యాయం చేయకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు..

### గ్రామ గ్రామాన శివనామ స్మరణంతో

# శంభో శివ శంభో అంటూ మారుమోగిన దేవాలయాలు







**హాలియా ఫిబ్రవరి 27 :**నాగార్జునసాగర్ నియోజకవర్గంలో అనుముల మండల ప్రాంతాలో నిన్నటి నుండి ప్రతి గ్రామాలలో శివాల యాలు శివ భక్తులతో శివనామ స్మరణ జాగారాలతో ప్రతి గ్రామ పంచాయతీలలో భక్తులు భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఎంతో నిష్ఠతో నియమమా నిబద్ధతతో భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వ హించుకోవడం జరిగింది.శంభో శివ శంభో అంటూ ప్రతి గ్రామంలో శివాలయాలు మార్మోగినాయి అంతేకాక మారే పల్లి గ్రామంలో శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో వేద పండి తుల సమక్షంలో శివ పార్వతి కళ్యాణాన్ని ఓం నమశ్శివా య శంభో శంకర అంటూ ఉత్సవ బృందం స్వామి వారి కల్యాణాన్ని ఎంతో అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. అంతే కాక గ్రామములోని ఎంతోమంది దాతల సహకారంతో మహా అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమా నికి స్వామివారికి శ్రీ గణపతి యాదయ్య నాగమ్మ రామోజీ బీస్మాచారి లక్ష్మి బోనాల గురునాథం సరస్వతి స్వామివారికి పుస్తె మెట్టెలు తీసుకురావడం జరిగింది గంగ పుత్రులు స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు దేవాలయ ఉత్సవ కమిటీ బొల్లం హరికృష్ణ గుండు శీను సత్రశాల నాగరాజు పల్లపు లింగయ్య కుంచం వెంకటేశం బొమ్మరబోయిన సతీషు గుండు నరసింహా రేవెల్లి అంజయ్య బొమ్మపాల పరమేశ మరగాలి మహేష్ గండు కోటేష్ గౌడ్ బొమ్మపాల సైదులు రామోజీ భీష్మాచారి ఈ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి కమనీయ కళ్యాణాన్ని గ్రామ ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

# ఆలయ అభివృద్ధికి కృషి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి....





**నాగల్ గిద్ద మండల్ ఫిబ్రవరి /27/ :** నాగల్ గిద్ద మండల కేంద్రంలో శివాలయాని అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని గురువారం స్థానిక శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మంటపనిర్మాణానికి కృషి చేస్తానన్నారు అనంతరం పండరిపూర్ అంబదాస్ మహారాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కు శాలువాతో ఘనంగా సన్మానించారు.. ఆయన వెంట పల్లూరు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సచిన్ పాటిల్ పి ఏసి ఎస్ చైర్మన్ శ్రీకాంత్ తాజా మాజీ సర్పంచు లు గుండె రావు పాటిల్ అనిల్ పాటిల్ తాజా మాజీ ఎంపీటీసీ పండరీనాథ్ మనవరావ్ పాటిల్ సంజీవరావు పాటిల్ నారాయణ జాదవ్ నాగల్ గిద్ద మండలం గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# మండలం లో ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

**పోలింగ్ 76% జరిగినట్లు ఎన్నికల అధికారి వెల్లడి ఎన్నికల సరళిని పరిశీలించిన, ఏసీపి అమందర్ రెడ్డి, చెరుకు శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి కి సపోర్ట్ చేసిన పియుఆర్టియు టీచర్స్**







**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 27 :**మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను జిల్లా ఏసీపీ మహేందర్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పరిశీలించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు అంజిరెడ్డి పర్యిలించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతు తెలిపిన పిఆర్టియు మండల అధ్యక్షుడు గజగట్ల నాగరాజు, కార్యదర్శి తిరుపతి రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకట్రాంరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు చల్ల రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి శంకర్, విజయసారెడ్డి,ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు....

**నాగల్ గిద్ద మండల కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్న పట్టభద్రులు ఉపాధ్యాయులు దృశ్యం...**



**నాగలగిద్ద మండలం ఫిబ్రవరి /26 /** :నాగల్ గిద్ద పట్టభద్రుల .ఉపాధ్యాయుల ఎమ్మెల్సీల ఎన్నికలు గురువారం నాగలిగిద్ద మండల కేంద్రంలో గల జడ్పి ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయులు ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసింది ఈ సందర్భంగా మండలంలో 252 మంది పట్టబద్రులు ఓటు హక్కు కలిగి ఉండగా 175 మంది ఓటు హక్కు వినియోగించుకు న్నారు.దీంతో పోలింగ్ శాతం 69 శాతం నమోదయిందని అది .కారులు తెలిపారు. ఉపాధ్యాయుల ఓట్లు 10 ఉండగా 10 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు కాగా ఎన్నికల పోలిం గ్ కేంద్రాన్ని నారాయణఖేడ్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి సందర్శించి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది

# ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, ఫిబ్రవరి 27 :**వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం నిర్వహించగా వరంగల్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయి ఓటు హక్కు కలిగిన ఉపాధ్యాయ ఓటర్లు గురువారం ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల ముందు ఓటు హక్కు వినియోగించుకోవడానికి బారులు తీరారు. జిల్లాలో మొత్తం 2352 మంది ఓటర్లు ఉండగా 94.13 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారుగురువారం ఎన్నికలను పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం బుధవారం మధ్యాహ్నం వరకే పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ పత్రాలతో పాటు ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న సిబ్బందిని ప్రత్యేక బస్సుల ద్వారా జిల్లాలోని 13 మండలాలలోని పోలింగ్ కేంద్రాలకు తరలించారు గురువారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఎన్నిక సాయంకాలం నాలుగు గంటలు సమయంలో ముగిసింది ఎన్నికలు జరుగుతు న్న పరిస్థితులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన లైవ్ వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఓటింగ్ సరళిని వీక్షించడం తో పాటు సెంట్రల్ డిసిపి షేక్ సలిమాతో కలసి వరంగల్ పట్టణంలోని ఇస్లానియా కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది ఈ సందర్భంగా కలెక్టర్ పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించాలని అధికారులను ఆదేశించగా జిల్లాలోని 13 మండలాల నుండి ప్రత్యేక వాహనాల ద్వారా బ్యాలెట్ పత్రాలను భారీ బందోబస్తు మధ్య నల్గొండ జిల్లా కేంద్రానికి తరలించారు. జిల్లాలోని 13 మండలాలో 2352 ఓట్లకు గాను 2214 ఓట్లు94.13 శాతంతో నమోదయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

గతంలో ఎన్నడు లేని విధంగా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కలిగి న ఓటర్లు అత్యధిక సంఖ్యలో ఓటును వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు

# ప్రశాంతంగా ముగిసిన పెద్ద పట్నం



**కొమరవెల్లి :**కొమరవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున దేవస్థానంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సతీష్ మాట్లాడుతూ తోట బావి సమీపంలో పెద్ద పట్నం కార్యక్రమం బుధవారం మధ్య రాత్రి పటిష్టమైన బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసిందని తెలిపారు. దాదాపు ముప్పై వేల మంది భక్తులు పాల్గొనడం జరిగిందన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను సిబ్బందిని అభినందించారు.ఈ బందోబస్తు కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసీపీ సతీష్, గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, చేర్యాల సిఐ శ్రీను, కొమరవెల్లి ఎస్ఐ రాజు, చేర్యాల ఎస్ఐ నిరేష్ మరియు పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం



**/శ్రీకాళహస్తి :**శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ గారి స్ఫూర్తి తో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 33 వ వారం బస్టాండ్ సెంటర్లోఅన్నదానం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్,పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, లక్ష్మణ్, దినేష్, ఏర్పేడు మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, మనీ,మునిచంద్ర,కత్తిమని,ముని కుమార్.వీర మహిళలు,శారద,గాయత్రి,బత్తేమ్మ,, పాల్గొన్నారు.

### ధైవ దర్శనానికి వెళ్లి వస్తూ...

# ప్రమాదానికి గురైన భక్తులు

**బిరేణిగుంట: హైవేపై ఆటో-లారీ ఎదురెదురుగా ఢీ కొట్టుకున్నాయి.....**



**/రేణిగుంట:**పూతలపట్ట-నాయుడుపేట హైవే రేణిగుంట.మరిగుంట సర్కిల్ వద్ద కాసేపటి క్రితం రోడ్డు ప్రమాదం జరిగింది. ఆటో-లారీ ఢీకొన్న ఈ ఘటనలో 8మందికి తీవ్ర గాయాలయ్యాయి. మూలస్థానేశ్వరుడిని దర్శించుకుని వెంకటగిరికి వెళ్తున్న ఆటో, బళ్లారి నుంచి చెన్నై వైపు వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నట్లు స్థానికులు తెలిపారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# శ్రీపాల్ రెడ్డి గెలుపే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం:పి.ఆర్.టి.యు.ఎస్ నేత చిత్తలూరి



**సత్తుపల్లి ఫిబ్రవరి 27:** ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకున్నారు పలువురు ఉపాధ్యాయులు.ఉదయం నుండి ఓటింగ్ లో పాల్గొనేందుకు ఉపాధ్యాయులు ఉత్సాహం చూపారు.ఎన్నికల సంఘం అధికారులు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించిన ఏర్పాట్లు చేశారు.వివిధ ఉపాధ్యాయ సంఘాల మద్దతు పిఆర్ టియు ఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి కి ఉందని,శ్రీపాల్ రెడ్డి గెలుపే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మలుపు అని,ఆయన గెలుపు ఖాయమంటున్నారు పిఆర్ టియు ఎస్ నేత చిత్తలూరి ప్రసాద్... వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో టెంట్లు వేసి ఓటర్ స్లిప్పులు పంచుతూ సత్తుపల్లి పట్టణం మరియు పరిసర ప్రాంత ఉపాధ్యాయ ఓటర్లకు సహాయపడ్డారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఏర్పేడు ఎంపీడీవో ఆఫీస్ మరమ్మత్తుల పనులు ప్రారంభం

**జడ్పీ నిధులతో జరుగుతున్న ఏర్పేడు ఎంపిడిఓ కార్యాలయ మరమ్మత్తు పనులను పరిశీలించిన పిఆర్ డి ఈ**



**ఏర్పేడు:**కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డిలి సూచనలతో ఏర్పేడు జెడ్పీటీసీ డా కావేరి తిరుమలయ్య చొరవతో మంజూరైన 20 లక్షల జడ్పీ నిధులతో జరుగు తున్న ఏర్పే డు ఎంపిడిఓ కార్యాలయ మరమ్మత్తు పనులను పంచాయతీ రాజ్ డి ఈ శ్రీ ఎన్ వెంకట వినోద రెడ్డి పరిశీలించారు. దాదాపు 40 ఏళ్ల కిందట నిర్మించిన ఈ భవనం కావడంతో మరమ్మత్తులు అవసరం ఏర్పడింది. ఎమ్మెల్యే సూచనలతో జడ్పీటీసీ చిత్తూరు జిల్లా పరిషత్ సీఈఓ శ్రీ రవి కుమార్ నాయుడుతో మాట్లాడి నిధులు మంజూరు అయ్యేలా చూశారు. ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ పనులను ఏర్పేడు పిఆర్ ఇన్చార్జి ఏ ఈ బి.రవితేజ మరియు ఈ పనులను నిత్యం పర్యవేక్షణ చేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీ ఏం సాధిక్ కూడా పాల్గొన్నారు.

# టీమిండియాపై కుట్రకు ప్లాన్.. ఫలితం అనుభవించక తప్పలేదు



ఒకరి బాగు కోసం ఆలోచిస్తే మనకూ మంచే జరుగుతుంది. ఒకరికి చెడు జరగాలని తలచితే మనకూ అదే జరుగుతుందని పెద్దలు అంటుంటారు. స్వార్థం, ఈర్ష్య, ద్వేషం, అసూయతో కుట్ర పన్నితే ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరిస్తుంటారు. ఈ మాటలు సరిగ్గా ఇంగ్లండ్ జట్టుకు సూట్ అవుతాయి. టీమిండియాపై ఆ జట్టు పన్నిన కుట్రలు భగ్నమవడమే కాదు.. వాళ్లకే రివర్స్‌లో ఊహించని షాక్ తగిలింది. భారత్ మీద ఏడుస్తూ వచ్చిన ఇంగ్లీష్ టీమ్ మరోమారు ప్రతిష్టాత్మక ఐసీసీ టోర్నమెంట్ నుంచి గ్రూప్ స్టేజ్‌లోనే ఇంటిదారి పట్టింది. అసలు.. ఇంగ్లండ్ పన్నిన కుట్ర ఏంటి? టీమిండియాను ఏ విషయంలో ఇబ్బంది పెట్టారు? అనేది ఇప్పుడు చూద్దాం..

పక్కా అనుకూలమంటూ..చాంపియన్స్ ట్రోఫీ మొదలైనప్పటి నుంచి టీమిండియాపై ఏడుస్తోంది ఇంగ్లండ్. భారత్ మ్యాచులన్నీ దుబాయ్‌లోనే జరగడం వల్ల ఆ టీమ్‌కు మిగతా జట్ల కంటే అదనపు ప్రయోజనం కలుగుతోందంటూ ఇంగ్లండ్ సీనియర్లు నాసిర్ హుస్సేన్, మైకేల్ వాన్ వంటి ప్రముఖులు విమర్శలు ఎక్కుపెట్టారు. ఒకే గ్రౌండ్‌లో ఆడటం వల్ల ప్రయాణ భారం లేకపోవడం, పిచ్‌తో పాటు కండీషన్స్‌కు ఈజీగా అలవాటు పడటం టీమిండియాకు అనుకూలమంటూ చెప్పుకొచ్చారు. క్రికెట్‌పై భారత్ పెత్తనం నడుస్తోందని.. ఇతర జట్లకు లేని బెనిఫిట్స్ రోహిత్ సేనకు ఎందుకంటూ అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఫలితం అనుభవించారువాన్, హుస్సేన్‌కు తోడుగా ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లాంటి వాళ్లు కూడా భారత్‌పై విషంగక్కారు. టీమిండియా కప్పు గెలవొద్దనో ఏమో వరుసగా విమర్శలు ఎక్కుపెడుతూ రెచ్చగొడుతూ వచ్చారు. అయితే ఇప్పుడు అదే ఇంగ్లండ్ టీమ్‌కు రివర్స్ అయింది. ఆ జట్టు వరుసగా ఆసీస్, ఆఫ్ఘనిస్థాన్ చేతుల్లో ఓడి ఇంటిదారి పట్టింది. సెమీస్ లేదా ఫైనల్స్‌లో భారత్ చేతుల్లో దుబాయ్ వేదికగా ఓడి ఉంటే కొత్త కుట్రకు తెరదీసే అవకాశం ఉండేది. కానీ చిన్న జట్టయిన ఆఫ్ఘాన్ చేతుల్లో ఓడటంతో ఇంగ్లండ్‌కు ఇప్పుడు తల ఎక్కడ పెట్టుకోవాలో అర్థం కావడం లేదు.

ఆడలేక మద్దెల ఓడుభారత్ మీద ఇంగ్లండ్, ఆసీస్ లాంటి పలు దేశాలు దుమ్మెత్తిపోయడం సరైన దేనా అనే అభిప్రాయాలూ వ్యక్తం అవుతున్నాయి. ఎందుకంటే బీసీసీఐ ఒప్పుకుంది కాబట్టే చాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. మన టీమ్ దుబాయ్‌లో ఆడుతుందని ముందే నిర్ణయించారు. ఒకవేళ ఏదైనా దేశం భారత మ్యాచులు, వేదికల గురించి అభ్యంతరం వ్యక్తం చేయాలని అను కుంటే ముందే చేయాల్సింది. కానీ అంతా అయి ఃపోయాక, టోర్నీ సగానికి చేరుకున్నాక కాంట్రవర్సీ క్రియేట్ చేయడం కరెక్ట్ కాదనే కామెంట్స్ వస్తున్నాయి. ఆడలేక మద్దెల ఓ ఓడు అంటే ఇదేనని ఇంగ్లీష్ టీమ్‌పై చేస్తున్నారు.

# కన్నీళ్లు పెట్టుకున్న నంబర్ వన్ క్రికెటర్.. ఎంతటి యోధుడైనా ఓటమికి తలవంచాల్సిందే



గెలుపు ఇచ్చే కిక్‌ను ఆస్వాదించాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ ఓటమి ఇచ్చే బాధను మాత్రం తీసుకోలేరు. ఎవరూ ఓడాలని అనుకోరు. అందునా ఆటల్లో ఫెయిల్యూర్స్‌కు పెద్దగా చోటు ఉండదు. ఎంతటి ప్లేయరైనా ఓటమి వల్ల కలిగే బాధ, ఒత్తిడిని జయించడం చాలా కష్టం. ఓడినప్పుడు భావోద్వేగాలను నియంత్రించుకోవడం తోపు ఆటగాళ్లకు కూడా అసాధ్యమనే చెప్పాలి. తాజాగా ఇది మరోమారు నిరూపితమైంది. చిన్న జట్టు చేతిలో తన టీమ్ అనూహ్య పరాజయం పాలవడంతో నంబర్ వన్ క్రికెటర్ తట్టుకోలేకపోయాడు. చిన్న పిల్లాడిలా గుక్కపెట్టి ఏడ్చాడు. మరి.. ఎవరా క్రికెటర్? ఏంటా కథాకమామీషు? అనేది ఇప్పుడు చూద్దాం..బాధ తట్టుకోలేక..ఇంగ్లండ్ టాప్ బ్యాటర్ జో రూట్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆఫ్ఘనిస్థాన్‌తో బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ఇంగ్లీష్ టీమ్ 8 పరుగుల స్మాల్ మార్జిన్‌తో ఓటమిపాలైంది. ఆల్రెడీ ఆస్ట్రేలియా చేతుల్లో ఓడిన బట్లర్ సేన.. తాజాగా ఆఫ్ఘాన్ మీదా ఓడి ఇంటికి పయనమైంది. సెమీస్‌కు ముందే ఆ టీమ్ ప్రయాణం ముగిసింది. దీంతో రూట్ బాధ తట్టుకోలేకపోయాడు. నిన్నటి మ్యాచ్‌లో అతడు 111 బంతుల్లో 120 పరుగులు చేశాడు. ఆఖరి వరకు గెలుపు కోసం పోరాడాడు. అయినా టీమ్ ఓటమి చెందడంతో బాధ తట్టుకోలేక ఏడ్చేశాడు రూట్.ఆఖరి వికెట్ పడగానే..ఇంగ్లండ్ చివరి వికెట్ పడగానే డ్రెస్సింగ్ రూమ్‌లో ఆటగాళ్లంతా నిరాశలో కూరుకుపోయారు. బట్లర్ బాధతో చూస్తూ ఉండిపోయాడు. అతడి పక్కనే ఉన్న రూట్ ఎమోషనల్ అయిపోయాడు. కన్నీళ్లు ఆపుకోలేకపోయాడు. దీనికి సంబంధించిన విజువల్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది చూసిన నెటిజన్స్.. పాపం రూట్.. ఎంత పోరాడినా అతడి టీమ్‌కు ఓటమి తప్పలేదని అంటున్నారు. ఒక్కడి వల్లే ఏదీ కాదని.. రూట్‌కు మిగిలిన సహచరులు కూడా సహకారం అందిస్తే ఇంగ్లండ్‌కు ఈ అవమానం తప్పేదని కామెంట్స్ చేస్తున్నారు. చాంపియన్ ప్లేయర్ కాబట్టి ఈ ఓటమి నుంచి అతడు త్వరగా బయటపడాలని కోరుకుంటున్నారు. కాగా, మూడు ఫార్మాట్లలోనూ దుమ్మురేపుతున్న రూట్..

# తుపాకులు పేలే చోట టపాసుల మోత.. ఇది తాలిబన్ల రాజ్యమేనా..




అసాధ్యం అనుకునే పనులను ఒక్కసారి చేసి చూపిస్తే అద్భుతం అంటాం. మరి.. అదే పనులను పదే పదే రిపీట్ చేస్తూ పోతే.. అత్యద్భుతం, అమోఘంగా పిలుచుకుంటాం. ఇప్పుడు ఆఫ్ఘానిస్థాన్ జట్టును అందరూ ఇలాగే పిలుస్తున్నారు. ఆఫ్ఘాన్ వీరుల పోరాటాన్ని, తెగువను, గెలుపును అంతా మెచ్చుకుంటున్నారు. క్రికెట్‌లో కొత్త శక్తి పుట్టుకొచ్చిందని పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. దీనంతటికీ కారణం.. ఒకే ఒక విజయం. చాంపియన్స్ ట్రోఫీ-2025లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన థ్రిల్లింగ్ మ్యాచ్‌లో షాహిదీ సేన 8 పరుగుల తేడాతో అనూహ్య విజయం సాధించి అందర్నీ షాక్‌కు గురిచేసింది.అడుగు దూరంవన్డే వరల్డ్ కప్-2023లో ఇంగ్లండ్‌ను ఆఫ్ఘాన్ ఓడించినప్పుడు చాలా మంది లైట్ తీసుకున్నారు. ఇది గాలివాటంగా వచ్చిన విజయం అనుకున్నారు. కానీ ఆ తర్వాత జరిగిన టీ20 ప్రపంచ కప్-2024లోనూ అద్భుతంగా రాణించి సెమీఫైనల్స్‌కు క్వాలిఫై అయింది ఆఫ్ఘాన్. ప్రస్తుతం జరుగుతున్న చాంపియన్స్ ట్రోఫీలోనూ మరోమారు ఇంగ్లండ్‌ను ఓడించి తమ సత్తాను అనుమానిస్తే ముప్పు తప్పదని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపించింది. సెమీస్‌కు ఇంకో అడుగు దూరంలో తమ టీమ్ నిలవడంతో ఆఫ్ఘాన్ ప్రజలు సంబురాల్లో మునిగారు. నిత్యం తుపాకుల శబ్దాలు వినిపించే చోట ఇప్పుడు టపాసుల మోత మోగుతోంది.సంతోషం పట్టలేక..ఆఫ్ఘాన్ విజయాన్ని అక్కడి ప్రజలు ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. తాలిబన్ల రాజ్యం అని కూడా మర్చిపోయి జనాలు ఒక్కసారిగా రోడ్ల మీదకు దూసుకొచ్చారు. టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ, ఒకర్నొకరు హగ్ చేసుకుంటూ సంబురాల్లో మునిగిపోయారు. కఠిన నిబంధనలు, చావుబతుకుల సంఘర్షణ మధ్య జీవించే ఆఫ్ఘాన్ పౌరులు తమ క్రికెట్ టీమ్ సాధించిన విజయంతో ఉద్వేగానికి లోనయ్యారు. సంతోషం పట్టలేక కన్నీళ్లు పెట్టుకున్నారు. అక్కడి సెలబ్రేషన్స్ వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# ప్యూర్ ఈవీ వినియోగదారులకు బంపర్ ఆఫర్



ప్యూర్ ఈవీ సంస్థ.. తమ కస్టమర్ల కోసం గొప్ప ఆఫర్‌ను పండగ వేళ తీసుకు వచ్చింది. అందులోభాగంగా.. 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాంను ఆ సంస్థ ప్రవేశపెట్టింది. ఆ క్రమంలో వినియోగదారులను ఆకట్టుకునేందుకు భారీ క్యాష్‌బ్యాక్ ఆఫర్లను ఆ సంస్థ ప్రకటించింది. దేశ రాజధాని న్యూఢిల్లీ.. కాలుష్యపు కోరల్లో చిక్కుకొంది. ఇదే పరిస్థితి మిగతా మహానగరాలకు వర్తిస్తే.. పరిస్థితి దారుణంగా మారుతోంది. అలాంటి వేళ.. ఎలక్ట్రిక్ వాహనాలు వినియోగించే విధంగా ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. దీంతో పలు ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థలు ఏర్పాటయ్యాయి. వాటిలో దిగ్గజ సంస్థ ప్యూర్ ఈవీ సదరు సంస్థ.. తమ కస్టమర్ల కోసం గొప్ప ఆఫర్‌ను తీసుకు వచ్చింది. అదీకాక వరుస పండగలు శివరాత్రి, హెూలీ, ఉగాది, రంజాన్ పండగలు కూడా రావడంతో.. ఆ సంస్థ భారీ ఆఫర్‌ను ప్రకటించింది. అందులోభాగంగా.. 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాంను ఆ సంస్థ ఆవిష్కరించింది. ఇందులో వినియోగదారులను ఆకట్టుకునే క్యాష్‌బ్యాక్ ఆఫర్లు ఉన్నట్లు ఆ సంస్థ ప్రకటించింది.మార్చి 31 వరకు ఈ ఆఫర్.. 2025, మార్చి 31వ తేదీలోగా ప్యూర్ ఈవీ వాహనాలను కొను గోలు చేసే కొత్త కస్టమర్లకు 'ప్యూర్ పర్ఫెక్ట్ 10' అనే రిఫరల్ ప్రోగ్రాం వర్తించనుందని తెలిపింది. అలాగే ఆయా అవుట్ లెట్స్‌లో స్టాక్స్ ఉన్నంత వరకు ఈ ఆఫర్ వర్తిస్తుందని వివరిం చింది. ఈ పథకం కింద ప్యూర్ ఈవీ స్కూటర్‌ను కొనుగోలు చేసేలా తమ స్నేహితులు, ఫ్యామిలీ మెంబర్స్‌ను రిఫర్ చేసే కస్ట మర్లు రూ. 40 వేల క్యాష్ బ్యాక్ రివార్డులు పొంద వచ్చని పేర్కొంది.రూ.4 వేల క్యాష్‌బ్యాక్ ఓచర్లు:ప్రస్తుత, కొత్త ప్యూర్ ఈవీ వినియోగదారులకు వారి రిజిస్టర్డ్ లభించనున్నాయి.

# పాక్ ని నిండా ముంచిన వర్షం !



ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మరో మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఆతిథ్య పాక్ ఆశలపై వరుణుడునీళ్లు జల్లాడు. ఈరోజు (గురువారం) రావల్పిండి వేదికగా పాకిస్థాన్‌బంగ్లాదేశ్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షార్పణమైంది. ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తూ అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు.దీంతో ఇరు జట్లకు ఒక్కో పాయింట్ లభించింది. ఇప్పటికే ఈ టోర్నీలో పాకిస్థాన్-బంగ్లాదేశ్ సెమీఫైనల్ రేసు నుంచి నిష్క్రమించిన సంగతి తెలిసిందే.అయితే, డిఫెండింగ్ ఛాంపియన్‌గా టోర్నీలోకి అడుగుపెట్టిన పాకిస్థాన్ ఒక్క విజయం కూడా సాధించకుండానే తమ ప్రస్థానాన్ని ముగించింది. 29 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఐసీసీ టోర్నీకి ఆతిథ్యమిచ్చిన పాకిస్థాన్.. దారుణమైన ప్రదర్శనతో అభిమానులను నిరాశపరిచింది. గ్రూప్-ఏలో ఉన్న పాకిస్థాన్ పాయింట్ల పట్టికలో అట్టడుగు స్థానంలో నిలవడం గమనార్హం. ఇక గ్రూప్-ఏ నుంచి భారత్, న్యూజిలాండ్ సెమీస్ చేరాయి.


# టీమిండియా భారీ విరాళం.. మనసులు గెలిచారు బాస్



టీమిండియా మరోమారు మంచి మనసును చాటుకుంది. గొప్ప పని కోసం భారీ విరాళం ప్రకటించింది. దక్షిణాసియా బాగు కోసం బ్రిటీష్ ఆసియా ట్రస్ట్ అనే సంస్థతో కలసి నడిచేందుకు సిద్ధమైంది. అయితే టీమిండియా అంటే రోహిత్ సేన అని పొరబడే అవకాశం ఉంది. సౌత్ ఏషియా డెవలప్‌మెంట్ కోసం ముందుకొచ్చారు భారత దిగ్గజ క్రికెటర్లు. సచిన్ టెండూల్కర్, యువరాజ్ సింగ్, యూసఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్ వంటి లెజెండరీ క్రికెటర్స్ బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో చేతులు కలిపారు. ఆ రీజియన్‌లోని ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు ముందుకొచ్చారు.జీవితాల్లో కొత్త వెలుగులుసచిన్, యువీ, పఠాన్ బ్రదర్స్ లాంటి మాజీ క్రికెటర్లంతా కలసి ఇప్పుడు ఇంటర్నేషనల్ మాస్టర్స్ లీగ్‌లో ఆడుతున్నారు. ఇండియా మాస్టర్స్ జట్టు తరఫున బరిలోకి దిగి ప్రత్యర్థుల భరతం పడుతున్నారు. వయసు మీద పడినా అదే జోరుతో టోర్నీలో హెూరెత్తిస్తున్నారు. తాజాగా బ్రిటీష్ ఆసియా ట్రస్ట్‌తో ఇండియా మాస్టర్స్ టీమ్ చేతులు కలిపింది. ఆ ట్రస్ట్‌ను చారిటీ పార్ట్‌నర్‌గా ఎంచుకుంది. తద్వారా దక్షిణాసియా ప్రాంతంలో విద్య, జీవనం, బాలల రక్షణ, మానసిక ఆరోగ్యం, ప్రకృతి సంరక్షణ కోసం ఇండియా మాస్టర్స్ టీమ్ వర్క్ చేయనుంది.మెచ్చుకోవాల్సిందే..ఫండ్ రైజింగ్‌తో బ్రిటిష్ ఆసియా ట్రస్ట్‌కు సాయం అందించనున్నారు దిగ్గజ ఆటగాళ్లు.

ఇండియా మాస్టర్స్ టీమ్‌కు చారిటీ పార్ట్‌నర్‌గా ఎంపికవడం గౌరవంగా భావిస్తున్నామని ఆ ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హితన్ మెహతా అన్నారు. స్టార్ క్రికెటర్ల అండతో మరింత మంది విద్యార్థులు, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. కాగా, భారత మాజీ ఆటగాళ్లు చేసిన పనిని నెటిజన్స్ మెచ్చుకుంటున్నారు. ఫండ్ రైజింగ్ కోసం ముందుకు రావడం, విద్యార్థులతో పాటు ప్రజల జీవితాల్లో మార్పులు తీసుకొచ్చేందుకు శ్రీకారం చుట్టడం నిజంగా అభినందనీయమని అంటున్నారు.

# ఒక్క బాల్ పడకుండానే మ్యాచ్ రద్దు.. గాచారం అంటే ఇదే..



అదృష్టం బాగోకపోతే అరటి పండు తిన్నా పన్ను విరుగుతుందని పెద్దలు అంటుంటారు. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు పరిస్థితి అలాగే ఉంది. ఆ టీమ్ ఏం చేసినా అంతా బెడిసి కొడుతోంది. చాంపియన్స్ ట్రోఫీలో పాక్‌కు వరుస షాకులు తగులుతున్నాయి. మెగా టోర్నీని హెూస్ట్ చేస్తున్నామనే సంతోషం లేకుండా పోయింది. నిర్వహణ లోపాలతో పరువు తీసుకుంటున్న పాక్.. బరిలోకి దిగి రాణిస్తుందా అనుకుంటే అక్కడా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ఆడిన 2 మ్యాచుల్లో ఓడి సెమీస్ రేసు నుంచి తప్పుకున్న రిజ్వాన్ సేన.. మూడో దాంట్లోనైనా గెలుస్తుందేమోనని భావిస్తే అక్కడా గాచారం అడ్డు పడింది.అడ్డుపడిన వరుణుడుచాంపియన్స్ ట్రోఫీ ప్రయాణాన్ని పాకిస్థాన్ ఒక్క గెలుపు కూడా లేకుండానే ముగించింది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన దాయాది జట్టు.. గ్రూప్ స్టేజ్‌లో భాగంగా న్యూజిలాండ్, టీమిండియాతో జరిగిన మ్యాచుల్లో ఓడి ఇంటిముఖం పట్టింది. దీంతో బంగ్లాదేశ్‌తో జరిగే చివరి లీగ్ మ్యాచ్‌లోనైనా గెలిచి అభిమానులకు ఊరట కలిగించాలని అనుకుంది. కానీ వరుణుడు అడ్డుపడ్డాడు. రిజ్వాన్ సేన ఆశలపై నీళ్లు చల్లాడు.

వాన కారణంగా పాక్-బంగ్లా మ్యాచ్ ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. ఎడతెరపి లేని వర్షం కారణంగా టాస్ కూడా వేయలేదు. మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తున్న రావల్పిండిలో ఉదయం నుంచి వాన కురిసింది. గ్రౌండ్ చిత్తడిగా మారడం, ఔట్‌ఫీల్డ్ జలమయం కావడంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యం కాలేదు. ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు అంపైర్లు. పాక్‌తో పాటు బంగ్లా కూడా ఒక్క విజయం లేకుండానే టోర్నమెంట్‌ను ముగించింది.

# అలాంటోడు మళ్లీ వస్తున్నాడు.. ఇక ప్రత్యర్థులకు చెమటలే..



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎందరో టాలెంటెడ్ ప్లేయర్లను వరల్డ్ క్రికెట్‌కు అందించింది. సత్తా ఉన్న యువకులకు గోల్డెన్ చాన్స్‌లు ఇచ్చి ఎంకరేజ్ చేసింది. పెద్దగా పరిచయం లేని ఇతర దేశాల ఆటగాళ్లనూ కోటీశ్వరులను చేసింది. డబ్బుతో పాటు పేరు, గుర్తింపు, క్రేజ్ ఇచ్చి ప్రోత్సహించింది. స్టార్ ఆటగాళ్లను డెమీ గాడ్స్‌ను చేసింది. అలా ఐపీఎల్ వల్ల తన క్రేజ్‌ను మరింత పెంచుకున్న ఓ తోపు ప్లేయర్ మళ్లీ లీగ్‌లోకి వచ్చేస్తున్నాడు. 7 సీజన్ల పాటు క్యాష్ రిచ్ లీగ్‌లో బౌలర్లకు నరకం చూపించినోడు ఇప్పుడు పాత జట్టులోకి కొత్త పాత్రలో ఎంట్రీ ఇస్తున్నాడు. క్లాస్, మాస్ మిక్స్ చేసిన బ్యాటింగ్‌తో ప్రత్యర్థులకు చుక్కలు చూపించిన అలాంటోడు తిరిగి వస్తున్నాడంటే అంతా వణుకుతున్నారు. మరి.. ఎవరా ప్లేయర్ అనేది ఇప్పుడు చూద్దాం..కోచ్ రోల్‌లో తొలిసారి..ఇంగ్లండ్ లెజెండ్ కెవిన్ పీటర్సన్ ఐపీఎల్ రాక ఖాయమైంది. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు అతడితో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ టీమ్ మెంటార్‌గా అతడు ఎంపికయ్యాడు. ఐపీఎల్-2025లో మెంటార్ రోల్‌లో ఢిల్లీని నడిపించనున్నాడు పీటర్సన్. హెడ్ కోచ్ హేమంగ్ బదాని, అసిస్టెంట్ కోచ్ మాథ్యూ మాట్, బౌలింగ్ కోచ్ మునాఫ్ పటేల్, డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ వేణుగోపాల రావుతో కలసి ఢిల్లీ గెలుపు కోసం వ్యూహాలు రచించనున్నాడు. ఒకప్పుడు ఆటగాడిగా ఐపీఎల్‌లో దుమ్మురేపిన పీటర్సన్.. ఆ తర్వాత కామెంటేటర్‌గానూ ఆడియెన్స్‌ను అలరించాడు. కానీ కోచింగ్ రోల్‌లో కనిపించడం మాత్రం ఇదే ఫస్ట్ టైమ్. 2014లో తాను ప్రాతినిధ్యం వహించిన ఢిల్లీ జట్టులోకే అతడు మళ్లీ రీఎంట్రీ ఇస్తున్నాడు. మరి.. కప్పు కోసం కొట్లాటలో డీసీ టీమ్‌ను అతడు ఏ విధంగా ముందంజలో ఉంచుతాడో చూడాలి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సందిగ్ధంలో డైరెక్టర్ శంకర్!



గతంలో స్టార్ డైరెక్టర్ శంకర్ తో సినిమా చేయడానికి యువ కథానాయకులు ఉవ్విళ్ళూరే వాళ్ళు. స్టార్ హీరోలైతే... ఆయన నుండి పిలుపు కోసం వేచి ఉండేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. శంకర్ ఎవరితో అయినా సినిమా చేస్తాను అంటే... సదరు హీరోలు ఏదో ఒక వంక చెప్పి తప్పించుకునే పరిస్థితి వచ్చేసింది. భారీ అంచనాలతో రూపుదిద్దుకున్న 'ఇండియన్ -2'పాటు దాని వెనుకే వచ్చిన రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' దారుణంగా పరాజయం పాలు కావడమే దానికి కారణం.పరాజయాల పలకరింపుకు తోడు... శంకర్ ను కాపీ రైట్ యాక్ట్ సైతం చాలా ఉక్కిరి బిక్కిరి చేసింది. దాదాపు పది కోట్ల విలువైన ఆయన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. దీనికి తగ్గట్టుగా శంకర్ ఇప్పుడు వాట్ నెక్స్ట్ అనేది తేల్చుకోలేకుండా ఉన్నాడట. 'ఇండియన్ -2' చిత్రాన్ని తీస్తున్నప్పుడే దానికి మరో భాగంగా 'ఇండియన్ -3' ని తెరకెక్కించాడు. కొద్ది రోజుల షూటింగ్ మినహా ఈ సినిమా పూర్తయిపోయింది. అయితే 'ఇండియన్ -2' ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో ఈ భాగాన్ని ఓటీటీలో విడుదల చేస్తారన్నట్టు వార్తలు వచ్చాయి. కానీ 'గేమ్ ఛేంజర్' రిలీజ్ కు ముందు... ఓటీటీలో కాదు థియేటర్లలోనే 'ఇండియన్ -3' వస్తుందనే ప్రచారం జరిగింది. ఇప్పుడు ఆ సినిమా గురించిన ఊసే లేదు. ఎప్పటిలానే... ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్... తాజాగా అజిత్ మూవీ 'విడా ముయార్చి'ని విడుదల చేసి, మరో పరాజయాన్ని మూటగట్టుకుంది. చిత్రం ఏమంటే... అజిత్ తోనే ఇప్పుడు శంకర్ సినిమా చేయాలని అనుకుంటున్నాడట. తమిళ చారిత్రక నవల 'వేల్పారి' ఆధారంగా ఓ చిత్రం రూపొందిం చాలని శంకర్ కొంతకాలంగా భావిస్తున్నాడు.

అదే అజిత్ తో చేస్తాడా? లేక అజిత్ కోసం వేరే కథ తయారు చేస్తాడో తెలియదు. ఇదిలా ఉంటే అజిత్ ప్రస్తుతం స్పెయిన్ లో కార్ రేసింగ్ కాంపిటీషన్ లో బిజీగా ఉన్నాడు.

అక్కడ నుండి వచ్చిన తర్వాత శంకర్ కథ నచ్చితే అజిత్ డేట్స్ ఇవ్వొచ్చు. కానీ ఇవాళ శంకర్ ఉన్న పరిస్థితుల్లో అజిత్ డేట్స్ ఇస్తాడా? లేదా? అనేది కూడా ప్రశ్నార్థకమే!

# 97వ ఆస్కార్ వేడుకకు... ఇక నాలుగు రోజులే




సినిమా అభిమానులను అలరిస్తూ ఆస్కార్ వార్డుల వేడుక సాగనుంది. ప్రపంచవ్యాప్తంగా సినిమాలకు సంబంధించి ఎన్ని అవార్డులు ప్రకటిస్తున్నా, అమెరికాలోని లాస్ ఏంజెలిస్ సంద్రంగా సాగే అకాడమీ అవార్డుల వేడుక తీరే వేరు. సినిమాలంటే అంతగా ఆసక్తి చూపించని వారు సైతం ఆస్కార్ అవార్డుల వేడుకను కళ్ళింతలు చేసుకొని చూస్తారంటే అతిశయోక్తి కాదు. అంతలా ఆకర్షించే 97వ ఆస్కార్ అవార్డుల వేడుక భారతీయ కాలమానం ప్రకారం ఈ సంవత్సరం మార్చి 3వ తేదీ ఉదయం 5 గంటల నుండి జరగనుంది. వాస్తవానికి అమెరికాలో మార్చి 2వ తేదీ ఆదివారం సాయంకాలం నుండే సందడి సాగనుంది. ఆ రోజు రాత్రి 7 గంటల నుండి 10 గంటల దాకా ఈ వేడుక జరుగుతుంది.

లాస్ ఏంజెలిస్ లోని డాల్బీ థియేటర్ వేదికగా 97వ ఆస్కార్ అవార్డుల వేడుక సాగనుంది. 97వ ఆస్కార్ అవార్డుల వేడుక 'హులు' లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. దీంతో పాటు 'హులు లైవ్ టీవీ, యూట్యూబ్ ఏటి అండ్ టి టీవీ, ఫ్యూబో టీవీ' లోనూ ఈ వేడుకను వీక్షించవచ్చు. ఏబీసీ డాట్ కామ్ లోనూ, ఏబీసీ యాప్ ద్వారా కూడా ఆస్కార్ వేడుకను చూసే వీలుంది. అమెరికా టెలివిజన్ హోస్ట్, కమెడియన్ కనాన్ ఓ బ్రియెన్ ఈ వేడుకను నిర్వహించనున్నారు. కనాన్ ఓ బ్రియెన్ ఆస్కార్ వేడుకలో హోస్ట్ గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఈ యేడాది జనవరిలో లాస్ ఏంజెలిస్ లోని అడవుల్లో దావానలం చెలరేగి పట్టణాలకు నగరాలకు కూడా దాని సెగ తగిలింది. ఈ నేపథ్యంలో ఆస్కార్ అవార్డుల వేడుకను వాయిదా వేస్తారని భావించారు. అయితే అకాడమీ అవార్డుల నిర్వాహకులు నామినేషన్స్ ను ప్రకటించడంలో వాయిదాలు వేసినా, వేడుకను మాత్రం ముందుగా అనుకున్న మార్చి 2వ తేదీనే నిర్వహించడానికి కంకణం కట్టుకున్నారు. అందువల్ల 'వైల్డ్ ఫైర్స్' ప్రభావం ఆస్కార్స్ పై లేనట్టే అని పరిశీలకులు చెబుతున్నారు. మొత్తం 23 విభాగాల్లో అవార్డుల ప్రదానం జరగనుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ దర్శకత్వం, ఉత్తమ నటి, ఉత్తమ నటుడు - అన్నవే ఆస్కార్ అవార్డుల్లో అత్యున్నతంగా నిలిచేవి. వీటితో పాటు ఉత్తమ సహాయనటి, ఉత్తమ సహాయనటుడు కూడా ఉంటాయి. ఇక రచనకు సంబంధించిన అవార్డుల్లో ఉత్తమ స్క్రీన్ ప్లే లో ఒరిజినల్, అడాప్టెడ్ అని రెండు విభాగాలు ఉంటాయి. వీటి తరువాత అత్యంత ఆసక్తి కలిగించే అవార్డు బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ ఫిలిమ్ అన్నదే. గతంలో ఈ అవార్డును బెస్ట్ ఫారెన్ మూవీ అని పేర్కొనేవారు. కొంతకాలంగా ఆ పేరు స్థానంలో ఉత్తమ అంతర్జాతీయ చిత్రం అన్నది నిలచింది. బెస్ట్ యానిమేటెడ్ మూవీ, బెస్ట్ యానిమేటెడ్ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ ఫీచర్ ఫిలిమ్, బెస్ట్ డాక్యుమెంటరీ షార్ట్ ఫిలిమ్, బెస్ట్ లైవ్ యాక్షన్ షార్ట్ ఫిలిమ్ అన్న అవార్డులు కూడా ఉన్నాయి. బెస్ట్ మ్యూజిక్ లో ఒరిజినల్ స్కోర్, ఒరిజినల్ సాంగ్ అని రెండు విభాగాలు ఉన్నాయి. తరువాత బెస్ట్ సౌండ్, బెస్ట్ ప్రొడక్షన్ డిజైన్, బెస్ట్ కాస్ట్యూమ్ డిజైన్, బెస్ట్ సినిమాటోగ్రఫీ, బెస్ట్ ఫిలిమ్ ఎడిటింగ్, బెస్ట్ మేకప్ అండ్ హెయిర్ స్టైల్, ఉంటాయి.

# అందరి చూపు... 'ఎమిలియా పెరేజ్' వైపే



ప్రతి సంవత్సరం అకాడమీ అవార్డ్స్ ఏదో ఒక సినిమా అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తూ ఉంటుంది. అత్యధిక నామినేషన్స్ పొందడం వల్ల కానీ, ఆస్కార్ అవార్డుల కంటే ముందు సాగే వేరే అవార్డులు సాధించడం వల్ల కానీ ప్రతియేటా కొన్ని సినిమాలు ఆస్కార్ బరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయి. 97వ ఆస్కార్ అవార్డుల్లో ఫ్రెంచి సినిమా 'ఎమిలియా పెరెజ్' ఈ సారి అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. కారణం ఏంటంటే ఈ సారి ఎక్కువ నామినేషన్స్ పొందిన సినిమాగా 'ఎమిలియా పెరెజ్' నిలచింది. ఈ చిత్రం 13 నామినేషన్స్ పొందింది. అందునా ఓ నాన్-ఇంగ్లిష్ మూవీఅన్ని నామినేషన్స్ సొంతం చేసుకోవడం ఇదే మొదటిసారి. ఇంతకు ముందు 2000లో యాంగ్ లీ రూపొందించిన చైనీస్ మార్షియల్ ఆర్ట్స్ మూవీ 'క్రౌచింగ్ టైగర్ - హిడెన్ డ్రాగన్' 2018లో తెరకెక్కిన స్పానిష్ సినిమా 'రోమా' చిత్రాలు పదేసి ఆస్కార్ నామినేషన్స్ సొంతం చేసుకున్నాయి. వాటి రికార్డును ఇప్పుడు 'ఎమిలియా పెరెజ్' బద్దలు కొట్టింది. అందువల్ల అందరి చూపు 'ఎమిలియా పెరెజ్' వైపు సాగుతోంది. 2018లో 10 ఆస్కార్ నామినేషన్స్ సంపాదించిన స్పానిష్ మూవీ 'రోమా' మూడు ఆస్కార్లు సొంతం చేసుకుంది. బెస్ట్ ఫారిన్ లాంగ్వేజ్ ఫిలిమ్, బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ సినిమాటోగ్రఫీ అవార్డులను తన ఖాతాలో వేసుకుంది. దీనికంటే ముందు 2000 సంవత్సరంలో పది ఆస్కార్ నామినేషన్స్ పొందిన చైనీస్ మార్షియల్ ఆర్ట్స్ పిక్చర్ 'క్రౌచింగ్ టైగర్ - హిడెన్ డ్రాగన్' నాలుగు ఆస్కార్లను అందుకుంది. అందులో బెస్ట్ ఫారెన్ లాంగ్వేజ్ ఫిలిమ్, బెస్ట్ ఆర్ట్ డైరెక్షన్, బెస్ట్ సినిమాటోగ్రఫి, బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డులను 'క్రౌచింగ్ టైగర్ హిడెన్ డ్రాగన్' సొంతం చేసుకుంది. ఈ రెండు సినిమాలను తలదన్నేలా 13 ఆస్కార్ నామినేషన్స్ పొందిన 'ఎమిలియా పెరేజ్' ఎన్ని అవార్డులు పోగేస్తుందో చూడాలన్నదే అందరి ఆశ!

# కాయదు లోహర్ పంట పండింది...



మూడేళ్ళ క్రితం శ్రీవిష్ణు మూవీ 'అల్లూరి'లో నటించిన కాయదు లోహర్ తాజాగా 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' మూవీతో మరోసారి తెలుగువారిని పలకరించింది. ఈ సారి ఈ మూవీని తెలుగువాళ్ళు బాగానే ఆదరించారు. తమిళ డబ్బింగ్ సినిమా అయినా... గత వారం విడుదలైన సినిమాలలో కాస్తంత ఆదరణ దీనికే లభించింది. దాంతో కాయదు లోహర్ పై మన నిర్మాతలు దృష్టి సారించారు. మరీ ముఖ్యంగా కాయదు తెలుగులో ఓ క్రేజీ ప్రాజెక్ట్ కు సైన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని డైరెక్ట్ గా కాయదు చెప్పలేదు కానీ ఓ తెలుగు సినిమాలో తనకు ఛాన్స్ లభించిందని తెలిపింది. ఈశాన్య భారత్ లో పుట్టిన కాయదు లోహర్ పెరిగింది పూణేలో. అయితే ఇప్పటికే అమ్మడు దక్షిణాది చిత్రాలను చుట్టేసింది. ఏ భాషా చిత్రంలో నటించానా ఆ భాషను నేర్చుకోవడానికి కాయదు గట్టిగా ప్రయత్నిస్తుంది. అలా ఇప్పటికే చక్కగా తమిళం మాట్లాడేస్తోంది. తెలుగులో 'అల్లూరి'లో నటించే సమయంలో కాస్తంత మన భాషనూ అర్థం చేసుకునే స్థితికి చేరింది. ఇప్పుడిప్పుడే క్యూట్ క్యూట్ గా తెలుగు పదాలను పలుకుతోంది. ఇంతకూ విషయం ఏమంటే... విశ్వక్ సేన్ హీరోగా కె.వి. అనుదీప్ (%ఖ౦ ాాఅబ౦వవజూ%) దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న 'ఫంకీ' మూవీలో కాయదు ఛాన్స్ దక్కించుకుంది. ఇవాళ సితార ఎంటర్ టైన్ మెంట్ సంస్థలోకి ఏ హీరోయిన్ అయినా అడుగుపెడితే... వాళ్ళ జాతకం మామూలుగా ఉండటం లేదు. వరుసగా అదే బ్యానర్ లో సినిమా ఛాన్సులు దక్కడమే కాదు... కలిసొస్తే... స్టార్ హీరోల పక్కన కూడా అవకాశం లభిస్తుంటుంది. అంత గొప్ప ఛాన్స్ దక్కడం పట్ల కాయదు ఫుల్ పరాజయం పాలైంది.

## నా పిల్లల్ని ఉగ్రవాద సంస్థలో చేరమంటున్నారు : నటి ప్రియమణి



నటి ప్రియమణి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు. అందం, నటన, డ్యాన్స్ లతో ఆకట్టుకుంటున్నారు. యంగ్ హీరోయిన్లతో పోటీగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు అందుకుంట న్నారు. తెలుగుతో పాటు హిందీలోనూ ప్రస్తుతం బిజీగా మారారు. అయితే ఆమె 2017లో మతాంతర వివాహం చేసుకు న్నారు. తన బాయ్ ఫ్రెండ్ ముస్తాఫారాజ్ ను పెళ్లిచేసుకున్నారు. అయితే 2016లోనే వీరి ఎంగేజ్ మెంట్ జరిగింది. ఆ రోజు నుంచి వీరిపై సామాజిక మాధ్యమాల్లో ట్రోల్స్, విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సంచలన విషయాలు వెల్లడించారు. తన ప్రియుడు ముస్తాఫారాజ్ ను వివాహం చేసుకున్నప్పటినుంచి కొందరు తనను విమర్శించడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఎమోషనల్ అయ్యారు. ఆఖరికి తనకు పుట్టబోయే పిల్లల గురించి కూడా అసభ్యకర కామెంట్స్ చేస్తున్నారని భావోద్వేగానికి లోనయ్యారు. "నాకు ఎంగేజ్‌మెంట్ జరగ్గానే నా బంధువులు, స్నేహితులు ఆనందిస్తారని అనుకున్నా. కానీ పెళ్లి తర్వాత నాపై అనవసరమైన ద్వేషం ప్రారంభమైంది. లవ్ జిహాద్ ఆరోపణలు వచ్చాయి. పిల్లలు పుట్టాక వారిని జాయిన్ చేస్తారా అని కామెంట్స్ పెడుతున్నారు. అవి ఎంతగానో బాధ పెడుతున్నాయి. ఇప్పటికీ కూడా నేను నా భర్తతో దిగిన ఫొటోను పోస్ట్ చేస్తే కామెంట్స్ అన్నీ మా వివాహం మీదనే ఉంటాయి. అవి చూసినప్పుడు బాధగా ఉంటుంది" అని ప్రియమణి తెలిపారు. కొలెస్ట్రాల్ కరిగిపోవాలంటే ఉదయం ఇవి చేస్తే చాలు.. నెల రోజుల్లో మాయం! ఇక నటి డ్యూటీ సినిమాలో కనిపించారు.

## ఆ లేడి డైరెక్టర్‌తో మెగాస్టార్ రెండు గంటలు మీటింగ్.. రీజన్ ఏంటంటే ?



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర చిత్రంలో నటిస్తున్నారు. ముగింపు దశకు చేరుకున్న ఈ మూవీ 2025 సమ్మర్‌లో విడుదల కానుంది. ఆ తర్వాత అనిల్ రావిపూడి సినిమానే ప్రారంభం అవుతుందని సమాచారం. ఇప్పటికే అనిల్ రావిపూడి సైతం స్క్రిప్ట్ సిద్ధం చేసే పనిలో ఉన్నారట. ఆ స్క్రిప్ట్ ఫైనల్ అయిన తర్వాత మే, జూన్ నెలలో నుంచి సినిమా పట్టాలెక్కించి వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నట్టు ఆ సినిమా నిర్మాత సాహు గారపాటి పేర్కొన్నారు. అలానే శ్రీకాంత్ ఓదెలతో కూడా ఒక సినిమాకు కమిట్ అయ్యారు మెగాస్టార్. ఇంతటి బిజీ షెడ్యూల్ లో ఉండి కూడా చిరు ఓ లేడి డైరెక్టర్ కి రెండు గంటలు సమయం కేటాయించి.. కలవడం, మాట్లాడడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దీంతో ఇంతకీ ఆ లేడి దర్శకురాలు ఎవరు ? బాస్ ఏం మాట్లాడారు ? నెక్స్ట్ మూవీ ఆమెతో చేయబోతున్నారా అని హాట్ టాపిక్ గా డిస్కషన్ నడుస్తోంది. ఈ క్రమంలోనే ఆ లేడీ డైరెక్టర్ స్వాతినిగా తెలుస్తోంది. ఆమె గతంలో నిహారికతో ఓ సినిమా చేసింది. నిహారిక పెళ్లి కంటే ముందుగానే ఈ ప్రాజెక్ట్ చేయాల్సింది. అప్పుడు అనుకోని కారణాల వల్ల ఆగిపోయింది. రీసెంట్ గానే స్వాతిని ఆ మూవీని పూర్తి చేసింది. నిహారికతో స్వాతినికి మంచి రిలేషన్ ఉంది. ఇక ఈ రిలేషన్‌తోనే ఇలా మెగాస్టార్ చిరంజీవి వద్దకు వచ్చేసింది లేడి డైరెక్టర్.

## అక్షయ్ కుమార్ .. శివుడు.. విష్ణు ఏమన్నాడంటే..



"శివుడి గురించి ఈ తరంలో ఎవరు ఆలోచించినా అక్షయ్‌కుమార్ రూపమే గుర్తుకువస్తుందన్నారు" మంచు విష్ణు. ఆయన నటిస్తున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకుడు. ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఇందులో బాలీవుడ్ హీరో అక్షయ్‌కుమార్ శివుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే. తాజాగా మీడియా కోసం ప్రత్యేకంగా హిందీ టీజర్‌ను లాంఛ్ చేశారు. "నేను మోహన్‌బాబు కుమారుడిని అని చెప్పడానికి గర్వపడతాను. ఆయన లేకపోతే నేను నటుడిని అయ్యేవాడిని కాదు. నాన్న కారణంగానే అక్షయ్ కుమార్ కూడా ఈ చిత్రంలో నటించారు. చిత్రీకరణ సమయంలో అక్షయ్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నాను. ఈ చిత్రంలో చేసిన ప్రతి ఒక్కరూ వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారు. ఈ చిత్రీకరణ ప్రారంభం అయ్యాక నాలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఉన్నతంగా ఆలోచిస్తున్నా. మోహన్‌లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ తరంలో శివుడు అంటే మొదట గుర్తుకువచ్చే పేరు అక్షయ్‌కుమారే" అని విష్ణు చెప్పారు.

## గుసగుసలే నిజమయ్యాయి.. పూజా ఇన్..



కూలీ' సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. రజనీకాంత్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'కూలీ'నాగార్జున శ్రుతిహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర తదితరులు కీలక పాత్రధారులు. ఆ సినిమాలో పూజా హెగ్డే నటించనున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే! అయితే ఇప్పుడు ఈ చిత్రంలో పూజా ఫిక్స్ అయ్యారు. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా తెలిపింది. దీనికి సంబంధించి ఓ ప్రీ లుక్ పోస్టర్ విడుదల చేసి ఈ స్టార్ హీరోయిన్ ఎవరో గుర్తుపట్టాలంటూ పోస్ట్ పెట్టింది. తాజాగా ఆ ప్రీ లునిక్ పోస్టర్ పూజా హెగ్డేదేనంటూ ఖరారు చేశారు. ఇందులో పూజా ఇందులో కీలక పాత్రలో నటించనున్నారా, ప్రత్యేక గీతంలో కనిపించనున్నారా అనేది తెలియాల్సి ఉంది. అనిరుధ్ ఈ సినిమాకు 'జైలర్'లోని 'కావాలయ్యా' పాట తరహాలో ఓ ప్రత్యేక గీతాన్ని ప్లాన్ చేస్తున్నట్లు తెలిసింది. బంగారం స్మగ్లింగ్ అంశంతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్‌లో.. రజనీ పవర్‌ఫుల్ రోల్‌లో కనిపిస్తారు. ఆమిర్‌ఖాన్, నాగార్జున, ఉపేంద్ర, శ్రుతిహాసన్ తదితరులు కీలక పాత్రలు ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861